**మందుబాబులకు దిమ్మతిరిగే షాక్**

తెంధ్రప్రదేశ్,అక్టోబర్15,(నిజం చెపుతాం) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతన మద్యం పాలసీలో భాగంగా కొత్త మద్యం షాప్ ల లాటరీ పూర్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 3,396 మద్యం దుకాణాలకు 89,882 మంది దరఖాస్తు చేసుకోగా, డ్రా తీసి షాపులు కేటాయించారు.ప్రస్తుతానికి షాపుల కేటాయింపు ప్రక్రియ కొనసాగుతోంది. కొత్త మద్యం షాపుల్లో అమ్మకాలు కూడా రేపటి నుండి ప్రారంభం కానున్నాయి.

# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

**వారిపై క్రిమినల్ కేసులు పెట్టండి**

హైదరాబాద్,అక్టోబర్15,(నిజంచెపుతాం)రాష్ట్రవ్యాప్తంగా అద్దె భవనాలలో నడుస్తున్న గురుకుల పాఠశాలలు, కళాశాలలకు సంబంధించి గత తొమ్మిది నెలలుగా అద్దెలు చెల్లించకపోవడంతో భవన యజమానుల సంఘం తీవ్ర నిర్ణయం తీసుకుంది. అద్దె బకాయిలు చెల్లించాలని పదేపదే కమిషన్ కు విజ్ఞప్తి .పాఠశాలలకు భవన యాజమాన్యాలు తాళాలు వేశాయి.

సూర్యాపేట | బుధవారం | 16-10-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 255 | పేజీలు: 4 | వెల: రూ.1/-



## రాడార్ కేంద్రానికి రేవంత్ రెడ్డి సహకరించారు

### - రాజ్‌నాథ్ సింగ్ అభినందన

- సీఎంతో కలిసి వికారాబాద్ జిల్లాలో వీఎల్ఎఫ్ రాడార్ స్టేషన్‌కు శంకుస్థాపన
- పార్టీలు వేరైనప్పటికీ దేశ అభివృద్ధిలో అందరూ కలిసి ముందుకు సాగాలని సూచన
- కమ్యూనికేషన్‌లో పావురాలు, గుర్రాల దశ నుంచి ఈ స్థాయికి వచ్చామన్న కేంద్రమంత్రి

**వికారాబాద్,అక్టోబర్15,(నిజం చెపుతాం)** వీఎల్ఎఫ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేయడం చాలా ఆనందంగా ఉందని, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్ని విధాలుగా సహకరించారని, అందుకు ఆయనకు అభినందనలు తెలుపుతున్నానని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. వికారాబాద్ జిల్లాలో వీఎల్ఎఫ్ కమ్యూనికేషన్ ట్రాన్స్‌మిషన్ రాడార్ స్టేషన్‌కు సీఎం రేవంత్ రెడ్డితో కలిసి కేంద్రమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్టీలు వేరైనప్పటికీ దేశ అభివృద్ధిలో అందరూ కలిసి ముందుకు సాగాలని సూచించారు.రక్షణ రంగ పరికరాల తయారీలో హైదరాబాద్‌కు మంచి పేరు ఉందని పేర్కొన్నారు. దేశాభివృద్ధిలో తెలంగాణ పాత్ర కీలకంగా మారిందన్నారు. అబ్దుల్ కలాం జయంతి రోజున ఇలాంటి కార్యక్రమం చేపట్టినందుకు ఆనందంగా ఉందన్నారు. దేశ భద్రతకు వీఎల్ఎఫ్ స్టేషన్ కీలకమని, కమ్యూనికేషన్ విషయంలో ఈ కమాండ్ సెంటర్ ప్రముఖ పాత్ర పోషిస్తుందన్నారు. దేశ రక్షణకు ఇది అనేక విధాలుగా ప్రయోజనకరంగా ఉంటుందన్నారు.

### పావురాలు, గుర్రాల దశ నుంచి ఈ స్థాయికి వచ్చాం...

కమ్యూనికేషన్ రంగంలో మనం పావురాలు, గుర్రాల దశ నుంచి ఇక్కడి వరకు వచ్చామన్నారు. తపాలా వ్యవస్థను అనేక ఏళ్ళు వినియోగించుకున్నామని కేంద్రమంత్రి అన్నారు. ఇప్పుడంతా ఇంటర్నెట్ యుగమని, క్షణాల్లో సమాచారం ప్రపంచానికి చేరుతోందన్నారు. సమాచార విప్లవం ఈరోజు దేశాలన్నింటినీ దగ్గర చేస్తోందని పేర్కొన్నారు. విద్య, వైద్య రంగాల్లో సమాచార విప్లవం కీలక పాత్ర పోషిస్తోందని వెల్లడించారు. ఇంట్లో కూర్చొని అనేక కోర్సులు నేర్చుకుంటున్నారని తెలిపారు.

## పార్టీలు, సిద్ధాంతాలు వేరైనా భద్రత, రక్షణ విషయంలో

# కేంద్రంతో కలిసే ఉంటాం

- వికారాబాద్ జిల్లాలో రాడార్ శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి
- కొంతమంది లేనిపోని ఆరోపణలు చేస్తూ వివాదాలకు తెరలేపుతున్నారని ఆగ్రహం
- దేశభద్రత విషయంలో రాజకీయాలు సరికాదని సూచన
- సీఎం రేవంత్ రెడ్డి



**వికారాబాద్,అక్టోబర్15,(నిజం చెపుతాం)** దేశ రక్షణ విషయంలో మేం రాజకీయాలు చేయం... చేయనివ్వమని... తమ ప్రభుత్వం కేంద్రం వెంటే ఉంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు హామీ ఇచ్చారు. వికారాబాద్ జిల్లా దామగుండం రిజర్వ్ ఫారెస్ట్‌లో రాడార్ శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ... ఈ రాడార్ కేంద్రం ద్వారా దేశ రక్షణ రంగం విషయంలో కేంద్రం మరో అడుగు ముందుకు వేసిందన్నారు.దేశ రక్షణ పరికరాల తయారీలో హైదరాబాద్‌కు మంచి పేరు ఉందని వెల్లడించారు. వీఎల్ఎఫ్ ఏర్పాటుకు వికారాబాద్ జిల్లా అత్యంత వ్యూహాత్మక ప్రాంతమన్నారు. కానీ కొంతమంది లేనిపోని ఆరోపణలు చేస్తూ వివాదాలకు తెరలేపుతున్నారని మండిపడ్డారు. దేశ భద్రత, రక్షణ విషయంలో రాజీపడే ప్రసక్తి లేదన్నారు. అలాగే దేశ భద్రత విషయంలో రాజకీయాలు ఏమాత్రం సరికాదన్నారు.ఈ ప్రాజెక్టుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వమే అనుమతులు ఇచ్చిందని ముఖ్యమంత్రి వెల్లడించారు. దేశ భద్రత విషయంలో రాజీపడకూడదనే ఈ ప్రాజెక్టును కొనసాగించేందుకు తామూ ముందుకు వచ్చామన్నారు. దేశ భద్రతకు హైదరాబాద్ చాలా కీలకమైన ప్రాంతమన్నారు. ఈ విషయంలో తాము ఎప్పుడూ కేంద్రం వెంటే ఉంటామని స్పష్టం చేశారు.మన పార్టీలు వేరు... సిద్ధాంతాలు వేరు కావొచ్చు... కానీ దేశ భద్రత, రక్షణ విషయంలో మాత్రం ఎప్పుడూ మీతో కలిసే ఉంటామని రాజ్‌నాథ్ సింగ్‌ను ఉద్దేశించి చెప్పారు. దేశ భద్రతకు సంబంధించిన ప్రాజెక్టుల్లో తమ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. నేవీ కాలేజీలో 25 శాతం సీట్లు స్థానికులకు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

### బీఆర్ఎస్‌పై కిషన్ రెడ్డి ఆగ్రహం...

రాడార్ ప్రాజెక్టుపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్ నేతలు, కేసీఆర్ కుటుంబం బాధ్యతారాహిత్యంతో వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే ఈ ప్రాజెక్టుకు సంబంధించి జీవోలు ఇచ్చారన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఒకమాట... ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరో మాట మాట్లాడటం సరికాదన్నారు.నేవీ రాడర్ కేంద్రానికి సహకరించాల్సింది పోయి వ్యతిరేకంగా పోరాటం చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అంటే బీఆర్ఎస్ దేశ సమగ్రత, భద్రతకు వ్యతిరేకంగా పోరాటం చేయాలనుకుంటుందా? అని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. ఈ రాడార్ కేంద్రంతో తెలంగాణకు మరింత పేరు వస్తుందన్నారు. కాగా, రాడార్ శంకుస్థాపన కార్యక్రమంలో కేంద్రమంత్రులు రాజ్ నాథ్ సింగ్, కిషన్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కొండా సురేఖ మార్ఫింగ్ ఫొటో ఇష్యూ...

- కొండా సురేఖ, రఘునందన్ రావు ఫొటోలను ఎడిట్ చేసి పోస్ట్ చేసిన నిందితులు
- నిజామాబాద్, జగిత్యాల జిల్లాలకు చెందిన ఇద్దరి అరెస్ట్



**హైదరాబాద్,అక్టోబర్15,(నిజం చెపుతాం)** తెలంగాణ మంత్రి కొండా సురేఖ, బీజేపీ నేత, మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఫొటోల మార్ఫింగ్ కేసులో పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. మెదక్ జిల్లాలో పాల్గొన్న ఓ కార్యక్రమంలో కొండా సురేఖ మెడలో రఘునందన్ రావు మర్యాదపూర్వకంగా ఓ చేనేత కండువాను వేశారు. దీనిని ఎడిట్ చేసిన నిందితులు అసభ్యకరరీతిలో పోస్ట్ చేశారు. దీంతో రఘునందన్ రావు పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఎంపీ ఫిర్యాదుపై విచారణ జరిపిన పోలీసులు నిజామాబాద్ జిల్లా కోనాపూర్‌కు చెందిన మాజీ సర్పంచ్ దేవన్న, జగిత్యాల జిల్లా రాయికల్‌కు చెందిన ప్రముఖ వ్యాపారి మహేశ్‌ను అరెస్ట్ చేశారు. ఈ మేరకు సైబర్ క్రైమ్ పోలీసులు వెల్లడించారు.

## బీజేపీ జాతీయ రిటర్నింగ్ అధికారిగా లక్ష్మణ్ నియామకం



**హైదరాబాద్,అక్టోబర్15,(నిజం చెపుతాం)** తెలంగాణ బీజేపీ నేత డాక్టర్ కే లక్ష్మణ్‌కు ఆ పార్టీ జాతీయస్థాయిలో కీలక పదవిని ఇచ్చింది. బీజేపీ జాతీయ రిటర్నింగ్ అధికారిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మరికొన్నిరోజుల్లో బీజేపీ సంస్థాగత ఎన్నికలు జరగనున్నాయి.బీజేపీ జాతీయ అధ్యక్షుడి ఎన్నిక క్రమంలో పార్టీ దేశవ్యాప్త సంస్థాగత ఎన్నికలకు రిటర్నింగ్ అధికారిగా లక్ష్మణ్ ను నియమించడం గమనార్హం. ఈ మేరకు జాతీయ అధ్యక్షుడు నడ్డా ఉత్తర్వులు జారీ చేశారు.కో రిటర్నింగ్ అధికారులుగా బీజేపీ ఉపాధ్యక్షురాలు రేఖావర్మ, పూరీ లోక్ సభ ఎంపీ సంబిత్ పాత్ర, ఉత్తరాఖండ్‌కు చెందిన రాజ్యసభ ఎంపీ నరేశ్ బన్సల్ ఉన్నారు. వీరి ఆధ్వర్యంలో బీజేపీ సంస్థాగత ఎన్నికలు జరుగుతాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## వయనాడ్ లోక్ సభ స్థానం అభ్యర్థిగా ప్రియాంకగాంధీ...

- కేరళలో వయనాడ్‌తో పాటు రెండు అసెంబ్లీ స్థానాలకు ఉపఎన్నికలు
- రాహుల్ గాంధీ రాజీనామాతో వయనాడ్‌కు ఉపఎన్నిక
- నవంబర్ 13న ఉపఎన్నిక



**కేరళ,అక్టోబర్15,(నిజం చెపుతాం)** కేరళలో లోక్ సభ, రెండు అసెంబ్లీ స్థానాలకు జరగనున్న ఉపఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించింది. వయనాడ్ లోక్ సభ స్థానం నుంచి గాంధీ కుటుంబానికి చెందిన ప్రియాంకగాంధీ వాద్రా పేరును ప్రకటించింది. వయనాడ్‌తో పాటు పాలక్కడ్, చెళక్కర (ఎస్సీ) అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 13న ఉపఎన్నికలు నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది.ఈ నేపథ్యంలో వయనాడ్ నుంచి ప్రియాంక గాంధీ, పాలక్కడ్ నుంచి రాహుల్ మామ్‌కుటథిల్, చెళక్కర (ఎస్సీ) నుంచి రమ్య హరిదాస్ పేర్లను కాంగ్రెస్ ప్రకటించింది. గత లోక్ సభ ఎన్నికల్లో రాహుల్ గాంధీ వయనాడ్‌తో పాటు రాయ్‌బరేలి నుంచి పోటీ చేసి... రెండుచోట్లా గెలిచారు. వయనాడ్ స్థానాన్ని వదులుకోవడంతో ఉపఎన్నిక అనివార్యమైంది.

## బంగాళాఖాతంలో మరో 24 గంటల్లో వాయుగుండం

**అమరావతి,అక్టోబర్15,(నిజం చెపుతాం)** దక్షిణ మధ్య బంగాళాఖాతంలో నిన్న ఏర్పడిన అల్పపీడనం నేడు మరింత బలపడిందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఇది రాగల 24 గంటల్లో ఇంకా బలపడి వాయుగుండంగా మారుతుందని పేర్కొంది. పశ్చిమ వాయవ్య దిశగా పయనించి నైరుతి బంగాళాఖాతంలోకి ప్రవేశిస్తుందని ఐఎండీ అమరావతి విభాగం వివరించింది. ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరం వైపు ఈ వాయుగుండం పయనిస్తుందని, అదే సమయంలో ఉపరితల ఆవర్తనం కూడా కొనసాగుతోందని వెల్లడించింది. ఏపీలో నేటి నుంచి మూడ్రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఇక, నైరుతి రుతుపవనాలు నేటితో దేశం నుంచి పూర్తిగా ఉపసంహరించుకున్నాయని, నేటి నుంచి ఈశాన్య రుతుపవనాల వర్షపాతం ప్రారంభమైనట్టు ఐఎండీ అమరావతి తెలిపింది.

## మహా అసెంబ్లీ ఎన్నికల్లో సీనియర్ అబ్జర్వర్లుగా నియమించిన ఏఐసీసీ

- ఝార్ఖండ్ లో పరిశీలకుడిగా డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క
- ఉత్తర్వులు జారీ చేసిన ఏఐసీసీ



**హైదరాబాద్,అక్టోబర్15,(నిజం చెపుతాం)** తెలంగాణ మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్కలకు ఏఐసీసీ కీలక బాధ్యతలను అప్పగించింది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో సీనియర్ అబ్జర్వర్లుగా వారిని నియమించింది. మహారాష్ట్ర, ఝార?ండ్ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ పరిశీలకులను నియమించింది. ఈ మేరకు ఏఐసీసీ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ జాబితాలో తెలంగాణ నుంచి ముగ్గురికి చోటు దక్కింది.మహారాష్ట్రలోని ఐదు డివిజన్లకు 11 మందిని నియమించగా... ఇందులో ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క ఉన్నారు. ఇక, ఝార?ండ్‌కు తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కతో పాటు ఆ పార్టీ సీనియర్ నేతలు తారిక్ అన్వర్, అధిర్ రంజన్ చౌదరిని పరిశీలకులుగా నియమించారు.

## ఢిల్లీకి నేడు సీఎం రేవంత్‌రెడ్డి..



**హైదరాబాద్,అక్టోబర్15,(నిజం చెపుతాం)** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి (బుధవారం) మరోమారు ఢిల్లీకి వెళ్లనున్నారు. చాలాకాలంగా వాయిదా పడుతున్న రాష్ట్ర క్యాబినెట్ విస్తరణ విషయాన్ని ఈసారి తేల్చుకునే వస్తారని సమాచారం. దీంతోపాటు రాష్ట్రానికి సంబంధించిన కీలక విషయాలను హైకమాండ్‌తో చర్చిస్తారని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది.ఈసారి సీఎం పర్యటనలో క్యాబినెట్ విస్తరణ అంశం కొలిక్కి వస్తుందని భావిస్తున్న ఆశావహులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి దాదాపు 10 నెలలు అవుతోంది. ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో క్యాబినెట్ విస్తరణ జరగలేదు. ఇదే విషయమై అధిష్ఠానంతో చర్చించేందుకు రేవంత్‌రెడ్డి పలుమార్లు హస్తినకు వెళ్లినా పని కాలేదు.ఇటీవల జరిగిన హర్యానా, జమ్మూకశ్మీర్ ఎన్నికలకు ముందే క్యాబినెట్‌ను విస్తరించాలని అనుకున్నారు. అయితే, హైకమాండ్ పెద్దలు ఆ ఎన్నికలపై దృష్టి పెట్టడంతో క్యాబినెట్ విస్తరణ వాయిదా పడింది. ఈ నేపథ్యంలో రేపు జరగనున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశంలో పాల్గొంటున్న రేవంత్‌రెడ్డి.. అనంతరం పార్టీ పెద్దలతో సమావేశమై క్యాబినెట్ విస్తరణ అంశంపై చర్చించి జాబితాతో తిరిగి వస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

## ఎమ్మార్పీఎస్ చింతపల్లి అధ్యక్షుడిని పరామర్శించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



చింతపల్లి అక్టోబర్ 15 నిజం చెపుతాం.

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న ఆదేశానుసారం చింతపల్లి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సందే ఏసు మాతృమూర్తి మరణించడంతో ఈరోజు దేవరకొండ నియోజకవర్గం ఎంఆర్పిఎస్ నాయకులు మరియు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రామంజి సైదులు నాయకులు సందే ఏసుని పరామర్శించడం జరిగినది వారి మృతి కుటుంబానికి తీరనిలోటని ఎమ్మార్పీఎస్ అన్నివేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కంబాలపల్లి వెంకటయ్య,దేవరకొండ ఇంచార్జ్ పోతం సహదేవుడు,కన్వీనర్ ఎర్రగిరి,కాశయ్య,యేసయ్య,సోషల్ మీడియా నల్గొండ ఇంచార్జ్ సతీష్,నగేష్,మండల అధ్యక్షులు సాయి,వంశీ,సంజీవ,నగేష్,దున్న ముత్యాలు,సైదులు,కత్తుల రమేష్,రాము ప్రసాద్,ఎర్ర ఆంజనేయులు,సహదేవుడు,తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ ధర్నా కార్యక్రమం



గత మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్ షిప్ లను వెంటనే విడుదల చేయాలని

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబరు 15(నిజం చెపుతాం)

ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాలల నిరవధిక బంద్ ప్రారంభమైన రెండువ రోజున

మంగళవారం శాంతియుత ర్యాలీని భువనగిరి డిగ్రీ,పీజీ కళాశాలల యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ...సోమవారం రాష్ట్రంలోని ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలల యాజమాన్యాలు నిరవధిక బంద్ ప్రారంభించారు. ఇందులో భాగంగా మంగళవారం రోజున శాంతియుత ర్యాలీని తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ మరియు పీజీ మేనేజ్మెంట్ అసోసియేషన్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధి ఫైనాన్స్ సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్, భువనగిరి పట్టణలోని అన్ని డిగ్రీ కళాశాల యాజమాన్యాల ఆధ్వర్యంలో నిరసన శాంతియుత ర్యాలీ నిర్వహించారు. యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఆధ్వర్యంలో ర్యాలీలు ధర్నాలు గత మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్ షిప్ లను తెలంగాణ ప్రభుత్వం గత మూడు సంవత్సరాల నుండి విడుదల చేయకపోవడంతో లెక్చరర్స్ వేతనాలు కళాశాలల భవనల అద్దె, పవర్ బిల్లు, ప్రాపర్టీస్ టాక్స్ మరియు ఇతర ఖర్చుల వల్ల కళాశాల నిర్వహణ భారంగా మారడం వల్ల నిర్వహిస్తున్న నిరవధిక కళాశాలల బంద్ లో భాగంగా రెండవ రోజు వివిధ కళాశాల యాజమాన్యాల అధ్యాపక బృందం, విద్యార్థులు విద్యార్థులు మంగళవారం రోజున భువనగిరి పట్టణ కేంద్రంలోని ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దరిపల్లి ప్రవీణ్ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో తెలంగాణ రాష్ట్ర డిగ్రీ,పీజీ కళాశాలల యాజమాన్యాల అసోసియేషన్ పిలుపు మేరకు ఈ నెల అక్టోబరు 14వ తేదీ సోమవారం నుండి నిరవధిక బంద్ పాటించామని ఫీజు రీయంబర్స్మెంట్ అందక ఇప్పటికే గ్రామీణ ప్రాంతంలో కళాశాలలు మూతపడ్డాయని అన్నారు. బకాయిలు విడుదల చేసే వరకు బంద్ పాటిస్తామని వారు వెల్లడించారు. చిక్క ప్రభాకర్ మాట్లాడుతూ...ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించినట్లయితే కళాశాలలు పునః ప్రారంభించేది లేదని అన్నారు. జాగృతి డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ మణిపాల్ రెడ్డి మాట్లాడుతూ...తమకు ప్రభుత్వం తరపున రావాల్సిన పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని లేనియెడల ఈ బంద్ ను ఇలాగే కొనసాగిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ వీరయ్య, శ్రీ నవభారత్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ చిక్క ప్రభాకర్, అధ్యాపకులు,విద్యార్థులు,జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాల నుండి వైస్ ప్రిన్సిపాల్ మణిపాల్ రెడ్డి, నవీన్,కర్తల శ్రీనివాస్,అధ్యాపకులు, విద్యార్థులు స్టాండ్ ఫోర్డ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎండి.జహంగీర్ మరియు భువనగిరి ప్రైవేట్ జూనియర్ కళాశాలల నుండి ఈ ర్యాలీకి మద్దతు తెలిపారు. వీరిలో ప్రైవేట్ జూనియర్ కళాశాలల రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సింగనబోయిన మల్లేశం, శ్రీ వాగ్దేవి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కొలను శ్రావణ్ రెడ్డి, అధ్యాపకులు విద్యార్థులు,విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ నరసింహ నల్లమసరాజు, నరేందర్,శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆంబోజు మల్లేష్,టైమ్స్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వెంకన్న,మోను,ఎస్.ఎస్.ఆర్ ఒకేషనల్ జూనియర్ కళాశాల అధ్యాపకులు విద్యార్థులు, కృషి ఐటిఐ ప్రిన్సిపల్ నామోజు రమేష్,వైస్ ప్రిన్సిపల్ శ్యాం కుమార్ మరియు విద్యార్థులతో పాటు వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ పాలిటెక్నిక్, ఇంజనీరింగ్,ఫార్మసీ, ఎంబీఏ,ఎంసీఏ కళాశాలల నుండి చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్, ప్రైవేటు డిగ్రీ అండ్ పీజీ కళాశాలలు నిర్వహించిన ర్యాలీకి సంఘీభావం తెలియజేశారు. స్కాలర్షిప్ ఫీజు రీయంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్స్ విడుదల చేయాలని ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలు నిర్వహించిన ర్యాలీకి మద్దతుగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు అధ్యక్షులు శివ రాహుల్ కార్తీక్ తోపాటు ఈ ర్యాలీకి మద్దతుగా ఆరేపల్లి రాము టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ ప్రెసిడెంట్,భువనగిరి టిడిపి జనరల్ సెక్రెటరీ సైదులు,టిడిపి యూత్ డిస్టిక్ ప్రెసిడెంట్ ధనుంజయ్ గౌడ్, మాటూరి శ్రీను బీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# నడిరోడ్డుపై జన్మదిన వేడుకలు..డిజెలకు అనుమతి ఎక్కడిది...?

అమ్మవారి ఊరేగింపుకు లేని అనుమతి...?.అధికార పార్టీ నేతకు అనుమతినా....?

భారీగా ట్రాఫిక్ జామ్...ప్రజల అవస్థలు పట్టించుకోరా...? ఒక అంబులెన్స్ కు దారి ఇష్టానికి 20 నిమిషాలు పట్టింది ఇది మన అధికార పార్టీ తీరు

ఇది ప్రజా పాలన ఇది నేను నా మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద భారీగా ట్రాఫిక్ జామ్

అధికార పార్టీ నాయకులు కావడంతో మిన్నుకుండిపోయిన పోలీసులు

డీజేపై మాత్రమే కేసు నమోదు



రాజీవ్ చౌక్ వద్ద జరుగుతున్న బర్త్ డే వేడుకలు

మిర్యాలగూడ అక్టోబర్ 15 (నిజం చెబుతాం న్యూస్)

మిర్యాలగూడ అర్బన్: అధికార పార్టీ నాయకుడిపుట్టిరోజు వేడుకలు ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు తెచ్చిపెట్టాయి. మిర్యాలగూడ ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడి పుట్టినరోజు వేడుకల్లో భాగంగా సోమ వారం రాత్రి మిర్యాలగూడ పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద కాంగ్రెస్ నాయకులు క్రేన్కు భారీ పూల దండను ఏర్పాటు చేయడంతో పాటు డీజే పెట్టి ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగించారు. పోలీసు లకు ముందస్తు సమాచారం లేకపోవడంతో రాజీవ్ చౌక్ మొత్తం ట్రాఫిక్ జామ్తొ నిండిపోయింది. దీం తో నల్లగొండ రోడ్డు వైపు, కోదాడ వైపు వెళ్లే వాహ నాలు పట్టణంలోకి వచ్చే వాహనాలు సుమారు అర కిలోమీటర్ మేర నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న వన్టౌన్, టూటౌన్ సీఐలు కరుణాక ర్, నాగార్జున తమ సిబ్బందితో రాజీవ్చౌక్ వద్దకు చేరకుని నిర్వాహకులతో మాట్లాడారు. డీజేను ఆపి అక్కడి నుంచి వాహనాన్ని పంపించాలని పోలీసు లు చెప్పడంతో కాంగ్రెస్ నాయకులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. కొద్దిసేపటి తర్వాత డీజేను అక్కడి నుంచి పంపించి ట్రాఫిక్ను క్లియర్ చేసేం దుకు పోలీసులు తీవ్రంగా శ్రమించారు. కాగా ఈ పుట్టినరోజు వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు శంకర్నాయక్ హాజరు కావడం విశేషం. నడి రోడ్డుపై బర్త్డే వేడుకలకు

భారీగా నిలిచిపోయిన వాహనాలు

ఎలాంటి అనుమతి లేదని టూటౌన్ సీఐ నాగార్జున తెలిపారు. డీజేపై కేసు నమోదు చేశామని నిర్వాహకు లపై కూడా కేసు నమోదు చేస్తామని పేర్కొన్నారు. బర్త్డే వేడుకలపై పట్టణంలో చర్చ.. ప్రధాన రోడ్డును బ్లాక్ చేసి డీజే పెట్టి బర్త్ డే వేడుక లు నిర్వహించమేమిటని స్థానిక ప్రజలు చర్చించు కుంటున్నారు. బడా లీడర్లు కూడా బర్త్ డే వేడుక లకు హాజరై ప్రజల ఇబ్బందులను గుర్తించకపో వడం సరికాదని అంటున్నారు. అధికార పార్టీలో ఉంటే తమ అధికార దర్పం చూపించుకోవాలా అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

## జై భీమ్ యూత్ అధ్యక్షుడిగా భూపతి బాలకిషన్



రాజపేట,అక్టోబర్15(నిజంచెపుతాం)

రాజపేట మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందిన జై భీమ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడిగా భూపతి బాలకిషన్ సోమవారంఎన్నికైనట్లుగా నిర్వాహకులు భూపతి వెంకటేష్ తెలిపారు. గౌరవ అధ్యక్షులుగా భూపతి రామచందర్, ఉపాధ్యక్షులుగా భూపతి శ్రీకాంత్ , ప్రధాన కార్యదర్శిగా భూపతిపరమేష్ ,సంయుక్త కార్యదర్శిగా తాళ్లపల్లి శ్రీకాంత్ ,ప్రచార కార్యదర్శిగా భూపతి రాజు,గౌరవ సలహాదారుగా భూపతిమహేష్,పెద్ద బాబురావు, రాజు తాటికాయలసిదులు, సాంస్కృతిక కార్యదర్శిగా తాళ్లపల్లి బాలరాజు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బాలకిషన్ మాట్లాడుతూ యూత్ అభివృద్ధికి తన వంతు సహాయసహకారాలు అందిస్తానని,తన ఎన్నికలకు సహకరించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మోత్కుపల్లి నవీన్ కుమార్,భూపతి బాలరాజు,భూపతి పాండు,భూపతి మహేందర్,మోత్కుపల్లి ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## తుల్జా భవాని మాత పండుగ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.



తుర్కపల్లి,అక్టోబర్ 15(నిజం చెపుతాం) :

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం బిల్యా నాయక్ తాండ గ్రామంలో తుల్జా భవాని మాత పండుగలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పెద్ద ఎత్తున భారీ గజమాల తో ఘన స్వాగతం పలికారు. గ్రామానికి చెందిన ఎస్టీ సెల్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాడోత్ సుధాకర్ స్వగృహంలో తుల్జా భవాని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సి చెర్మన్ అయినాలా చైతన్య మహేందర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్ నాయక్, భాస్కర్ రెడ్డి, ఐలయ్య, మోహన్ బాబు, రఘు, వెంకటేష్, రవి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగులో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలని ఆర్డీవో ఆఫీస్ ముట్టడి- టీపీడీపీఎంప



చౌటుప్పల్,అక్టోబర్ 15(నిజంచెపుతాం):

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్ మెంట్ ను విడుదల చేయాలని కోరుతూ తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ మరియు పీజీ కళాశాలల యాజమాన్య సంఘం (టిపిడిపీఎంఏ) రాష్ట్ర కమిటి పిలుపుమేరకు మంగళవారం టిపిడిపీఎంఏ మండల కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి చౌటుప్పల్ ఆర్డీవో ఆఫీస్ ను ముట్టడించారు. ఈ సందర్భంగా టీపీడీపీఎంఏ మహాత్మా గాంధీ యూనివర్సిటీ బత్తుల శంకర్ మాట్లాడుతూ గత 3 సంవత్సరాలలో మండల వ్యాప్తంగా టోకెన్లు 2.60 కోట్లు వచ్చాయని,70 లక్షలు పెండింగ్ లో ఉన్నాయని అంతేకాకుండా రాష్ట్రవ్యాప్తంగా 4300 కోట్లు పెండింగ్లో ఉన్నాయన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పెండింగ్ పెడితే అప్పటి ప్రతిపక్ష నాయకుడైన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్ ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ ను కచ్చితంగా విడుదల చేసి ప్రైవేట్ కళాశాలలను ఆదుకుంటానని హామీ ఇచ్చి,ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి 10 నెలలు అయి పోతున్నాకూడా,ఈ 10 నెలలు టీపీడీపీ ఎమ్ఏ రాష్ట్ర కమిటీ రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు మంత్రుల చుట్టూ అనేకసార్లు తిరిగిన ఫలితం లేకపోవడంతో దసరా సెలవుల అనంతరం నిర్వధిక బందుకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ బందులో భాగంగా చౌటుప్పల్ రహదారిపై ర్యాలీ నిర్వహించి,ధర్నాచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గాయత్రి కళాశాల కరస్పాండెంట్ సుభాష్ రెడ్డి,నలంద, మాతృశ్రీ డిగ్రీ కళాశాలల కరస్పాండెంట్ లు వల్లమాల రాజశేఖర్, శ్రీనివాస్,కళాశాలల ప్రిన్సిపల్స్ విప్లవ కుమార్,మహేందర్ రెడ్డి,ఆంజనేయులు ఈ ర్యాలీకి మద్దతు తెలిపారు. టిఆర్ఎస్ జిల్లా నాయకులు ఢిల్లీ మాధవరెడ్డి, బాలరాజు, జేబీఎం ప్రతిభ ఒకేషనల్ అధ్యాపకులు జి. జంగయ్య,సిహెచ్. శ్రీనివాస్,ఎస్ఎఫ్ఐ ఏఐఎస్ఎఫ్ నాయకులు పల్లె శివకుమార్, కొండూరు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం జయంతి సందర్బంగా జనయేత్రి ఫౌండేషన్ సలాం



మిర్యాలగూడ అక్టోబర్ 15(నిజం చెపుతాం న్యూస్ ). భారత రత్న అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా దేశం నిండుగా సలాం చెబుతోంది. "కలాం ఓ సలాం" పేరుతో ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతున్నాయి. తన జీవితం ద్వారా దేశం మొత్తం ప్రేరణ పొందిన కలాం స్ఫూర్తి కలకాలం నిలిచిపోతుంది.


జనయేత్రి ఫౌండేషన్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ, "అబ్దుల్ కలాం ఎప్పటికీ ఓ మహానుభావుడు. కష్టసాధన, ఆత్మీయత, విజ్ఞానంతో దేశానికి అందించిన సేవలు మరువలేనివి. ఆయన జీవితం ప్రతి యువతకు దిశానిర్దేశం. ఆయన కలలు సాకారం చేయడం, మనో ధైర్యం కలిగించడం భారత దేశానికి ఓ గౌరవం," అని ప్రశంసించారు. భారతదేశ కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన కలాం, తన ఆలోచనలతో, విజ్ఞానంతో దేశానికి గొప్ప సమృద్ధిని అందించిన ఘనుడు అని డాక్టర్ షరీఫ్ పేర్కొన్నారు.

## పోలీసు ఉద్యోగస్తుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

మిర్యాలగూడ అక్టోబర్ 15 (నిజం చెపుతాం న్యూస్)

సచివాలయంలో ఆర్థికశాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కే.రామకృష్ణ రావు గారిని కలిసి వినతి పత్రం సమర్పించిన బీసీ నేత లింగంగౌడ్

శాంతిభద్రతలు కాపాడడం కోసం రేయింబవళ్లు తమ కుటుంబాలను వదిలి పండుగ సెలవు దినం అనేవి లేకుండా విధులు నిర్వహిస్తున్న పోలీసు ఉద్యోగస్తుల పెండింగ్లో ఉన్నటువంటి బిల్లులన్నీ దాదాపు రెండు సంవత్సరాలుగా (15 టిఏలు,5 డిఏలు పిఆర్సి, ఏరియర్స్,వైద్య బిల్లులు మొదలగు) పెండింగ్లో ఉన్నాయి అని ఒక్కో పోలీస్ కు రెండు లక్షల నుంచి మూడు లక్షల వరకు బకాయిలు పెండింగ్లో ఉన్నందున ఆ యొక్క బిల్లులన్ని విడుదల చేయాలని ఈ రోజు సచివాలయంలో ఆర్థికశాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే.రామకృష్ణ రావు గారిని కలిసి వినతి పత్రం సమర్పించినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ఆరోగ్య భద్రత కార్డు ఉందని ప్రైవేట్ ఆసుపత్రులకు వెళితే ప్రైవేట్ ఆస్పత్రి యాజమాన్యాలు నిరాకరిస్తున్నాయని అన్నారు. పెండింగ్ బిల్లుల బకాయిలు విడుదల చేయకపోవడం వల్లనే ఈ యొక్క హాస్పటల్ నిరాకరిస్తున్నాయని సందర్భంగా ఆయన పేర్కొన్నారు. వేంటనే అన్ని రకాల బిల్లులు విడుదల చేయాలని లింగంగౌడ్ కోరారు.



State Secretary

15/10/2024

Hyderabad

# విజయదశమి సందర్భంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కలిసిన మాజీ జెడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేష్ గౌడ్



సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్15,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం,విజయదశమి పండగ సందర్భంగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన నారాయణపురం మాజీ జెడ్పీటీసీ వీరమల్ల భానుమతి వెంకటేశం గౌడ్.మునుగోడు అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే కి మంత్రి పదవి అతి తొందర్లో రావాలని,రాష్ట్రానికి తమరి సేవలు అందించాలని ఎమ్మెల్యేకి మాజీ జెడ్పీటీసీ కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రభుత్వ విప్ బీర్ల



యాదగిరిగుట్ట,అక్టోబర్15(నిజం చెపుతాం)

ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మంగళవారం రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ని మరియు మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారి ప్రసాదం అందజేసి,ఆలేరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులపై చర్చించారు.

## సైబర్ నేరాలు,మాదాకద్రవ్యాల పై అప్రమత్తంగా ఉండాలి: అడిషనల్ డీసీపీ



యాదగిరిగుట్ట, అక్టోబర్15(నిజంచెపుతాం)

సైబర్ నేరలు మాదకద్రవ్యాల నిర్మూలనపై యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సోమవారం యాదగిరిగుట్ట మండలం మల్లపురం గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ.. సైబర్ నేరాలు మాదకద్రవ్యాలపై ప్రజలు,విద్యార్థులు, యువత పూర్తి అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.విద్యార్థులు, యువకులు అనవసరమైనలింకులు క్లిక్ చేయడంతో అనర్ధాలు, నష్టాలపై గుర్తుతెలియని ఫోన్ కాల్స్, వాట్సాప్, ఫేస్ బుక్ చాటింగ్ లకు దూరంగా ఉండాలని ఓటీపీలు వస్తే ఎవరికి చెప్పవద్దన్నారు.సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు డయల్ చేయాలన్నారు. అనంతరం మాదాకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి యువత చెడు అలవాట్లపై ఆకర్షణ అయితే వచ్చే నష్టాలు కుటుంబీకులు పొందే దుఃఖాలు చెడు అలవాట్లు దూరంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి ఏసిపి రమేష్ కుమార్, సీఐ రమేష్, ఎస్సైలు ఉదయ్ కుమార్,కృష్ణ స్వామి, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాఘవ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం జయంతి



ఆలేరు అక్టోబర్ 15 (నిజం చెపుతాం)

రాఘవ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో భారత రత్న మాజీ భారత రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు పులిపలుపుల మహేష్ మాట్లాడుతూ ఏపీజే అబ్దుల్ కలాం పేరు తెలియని భారతీయుడు ఉండడని అటువంటి మహోన్నతమైన వ్యక్తి ఏపీజే అబ్దుల్ కలాం అని ది గ్రేట్ ఇండియన్ భారత దేశపు మిస్సైల్ మెన్ గా పేరు పొందాడని ముఖ్యంగా బాలిస్టిక్ సిబ్బంది ప్రయోగ వాహన సాంకేతికతకు తను ఎంతో కృషి చేశాడని 1998లో భారత దేశ పొక్రాన్ అణు పరీక్షలలో కీలకమైన సంస్థగత సాంకేతిక రాజకీయ పాత్ర పోషించారని కలలు కనండి కలలను సాకారం చేసుకోండి అని యువతను ఉద్దేశించి అబ్దుల్ కలాం చెప్పేవారనీ,2002లో జరిగిన భారత రాష్ట్రపతి ఎన్నికలలో 90 శాతం పైగా ఓట్లు పొంది భారత రాష్ట్రపతిగా సేవలందించారు. అటువంటి మహోన్నతమైన నాయకుడు రాబోయే తరాలకు ఆదర్శవంతుడని అన్నారు. రిటైర్డ్ ఉపాధ్యాయులు పి.రాములు,మిట్ట శంకరయ్య,కటకం రాజు,కళ్లెం రాజు,అయిలీ సందీప్, ఘనగాని రామచందర్ గౌడ్,ఎండి.ఫయాజ్,ఎంఆర్పిఎస్ నాయకులు గ్యాదపాక నాగరాజు,బందెల విష్ణు,మొరిగాడి సిద్ధులు,తోట ప్రశాంత్,సిలువేరు కుమార్,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



రాజాపేట,అక్టోబర్15(నిజంచెపుతాం)

రాజపేట మండలంలోని సింగారం గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు మంగళవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సహాయ సంచాలకులు డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ.పాడి రైతులకు పశువులకు వచ్చే వ్యాధుల గురించి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి యం.చంద్రారెడ్డి, పశువైద్య సహాయకులు అశోక్, గోపాలమిత్ర బాలకృష్ణ, రామచందర్ పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వరంగల్ లో పుట్టపాక చేనేత వస్త్ర ప్రదర్శన అమ్మకం




సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్15,(నిజంచెపుతాం): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రాష్ట్ర హ్యాండ్లూమ్ ఎక్స్పో ఎగ్జిబిషన్ లో పుట్టపాక ఉమెన్స్ హ్యాండ్లూమ్స్ ఇక్కత్ ప్రొడక్ట్స్ వారి చేనేత వస్త్రాల ప్రదర్శన మరియు అమ్మకం నిర్వహించడం జరిగినది.ఈ ఎగ్జిబిషన్ లో పుట్టపాక తేలియా రుమాల్, చీరలు, సిల్క్,సీకో,కాటన్ ,చీరలు,సీకో ఫ్యాబ్రిక్స్,దుపట్టాలు,టాప్స్,కాటన్ బెడ్ షీట్స్ తదితర అన్ని రకముల చేనేత వస్త్రాలు అమ్మకం జరుగుచున్నది. ఈ చేనేత వస్త్ర ప్రదర్శన స్టాల్ లో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి మహిళా సంఘం ఉపాధ్యక్షులు శ్రీమతి సామల విజయలక్ష్మి నిర్వహిస్తున్నారు.ఈయొక్క ప్రదర్శన కార్యక్రమంలో వరంగల్ జిల్లా చేనేత,జౌళి శాఖ డెవలప్మెంట్ ఆఫీసర్ వెంకటేశం,యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు సామల భాస్కర్,హర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ డివిజనల్ ఇంజనీర్ గా శ్రీనివాస సుధీర్ బాధ్యతలు స్వీకరణ బిసి ఉద్యోగుల సంఘం మర్యాదపూర్వకంగా కలయిక



మిర్యాలగూడ, అక్టోబర్ 15(నిజం చెపుతాం న్యూస్). మిర్యాలగూడ విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ (డీఈ) గా బదిలీపై వచ్చిన టి. శ్రీనివాస సుధీర్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంలో, విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మారం శ్రీనివాస్ మరియు మిర్యాలగూడ విద్యుత్ బిసి సంఘం కార్యవర్గం సభ్యులు శ్రీనివాస సుధీర్ ని మర్యాదపూర్వకంగా కలిసారు.మనం తెలిసిన వివరాల ప్రకారం, సుధీర్ గారు గతంలో నల్గొండ కన్స్ట్రక్షన్ డివిజనల్ ఇంజనీర్ గా సేవలు అందించారు. జనరల్ ట్రాన్స్ఫర్ లలో భాగంగా మిర్యాలగూడకు బదిలీపై వచ్చారు. ఈ కొత్త బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా, సుధీర్ తమ పనితీరులో వినూత్న మార్పులు తీసుకురావడానికి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తమైంది.విద్యుత్ బిసి సంఘం ఈ కలయికలో తమ సంఘం సభ్యుల సంక్షేమం కోసం సుధీర్ సహకారం పొందేందుకు సిద్ధంగా ఉందని వెల్లడించింది.

## ఆలేరు ఎమ్మార్వో అంజిరెడ్డి నీ ఘనంగా సన్మానించిన గ్రామశాఖ అధ్యక్షుడు గంగదారి సుధీర్



ఆలేరు అక్టోబర్ 15 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని సాయి గూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గంగదారి సుధీర్ ఆధ్వర్యంలో ఇటీవల ఆలేరు ఎమ్మార్వో గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన అంజి రెడ్డి నీ మంగళవారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి వారికి హార్దిక శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పట్టణ శాఖ ఉపాధ్యక్షుడు బీదని బాలరాజ్,సీనియర్ నాయకులు పుట్ట పవన్,నాగేష్,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ తక్కెల్లపాడు గ్రామంలో సిపిఎం 13వ శాఖ మహాసభలు ...రైతుల సంక్షేమంపై దృఢ నిర్ణయాలు



మిర్యాలగూడ అక్టోబర్ 15 (నిజం చెపుతాం న్యూస్)

మిర్యాలగూడ మండలం తక్కెల్లపాడు గ్రామంలో సిపిఎం 13వ శాఖ మహాసభలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించారు. ప్రభుత్వం తీసుకుంటున్న రైతు వ్యతిరేక విధానాలను సవాల్ చేస్తూ, రైతుల హక్కులను పరిరక్షించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ, ఎకరాకు భరోసా ఇవ్వడమే కాకుండా, రైతులకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మహాసభల్లో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రవినాయక్ మాట్లాడుతూ, సిపిఎం పద్ధతులను ప్రజలకు మరింత దగ్గరగా తీసుకువచ్చే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ విస్తరణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం వల్ల సామాజిక న్యాయం అందుబాటులోకి వస్తుందని చెప్పారు.అలాగే చౌగాని సీతారాములు మాట్లాడుతూ, రైతుల కోసం ప్రభుత్వం మరింత మద్దతు పథకాలను తీసుకురావాలని, ముఖ్యంగా కర్షక సంఘాల ద్వారా రైతులకు సరైన సమాచారాన్ని అందించాల్సిన అవసరం ఉన్నదని అన్నారు.మండల నాయకులు చౌగాని వెంకన్న మాట్లాడుతూ, సిపిఎం పక్షాన గ్రామీణ ప్రజల కోసం అమలు చేస్తున్న కార్యక్రమాలు ప్రజలు విశేషంగా ఆదరిస్తున్నారని, మహాసభలు వారి మద్దతును మరింత బలోపేతం చేస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

పార్టీ సభ్యులు, రైతు సంఘాల నాయకులు, మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున మహాసభల్లో పాల్గొన్నారు.

## పిడిఎస్యూ 50 ఏళ్ల ఉత్సవాలను జయప్రదం చేయండి



ఆలేరు అక్టోబర్ 15 (నిజం చెపుతాం)

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి.డి.ఎస్.యూ ఏర్పడి 50 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా ఈ నెల 18వ తేదీన యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులో 24న ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే సభలను ప్రస్తుత,పూర్వ విద్యార్థులు,ప్రగతిశీల శక్తులు పాల్గొని విజయవంతం చేయాలని పి.డి.ఎస్.యూ పూర్వ జిల్లా అధ్యక్షు,కార్యదర్శులు గడ్డం నాగరాజు,బేజాడి కుమార్ లు పిలుపునిచ్చారు.అక్టోబర్ 18న ఆలేరులోని దినేష్ గార్డెన్స్లో జరిగే పి.డి.ఎస్.యూ. అర్థ శతాబ్దోత్సవ సభను జయప్రదం చేయాలని ఆలేరు పట్టణంలో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా నాగరాజు మరియు కుమార్ లు మాట్లాడుతూ ఉస్మానియాలో 1972లో జార్జిరెడ్డి స్థాపించిన పి.డి.ఎస్.యూ గత 50ఏళ్లుగా అలుపెరుగని పోరాటాలు చేస్తూ,విద్యార్థులకు అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని,హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీల పెంపుకోసం,స్కాలర్ షిప్పుల విడుదల కోసం, ఆలేరులోనీ ఐ.టి.ఐ కాలేజీ మరియు ప్రభుత్వ డిగ్రీ కాలేజీల సాధన కోసం పెద్ద ఎత్తున పోరాటాలు చేసిందని,తెలంగాణ ఉద్యమంలో పి.డి.ఎస్.యూ ముఖ్య పాత్ర పోషించిందనీ,ఆ పోరాటాల్లో ఎన్నో అక్రమ కేసులను, నిర్బందాలను అనుభవించిందని, కోలా శంకర్ లాంటి నాయకులు తన విలువైన ప్రాణాలు సైతం అర్పించారనీ,తన 50ఏళ్ల చరిత్రను గుర్తు చేసుకుంటూ ఈ నెల 18న ఆలేరులో జిల్లా సభ,24న ఓయూలో రాష్ట్ర స్థాయి సభ నిర్వహిస్తున్నామనీ,ఈ సభకు ప్రస్తుత పూర్వ విద్యార్థులు,మేధావులు హాజరై ఈ సభలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ నాయకులు ఆర్.ఉదయ్,ప్రవీణ్,ఇ.శ్రీనివాస్,ఇ.కుమార్,బాలకృష్ణ,ఆకుల కృష్ణ,మహేష్,కుమారస్వామి,మురళి,మధు తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు ప్రభుత్వ ఐటిఐ లో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ కోర్సు లో ప్రవేశాలకు ఆహ్వానం

ఆలేరు అక్టోబర్ 15 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఐ.టి. ఐ %ళి%పారిశ్రామిక శిక్షణ సంస్థ%ఠి% 6వ విడత/వాక్-ఇన్-అడ్మిషన్ల కు అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ (ఏ.టి.సి) లలో కలిగి ఉన్న సీట్లను తాజా మరియు ఇప్పటి వరకు సీట్లను కేటాయించబడని అభ్యర్థుల కొరకు ప్రవేశాలకు ఆహ్వానించడం జరుగుతుంది.ఆసక్తి కల అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని ఇందుకు 19 అక్టోబర్ 2024 లోపు %ష్ట్రజూ:// ఱ్‌వశ్రీఖఅస్త్రుఱఖ. స్త్రశీఙ.ఱఅ% వెబ్సైటు లో వివరాలను నమోదు చేసుకోగలారని, నమోదు చేసుకున్న అభ్యర్థులు తప్పనిసరిగా అప్లికేషన్ ప్రింటెడ్ కాపీ తో పాటు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో బౌతికంగా ఆసక్తి కలవారు ప్రభుత్వ ఐ.టి. ఐ %ళి%పారిశ్రామిక శిక్షణ సంస్థ%ఠి% ఆలేరులో రోజు వారీగా వాక్ ఇన్ అడ్మిషన్స్ కు హాజరు కావాలనీ ఆలేరు ప్రభుత్వ కన్వీనర్ ప్రిన్సిపల్ బి.హరికృష్ణ మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.కోర్సుల వివరాలు: (1) మాన్యుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్, 40 సీట్స్,1 సంవత్సరం,10 వ తరగతి అర్హత (2)ఇండస్ట్రియల్ రోబోటిక్ %డ% డిజిటల్ మాన్యుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్ ,40 సీట్స్,1 సంవత్సరం,10 వ తరగతి అర్హత (3)ఆర్టిసన్ యూసింగ్ అడ్వాన్సడ్ టూల్ 20 సీట్స్ 1 సంవత్సరం 10 వ తరగతి అర్హత (4)బేసిక్ డిజైనర్ అండ్ వర్చ్యువల్ వెరిఫియర్ %ళి%మెకానికల్%ఠి% 24 సీట్స్,2 సంవత్సరాలు,10 వ తరగతి అర్హత 5)అడ్వాన్సడ్ సి.న్.సి మెషినింగ్ టెక్నీషియన్,24 సీట్స్ 2 సంవత్సరాలు,10 వ తరగతి (6)మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికిల్,24 సీట్స్,2 సంవత్సరాలు 10 వ తరగతి అర్హత పూర్తి వివరాల కోసం బి.హరిక్రిష్ణ ప్రిన్సిపాల్ ఫోన్ నెంబర్ 9866843920 ను సమయం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సంప్రదించాలని కోరారు.

## అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఘన నివాళులు... మున్సిపల్ చైర్మన్ భార్గవ్



మిర్యాలగూడ అక్టోబర్ 15 (నిజం చెపుతాం న్యూస్)

మహాత్ములు జన్మిస్తారు, సేవకు అంకితమవుతారు, చివరి శ్వాస వరకు దేశ సేవలో తరిస్తారు అని నిరూపించిన మాజీ రాష్ట్రపతి ఏ.పి.జే. అబ్దుల్ కలాం గారి జయంతి సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నాగలక్ష్మి భార్గవ్, దుర్గాసత్యం, సంజాతం సంజాతనవాబ్, సత్యవేణి శ్రీనివాస్, స్వర్ణ వజ్రం, స్రవంతి శ్రీనివాస్, సాదేఖా ఖాదర్, మలగం రమేశ్, బంటు రమేశ్, సలీం, భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ రమాదేవి శ్యామ్, తలకోల సుజాత, ఉబ్బపల్లి మధు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలాం గారి అద్భుతమైన శాస్త్ర పరిశోధనలు, జాతీయ వాయుసేన పరిశోధన సంస్థలో (నాట్స్) చేసిన కృషి, రక్షణ రంగంలో అందించిన సేవలు, భారత మిస్సైల్ ప్రోగ్రాంలో ఆయన భాగస్వామ్యం వంటి విశేషాలను వివరించారు.

## పశువుల్లో గాలికుంటు వ్యాధి నివారణ చర్యలు



పెన్ పహాడ్ అక్టోబర్ 15 నిజం చెపుతాం:

పశువుల్లో గాలికుంటు వ్యాధి చాలా ప్రమాదకరం ఇది సూక్ష్మ క్రిములతో పాటు కలుషిత నీరు ఆహారం వాయు కాలుష్యం ద్వారా వ్యాపిస్తుందని పెనపహాడ్ మండల పశు వైద్యాధికారులు ఏ వెంకన్న, వై కిరణ్ కుమార్ అన్నారు వారు ఈ సందర్భంగా పాడి రైతులకు పలు సూచనలు చేసినారు పాడి రైతులకు చూడి, పాడి గేదలకు, 3 నెలల పై బడిన దూడలకు, ఎద్దులకు, ఆవులకు ఉచితంగా గాలి కుంటూ నివారణ టీకాలు మంగళవారం నుండి 15-10-2024 నుండి 15-11-2024 వరకు నెల రోజులు 3బృందాలు మండలం లో అన్ని గ్రామాలలో ఈ టీకా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది కావున రైతులందరూ ఇట్టి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు తెలిపినారు. కార్యక్రమంలో భాగంగా పశు సంవర్ధక శాఖ పెనపహాడ్ డా. %ూ%. వెంకన్న ,. డా. వై. కిరణ్ కుమార్, దుబ్బ తండాలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినారు కార్యక్రమంలో గోపాలమిత్ర మాతంగి సైదులు సిబ్బంది పాల్గొన్నారు..

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి జైపాల్ రెడ్డి ని గెలిపించాలి



తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 15 నిజం చెపుతాం

. పి ఆర్ టి యు టి ఎస్ అధికారిక అభ్యర్థి శ్రీ పింగిలి శ్రీపాల్ రెడ్డి నల్లగొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గ అభ్యర్థిగా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించవలసిందిగా పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గుజ్జు భాస్కర్ కోరారు. మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తుంగతుర్తి యందు నల్గొండ ఖమ్మం వరంగల్ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ నమోదు కార్యక్రమం ప్రారంభించి మాట్లాడారు. ఐకమత్యంతో బాధ్యతగా పనిచేస్తూ పింగిలి జైపాల్ రెడ్డి గెలుపు కొరకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జాటోత్ రాజన్న, అసాన బాధ చంద్రశేఖర్ ,గోపగాని ఉపేందర్, జిల్లా బాధ్యులు శ్రీరాములు సీనియర్ నాయకులు సుందరి శ్రీనివాస్ పి ఆర్ టి యు టి ఎస్ తుంగతుర్తి మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు సుధీర్ రెడ్డి , చంద్రశేఖర్, రఘుపతి, అదే విధంగా తుంగతుర్తి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సహదేవ్, యాకయ్య, కృష్ణవేణి, రాజు , నవీన్ ప్రసాద్, రవికుమార్ బాబు సునీత ,ఇంతియాజ్ బేగం తదితరులు పాల్గొన్నారు

## యువకుడు తప్పిపోవడంతో మిస్సింగ్ కేసు నమోదు

పెన్ పహాడ్ అక్టోబర్ 15 నిజం చెపుతాం:



మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం గ్రామానికి చెందిన పచ్చిపాల లింగరాజు వయస్సు:25 సం.లు అను అతను తేదీ.13.10.2024 రోజున మధ్యాహ్నం సుమారు 1 గంటల సమయంన తన అత్తమ్మ ఊరు అయిన చివ్వెంల మండలం, తిమ్మాపురం గ్రామానికి వెళ్తున్నానని అని చెప్పి తన ఇంటి నుండి బయలుదేరి ఇంతవరకు అక్కడకు వెళ్ళలేదు మరియు అతని వద్ద ఫోన్ కూడా లేదు, బందువులకు ఫోన్ చేసిన ఆచూకీ లభించలేదు అని అతని తండ్రి పచ్చిపాల మల్లయ్య పెన్ పహాడ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని పెన్ పహాడ్ ఎస్ ఐ పెరిక రవీందర్ తెలిపినారు...

## సొంతఇల్లు లేని అర్హులైన ప్రైవేట్ టీచర్లకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలి

టి పి టి ఏ రాష్ట్ర అధ్యక్షులు గొట్టే నాగరాజు యాదవ్

హుజూర్ నగర్ అక్టోబర్ 15 నిజం చెపుతాం

హుజూర్ నగర్ పట్టణంలో తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గొట్టే నాగరాజు యాదవ్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ సొంతఇల్లు లేని అర్హులైన ప్రైవేట్ టీచర్లకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ నుంచి గతంలో పౌర సరఫరాల మరియు నీటిపారుదల శాఖ మంత్రి కుమార్ రెడ్డిని సూర్యాపేట జిల్లా కలెక్టర్ మరియు హుజూర్నగర్ ఆర్డిఓ, హుజూర్నగర్ ఎమ్మార్వో, హుజూర్నగర్ మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన రవి లను కలిసి ఇందిరమ్మ ఇళ్లను సొంతఇల్లు లేని అర్హులైన ప్రైవేట్ టీచర్లకు కేటాయించాలని వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని వారు కూడా సానుకూలంగా స్పందించారాని అన్నారు. విద్యార్థులను బావి భవిత పౌరులుగా తీర్చిదిద్దే ప్రైవేటు ఉపాధ్యాయులు చాలీచాలని జీతాలతో ఇల్లు లేక అద్దె ఇళ్లలో జీవితం కొనసాగిస్తూ అద్దె కట్టలేక చాలా ఇబ్బంది పడుతున్నారని సొంతఇల్లు లేని అర్హులైన ప్రైవేట్ టీచర్లకు ఇందిరమ్మ కమిటీలలో ఉన్న మున్సిపల్ చైర్మన్ , వైస్ చైర్మన్ మరియు కౌన్సిలర్ లు, స్పెషల్ అదికారులు కమిటీ సభ్యులను అర్హులైన ప్రైవేట్ టీచర్లకు ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా చూడాలని కోరారు.

# ప్రాణం ఖరీదు...16 లక్షలా??

- గొలుసుల వెంకన్న ,ఎస్సై సురేష్ వేధింపులే నాగరాజు మృతి.
- సమాజంలో ఫ్రెండ్లీ పోలీస్ ఎక్కడ ... ప్రశ్నిస్తున్న... ప్రజలు.
- ఎస్సై సురేష్ పై చర్యలు లేనట్లేనా..

హైదరాబాద్ ప్రతినిధి అక్టోబర్ 15 నిజం చెపుతాం





తిరుమలగిరి ఎస్సై కొట్టాడని మనస్థాపానికి గురై ఈనెల 4న ఆత్మహత్యానికి పాల్పడిన నాగరాజు హైదరాబాదులో ప్రైవేటు హాస్పిటల్లో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. శాలిగౌరారం మండలం ఎస్సై సైదులు తెలిపిన వివరాల ప్రకారం... ఆకారం గ్రామానికి చెందిన శనిగ నాగరాజు 37 తిరుమలగిరి మండలం తొండ గ్రామానికి చెందిన బాలాజీ క్రషర్ మిషన్ యాజమాని గొలుసుల వెంకన్న దగ్గర డ్రైవర్ గా పని చేసేవాడు. ఇటీవల నాగరాజు వెంకన్న ఫోన్ చేసి నా యొక్క రెండు నెలల జీతం ఇవ్వాల్సింది కోరగా, వెంకన్న దుర్భాషలాడుతూ నా దగ్గర డీజిల్ దొంగతనం జరిగింది. లక్షల రూపాయలు నాకు నష్టం వచ్చినది. ఇది నీవే చేశానంటూ నాగరాజు పై దొంగతనం మోపి, తిరుమలగిరి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. తిరుమలగిరి ఎస్సై సురేష్ అతి ఉత్సాహంతో పిలిపించి, దుర్భాషలాడుతూ, మందలించడం జరిగింది. దీనితో తాను చేయని తప్పుకు పోలీసులు వేయించడం ఏందని మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి , ఫోన్ సెల్ఫీలో తనకు జరిగిన అన్యాయాన్ని రికార్డు చేసి సోషల్ మీడియాలో పెట్టి, అపస్మారసత్తులు చేరుకున్నాడు. దీనితో గమనించిన స్థానికులు, బంధువులు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ కు తరలించారు. జరిగిన సంఘటనపై స్థానిక ఎమ్మెల్యే మందుల స్వామీలకు హస్తం ఉందని సోషల్ మీడియాలో పేర్కొనడంతో, తక్షణమే ఎమ్మెల్యే స్పందించి నాకు ఏ పాపం మెరుగదు నేను చీమకు కూడా హాని చేయను. తక్షణమే గొలుసుల వెంకన్న అరెస్టు చేయాలని పోలీసులు కోరాడు. దీనితో అసలు కథ... డామిట్ అడ్డం.. తిరిగింది. జిల్లా పోలీసులు అధికారులు జరిగిన సంఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరపగా ప్రభుత్వ ఉద్యోగి గొలుసుల వెంకన్న ఫిర్యాదు మేరకే ఎస్సై నాగరాజును పిలిపించి మందలించడం జరిగింది. ఇదిలా ఉండగా నాగరాజు హైదరాబాదులో చికిత్స పొందుతున్నాడు.. అతని ప్రాణాలకు ముప్పు జరుగుతే.. సంబంధిత పోలీసు అధికారులు జైల్లో ఊచలు.. లెక్క పెట్టవలసి వస్తుందని గమనించి, నాగరాజు కుటుంబ సభ్యులతో గొలుసుల వెంకన్న 16 లక్షల రూపాయలు ఇచ్చే విధంగా బాండ్ పేపర్ రాసి ఇచ్చినట్లు తెలుస్తున్నది. పోలీసులు, నాగరాజు మెరుగైన వైద్యం కోసం 5 లక్షల రూపాయలు ముందస్తుగా ఇచ్చినట్లు సమాచారం. ఏది ఏమైనా తిరుమలగిరి ఎస్సై సురేష్ తెలంగాణలో పేద ప్రజల కోసం ఫ్రెండ్లీ పోలీసుగా నడుస్తున్న తరుణంలో.. గొలుసుల వెంకన్న మాయమాటలకు మోసపోయి, టిప్పర్ డ్రైవర్ నాగరాజు వై పోలీస్ అధికారి అబాండాలు వేయడమే ఆత్మహత్యకు కారణం జరిగినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. కావున జరిగిన సంఘటనపై, జిల్లా, రాష్ట్ర పోలీసు అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి, అమాయక పేద ప్రజల జీవితాలతో ఆడుకుంటున్న క్రషర్ మిషన్ యజమాని గొలుసుల వెంకన్న, తిరుమలగిరి ఎస్సై సురేష్ లపై చట్టపరమైన కేసులు నమోదు చేస్తూ, నాగరాజు కుటుంబానికి 50 లక్షల రూపాయలు నష్ట పరిహారం అందించాలని బంధువులు, వివిధ పార్టీ నాయకులు, ఆకారం గ్రామస్తులు, కోరుతున్నారు.

## పుట్ట సైదులు పార్థివదేహాన్ని కి నివాళులర్పించిన నాయకులు



హుజూర్ నగర్ అక్టోబర్ 15 నిజం చెపుతాం

హుజూర్నగర్ పట్టణానికి చెందిన కాచవారి గూడెం మాజీ సర్పంచ్. పుట్ట సైదులు గౌడ్. అనారోగ్యంతో బాధపడుతూ తుదిశ్వాస విడువగా. వారి పార్థివ దేహానికి. కార్మిక నాయకులు కాంగ్రెస్ పార్టీ ఐఎన్టీయూసీరాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగని నాగన్న గౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించి దుఃఖంలో ఉన్న వారి కుటుంబాన్ని పరామర్శించినారు.. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవార ఐఎన్టీయూసీ హుజూర్నగర్ మండల అధ్యక్షులు మేళ్లచెరువు ముక్కంటి. పట్టణ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ కోలపూడి యోహాన్. పాలకూరి బాబు గౌడ్. కాంగ్రెస్ పార్టీ నాయకులు టైలర్ జానీ. యువ నాయకులు కస్తాల దిల్. సిపిఐ నాయకులు సోమగాని కృష్ణ గౌడ్. మరియు ఇతర పార్టీ నాయకులు పాల్గొని నివాళులు అర్పించారులి

## బిజెపి పార్టీ ఆధ్వర్యంలో సభ్యత్వ కార్యక్రమం



కోదాడ, అక్టోబర్ 15 (నిజం చెపుతాం)

కోదాడ పట్టణం లోని బాలాజీ నగర్ తండా 7, 8 వార్డులలో సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. బరమావత్ శంకర్ నాయక్ ఎస్టి సెల్ టౌన్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో సభ్యత్వ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఎస్టి సెల్ అధికార ప్రతినిధి అనూష ,జిల్లా హిందువాణి అధ్యక్షురాలు బి సీతా పాల్గొన్నారు. కోదాడ టౌన్ నాయకులు జిల్లా జనార్దన్ మాట్లాడుతూ, నరేంద్ర మోడీ పేద ప్రజలు గిరిజనుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి టౌన్ అధ్యక్షులు సాతులూరు హనుమంతరావు , బిజెపి సీనియర్ నాయకులు నూనె సులోచన , కో కన్వీనర్ బొలిశెట్టి కృష్ణయ్య , రాములు నాయక్,భాగ్యరాజు గౌడ్, సాయి శర్మ , తదితరులు పాల్గొన్నారు .

## సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

సూర్యాపేట ప్రతినిధి అక్టోబర్ 15 నిజం చెపుతాం న్యూస్

గత మూడు సంవత్సరాల నుండి విద్యార్థులకు రావలసినటువంటి స్కాలర్షిప్ బకాయిలు 750కోట్లు రూపాయలు పెండింగ్లో ఉన్నందువలన ప్రైవేట్ కళాశాలలో వారు కళాశాలలు నడిపించే పరిస్థితిలో లేమని అన్నారుప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం తక్షణమే ఫీజు బకాయిలు చెల్లించాలని రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయి అందులో భాగంగానే ఈరోజు సూర్యాపేట జిల్లాలో నిరసన కార్యక్రమం జరిగింది ముఖ్యంగా విద్యార్థులకు స్కాలర్షిప్ అందించకపోతే విద్యార్థులతోపాటు అధ్యాపకులకు మరియు మేనేజ్మెంట్ కూడా సకాలంలో జీతాలు ఇవ్వలేక వారికి సమాధానం చెప్పలేక యాజమాన్యం వారు ఇబ్బంది పడుతున్నారు

కావున ప్రభుత్వం వెంటనే స్కాలర్షిప్లు విడుదల చేయాలని కోరుతున్నాం అదేవిధంగా గత సంవత్సరం ఇచ్చినటువంటి టోకెన్ల కైనా బడ్జెట్ రిలీజ్ చేయాలి

ఈ కార్యక్రమంలో స్పందన డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ టీకుళ్ళ శ్రీనివాస్ రెడ్డి సిద్ధార్థ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ సైదారావు సాయి త్రివేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఉపేందర్ ఆర్ కే ఎల్ కే డిగ్రీ కళాశాల డైరెక్టర్ త్యాగరాజు గౌతమి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నరేందర్ మరియు వివిధ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు

## పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి




ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యంతో చర్చలు జరిపి సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం చొరవ చూపాలి.

ఎర్ర అఖిల్ కుమార్ పీడీఎస్యు రాష్ట్ర సహయ కార్యదర్శి

సూర్యాపేట ప్రతినిధి అక్టోబర్ 15 నిజం చెపుతా%శీ% న్యూస్

రాష్ట్రంలో గత మూడు ఏళ్ళ నుండి 8వేల కోట్లకు పైగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని, ప్రైవేట్ కళాశాలల యాజమాన్యంతో చర్చలు జరిపి సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం త్వరలో చూపాలని పిడిఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ రోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ లెనిన్ నగర్ లో పిడీఎస్యు అధ్వర్యంలో విలేఖర్ల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పీడీఎస్యు రాష్ట్ర సహయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వం అనుసరించిన విద్యార్థి వ్యతిరేక విధానాలను నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొనసాగిస్తుంది అన్నారు. గత మూడేళ్లుగా ఫీజు బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల ఇప్పటికే కొన్ని ప్రవేశ పరీక్షలు పూర్తయి పై చదువులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి అన్నారు. పేద విద్యార్థులు అప్పులు చేసి మరి సర్టిఫికెట్స్ తీసుకుంటున్నారని అన్నారు. ఒకపక్క విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటే,మరోవైపు ఆయా కళాశాల యాజమాన్యాలు అప్పులతో కళాశాల నడిపిస్తున్నాయని అన్నారు. జీతాలు చెల్లించలేమని సోమవారం నుండి కళాశాల బందుకు పిలుపునిచ్చారు అన్నారు. దీనిపై ప్రభుత్వం యాజమాన్యంతో చర్చించి పేద విద్యార్థులకు నష్టం లేకుండా నిధులు విడుదల చేయాలని కోరారు. రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలో డిగ్రీ మరియు పీజీ కళాశాల కంటే ప్రైవేట్ రంగంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ విద్యార్థులు ఎక్కువగా ఉన్నారన్నారని, ప్రభుత్వ మొండి వైఖరి వలన వారు తీవ్రంగా నష్టపోతున్నారు అన్నారు. విద్యలో విప్లవాత్మక మార్పులంటూ ఇంటర్నేషనల్ స్కూల్స్, స్కిల్ డెవలప్మెంట్ కోర్సులు ప్రారంభం చేస్తునే విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజులను విడుదల చేయకపోవడం దుర్మార్గం అన్నారు. తెలంగాణలో ఉన్నత విద్యారంగానికి ప్రాధాన్యత తగ్గించి విద్యను నీరుగార్చే ప్రయత్నం ప్రభుత్వం చేయడం దారుణం అన్నారు. కాబట్టి తక్షణమే ప్రభుత్వం పెండింగ్ ఫీజు బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల విద్యార్థి ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## ఏపీలో గ్రామీణ సంస్థలకు రూ.988 కోట్ల కేంద్ర నిధులు




నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 15: ఏపీలోని గ్రామీణ సంస్థలకు కేంద్రం రూ.988.773 కోట్లు విడుదల చేసింది. 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు కేంద్ర పంచాయతీరాజ్ శాఖ ఈనిధులు అందించింది. 9 జడ్పీలు, 615 మండలపంచాయతీలు,12,853 గ్రామ పంచాయతీలకు ఈ నిధులు అందిస్తారు. అత్యవసర సౌకర్యాలు, మౌలిక వసతుల కోసం ఈ నిధులు వెచ్చించుకోవచ్చు. జీతాలు, పరిపాలన ఖర్చుల కోసం వాడకూడదని కేంద్ర ప్రభుత్వం ఈ సందర్భంగా వివరించింది.

## మెరుగైన పనితీరుతో ఆకట్టుకుంటున్న తూర్పుగోదావరి జిల్లా “మహిళా రక్షక్ టీం’



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 15: జిల్లాలో మహిళల రక్షణకై ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, మహిళలకు అండగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా “మహిళా రక్షక్ టీం” ఉంటుంది. మొన్న ఇంస్టాగ్రామ్ పరిచయంతో ఇంట్లో చెప్పకుండా పారిపోయి వచ్చిన మైనర్ బాలికలను, నిన్న రైల్వే స్టేషన్ నందు ఆపదలో ఉన్న మహిళను ఆకతాయి నుంచి జిల్లా మహిళా రక్షక్ టీం రక్షించారు. ఆర్టీసీ కాంప్లెక్స్ సమయం: రాత్రి 12 గంటల 15 నిమిషాలు సమయంలో ఇద్దరు మైనర్ బాలికలు ఇంస్టాగ్రామ్ లో పరిచయమైన ఒక మైనర్ బాలుడుతో ఇంట్లో చెప్పకుండా రెండు రోజులుగా కనిపించకుండా, రాజమహేంద్రవరం ఆర్టీసీ నందు అనుమానాస్పదంగా తిరుగుతూ ఉండగా, పెట్రోలింగ్ లో ఉన్న మహిళా రక్షక్ టీం వారిని గుర్తించి, ప్రకాష్ నగర్ పోలీస్ స్టేషన్ కు, తరలించి, సదరు మైనర్ బాలికల తల్లిదండ్రులను పిలిపించి, బాలికలకు కౌన్సిలింగ్ ఇచ్చి వారి తల్లిదండ్రులకు క్షేమంగా అప్ప చెప్పడం జరిగింది. రైల్వే స్టేషన్ సమయం రాత్రి 01 గంట 20 నిమిషాలకు, అర్ధరాత్రి రైల్వే స్టేషన్ లో ఒంటరిగా ఉన్న మహిళను ఒక ఆకతాయి టీజ్ చేయగా, సదరు మహిళ కేకలు వేయగా, అక్కడే పెట్రోలింగ్ లో ఉన్న మహిళ రక్షక్ టీం సదరు వ్యక్తిని అదుపులోనికి తీసుకొని, టూ టౌన్ పోలీస్ స్టేషన్కు తీసుకుని వెళ్లి వార్నింగ్ ఇవ్వడం జరిగినది. సదరు రక్షక్ టీమ్ సేవలకు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ డి. నరసింహ కిషోర్ ఐ.పీ.ఎస్., మాట్లాడుతూ...ప్రారంభించిన కొన్ని రోజుల్లోనే గుడ్ అండ్ ఎఫెక్టివ్ వర్క్ చేస్తూ, మహిళలకు అండగా ఉంటూ అందరి మన్ననలను పొందుతున్న తూర్పుగోదావరి జిల్లా మహిళా రక్షక్ టీం ను ప్రత్యేకంగా ఆయన అభినందించినారు.

## పందలపాక ఉన్నత పాఠశాలలో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



నిజం న్యూస్ (బిక్కవోలు మండలం) అక్టోబర్ 16

తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం పందలపాక శ్రీ పడాల పెద్ద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో,మాజీ రాష్ట్రపతి భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలను విద్యార్థుల సమక్షంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిర్ల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు.ముందుగా అబ్దుల్ కలాం చిత్రపటానికి పువ్వులతో నివాళులర్పించి, ఆయన గొప్పతనాన్ని భారతదేశానికి చేసిన సేవను విద్యార్థులకు వివరించారు ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా పేరుపొందిన మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం ఎంతోమందికి ఆదర్శనీయులని ఆయన కలలు కనండి వాటిని సాకారం చేసుకోండి, అనే నినాదంతో ప్రతి ఒక్కరిలో ప్రేరణ కలిగించిన మహోన్నత వ్యక్తిని శ్రీనివాసరెడ్డి తెలిపారు. శాస్త్ర సాంకేతిక వైజ్ఞానిక రంగంలో ఆయన చేసిన కృషి మరువలేనిదని అందుకే ఆయనకు మిస్సైల్ మేనని బిరుదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ప్రతినిధి కర్రి వీరెడ్డీ జయ కృష్ణారెడ్డి,యువ రాజారెడ్డి, అంజనీ కుమార్ వెంకటరమణ శ్రీనివాసుల రెడ్డి ఆదినారాయణ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పందలపాక హైస్కూల్లో అంతర్జాతీయ హ్యాండ్ వాష్ దినోత్సవం.



నిజం న్యూస్ (బిక్కవోలు మండలం ) అక్టోబర్ 16

తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం పందలపాక గ్రామం శ్రీ పడాల పెద్ద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ హ్యాండ్ వాష్ దినోత్సవం ప్రధానోపాధ్యాయులు చిర్ల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులు ప్రతిరోజు చేతుల పరిశుభ్రతను పాటించాలని, ఆహారం భుజించేటప్పుడు తప్పనిసరిగా వివిధ పద్ధతులలో హ్యాండ్ వాష్ తప్పనిసరిగా చేసుకోవాలని, వ్యాయామ దర్శకులు ద్వారంపూడి యువ రాజారెడ్డి విద్యార్థులకు వివరించారు. చేతులు పరిశుభ్రతకు సోప్ హ్యాండ్ వాష్ క్రీమ్ వాడాలని చేతుల శుభ్రం చేసుకునే ఆరు వరుస పద్ధతులలో చేతులను శుభ్రం చేసుకుని విధానాన్ని విద్యార్థులకు వివరించి వారి చేత చేయించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా చేతులు పరిశుభ్రతను పాటించాలని, అలా చేయడం వల్ల సగం రోగాలను నిరోధించవచ్చునని, మనం చేయడమే కాకుండా మన చుట్టుపక్కల ఉండే వారి చేత కూడా చేతులు పరిశుభ్రత కార్యక్రమాలు చేయించడం వల్ల ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ని సాధించవచ్చునని, శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు, వృద్దులకు పుస్తకాలు, రగ్గులు పంపిణీ

పార్వతీపురం అక్టోబరు 15(నిజం చెపుతాం ప్రతినిధి) : భారత రత్న మాజీ రాష్ట్రపతి, శాస్త్ర వేత్త డా.ఏపీ.జె . అబ్దుల్ కలామ్ 93 వ జయంతి సందర్భంగా పార్వతీపురం టౌన్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న వృద్ధమిత్ర కోఆర్డీనేటర్ కె. కృష్ణమూర్తి ( హెచ్ సి 1273) పార్వతీపురం మండలం, డోకిశిల పంచాయతి, తేలు నాయుడువలస మండల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఆంగ్లం, తెలుగు చూచిరాత పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, రబ్బర్లు,మెన్డర్స్ ప్రధానోపాధ్యాయులు వీరమల్లు వెంకట రావు ఆధ్వర్యంలో పంపిణి చేశారు. అలాగే గ్రామంలోని వృద్దులకు, దివ్యాంగులకు రగ్గులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మామిడి శ్రీనివాసు రావు, వానపల్లి చంద్ర శేఖర్ రావు , పాటశాల కమిటీ ఛైర్పర్సన్ రావి పల్లి దేవి , వెంకట్రావు, రాజు, రాము తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పోస్టుల ఇంటర్వ్యూలు వాయిదా.



నిజం చెపుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర సెప్టెంబర్ 15 :

అనంతపురం జిల్లాలోని 11 ప్రాజెక్టులలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టులు ఈనెల 16న జరగాల్సిన ఇంటర్వ్యూలో వాయిదా వేస్తున్నట్లు ఐ సి డి ఎస్ పి డి డాక్టర్ శ్రీదేవి తెలిపారు. జిల్లాలో వర్షాల కారణంగా ఇంటర్వ్యూలు వాయిదా వేస్తున్నామన్నారు. మళ్లీ ఇంటర్వ్యూలో ఈ నెల 23 నుంచి నిర్వహిస్తామని వెల్లడించారు. అనంతపురం డివిజన్లో ఈనెల 23న, కళ్యాణ్ దుర్గం డివిజన్ లో ఈనెల 24న, గుంతకల్ డివిజన్లో ఈనెల 25న నిర్వహిస్తామన్నారు.

## వరద భాధితుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళం అందించిన రాష్ట్ర త్రిదళ మాజీ సైనికులు



- - - రాష్ట్ర త్రిదళ మాజీసైనికులను అభినందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి

నిజం న్యూస్ బ్యూరో (కాకినాడ జిల్లా)అక్టోబర్ 15: రాష్ట్రం లో ప్రకృతి విపత్తు కారణంగా నష్టపోయిన వరద బాధితులకు సహాయార్ధనిమిత్తమై అనేక సంస్థలు మరియు సంపన్నులు ముందుకు వచ్చి సహాయాన్ని అందించారు. దేశ సేవలందించిన మాజీసైనికులు వరద బాధితులకు సహాయార్ధనిమిత్తమై తమవంతు ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ కు అక్షరాలా రెండు లక్షల యాభై తొమ్మిదివేల ఐదు వందల ఆరు రూపాయల గల డిమాండ్ డ్రాఫ్ట్ ను వెలగపూడి నందు ప్రభుత్వ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి నిన్న అందించినట్లు రాష్ట్ర మాజీ సైనికుల లీగ్ ముఖ్యాలయ ప్రధాన కార్యదర్శి రెడ్డి శ్రీనివాస వర ప్రసాద్ తెలియచేశారు. రాష్ట్రం లో మాజీసైనికుల కార్పొరేషన్ ఏర్పాటు చేసి మాజీసైనికుల గుండెల్లో నిలిచిపోయారని ధన్యవాదాలు తెలియచేస్తూ చాల కాలం నుండి మాజీసైనికుల సమస్యలు మరియు సంక్షేమ వివరాలు చర్చించి వాటిని పొందుపరచిన వినతి పత్రం వర ప్రసాద్ ముఖ్యమంత్రి వర్యులకు సమర్పించారు, వినతి పత్రం స్వీకరించిన ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి సైనికులు దేశానికి వెన్నుముఖలాంటి వారని తప్పకుండ వారి మనవులను పరిగణలోకి తీసుకొని పర్యవేక్షించి అమలులోకి తెస్తామని మాట ఇచ్చారు. రాష్ట్రంలో ఉన్న 26 జిల్లాల మాజీసైనికులను, ముఖ్యమంత్రి మరియు బాపట్ల నియోజకవర్గ శాసనసభాపతి వేగేసిన నరేంద్ర వర్మ అభినందించారు. ఈ సమావేశంలో బాపట్ల మాజీసైనికుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు మాణిక్యరావు, ముఖ్య కార్యదర్శి షేక్ కాలేషా, అడ్మిన్ రెడ్డి ప్రశాంత్ కుమార్, సంయుక్త కార్యదర్శి ఏస్ధాని, కోశాధికారి వంశీ కృష్ణ, టిడిపి గల్ఫ్ కంట్రీస్ కో ఆర్డినేటర్ వెంకట అప్పారావు, సభ్యులు శ్రీనివాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పల్లె పండుగ వారోత్సవాలలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి




నిజం చెప్పుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర సెప్టెంబర్ 15 :

అనంతపురంలోని రాజీవ్ కాలనీ పంచాయితీలో పల్లె పండగ కార్యక్రమం.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తరలివచ్చినా కూటమి పార్టీల నాయకులు.సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన అర్బన్ ఎమ్మెల్యే.మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా,కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే.నెల రోజుల్లో 3కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నాం.అసలైన పల్లె పండుగ అంటే ఇదే.. అని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు.70లక్షలతో పంచాయతీలో రోడ్ల నిర్మాణం చేపట్టాం.. త్వరలో కోటి రూపాయలతో పనులు చేస్తాం,పింఛన్లు పెంచి.. ఒకటవ తేదిన ఇంటి వద్దకే వచ్చి ఇస్తున్నాం,సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేస్తున్నాం.. అని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చెప్పారు.

## మురుగు పారుదల నిర్మాణాలు చేపట్టాలి: పౌరసంక్షేమ సంఘం



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 15: సముద్రమట్టం కాకినాడ ఉపరితలానికి ఎగువగా వున్నప్పటికీ నగరంలో మురుగు పారుదల నిర్మాణాలు పక్కాగా లేకపోవడమే ముంపు కు ప్రధాన కారణమని పౌర సంక్షేమ సంఘం పేర్కొంది. రూ.125 కోట్ల రెవిన్యూ రాబడి కలిగిన కార్పోరేషన్ మురుగు పారుదల నిర్మాణాలు చేయడం లేదన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 4 నెలలవుతున్నా పాలకవర్గం నిర్వహణ లేనితొ కార్పోరేషన్ లో సమీక్షలు చేపట్టకపోవడం శోచనీయంగా వుందన్నారు. ప్రత్యేక అధికారి చట్టసభల ప్రతినిధులు శ్రద్ధ చేయలన్నారు. ప్రణాళికాలోపం.. తరచుగా ఉన్న తాధికారు ల బదిలీ.. దుబారా పనులు.. ఆర్థికమాంద్యం.. ప్రభుత్వ బకాయిలు భారీగా పెరగడం.. చెత్త పన్నుభారం.. జవాబు దారీతనం లోపించడం.. పారదర్శకత కరువవ్వడం.. స్థానిక పాలన లేని కారణంగా నగర పాలక సంస్థ దివ్యాంగ వ్యవస్థగా తయారయ్యిందన్నా రు. సంపూర్ణ డ్రైన్ కల్వర్టుల నిర్మాణం మెయిన్ రోడ్ లో సక్రమంగా లేక పోవడం వలన ప్రతి జంక్షన్ నీటి మడుగుగా మారడం నిత్యకృత్యం గా వుందన్నారు. కొత్తపేట మార్కెట్ టుటౌన్ సెంటర్ వద్ద ఆర్ అండ్ బి కల్వర్టుల పునః నిర్మాణం, రేచర్ల పేట రైల్వే డ్రైన్ కు అను సంధానం చేయక పోవడం వలన మురుగు జలాశయాలు కొలువవుతున్న దుస్థితిని కొనసాగిస్తున్నారన్నారు. అవసరం లేకుండా రోడ్లు ఎత్తుచేయడం వలన లోతట్టు వీధులు మురుగు జలాలతో, డ్రైన్ బురదతో దుర్గంధ భరితమవుతున్నాయన్నారు. రైల్వే డ్రైన్ చీడీల పోర నిర్వహణ పనులను ఆధునీకరించడం లేదన్నారు. ఆక్రమణలకు గురైన పిడబ్యాడి కాలు వ మార్గాన్ని పునరుద్దరణ చేయడం లేదన్నారు. . ముంపు నివారణకు కూటమి ప్రభుత్వం స్పందించాలని, ప్రత్యేక అధికారితో అఖిలపక్షం సమీక్షలు చేపట్టాలని పౌర సంఘం కన్వీనర్ సామాజికవేత్త దూసర్ల పూడి రమణరాజు డిమాండ్ చేశారు.

## పొలమూరు ఎన్టీఆర్ కాలనీలో వైభవంగా అమ్మవారు నిమజ్జనం కార్యక్రమం



నిజం చెప్తాం న్యూస్ అనపర్తి: తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం పొలమూరు గ్రామంలో ఎన్టీఆర్ కాలనీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద శ్రీదేవి నవరాత్రుల మహోత్సవం సందర్భంగా శ్రీ శారద దేవి అమ్మవారు నిమజ్జనం కార్యక్రమం లో తెలంగాణ బతుకమ్మ అమ్మవారి పాటలతో పొలమూరు కాలనీ మహిళలు అందరూ ఉత్సాహంగా డాన్సులు వేశారు. మరియు పిల్లలు వేషధారణలతో, మరియు తీన్మార్ డప్పులతో, యువకులు డాన్స్ వేసి శ్రీ శారదా దేవి అమ్మవారిని గ్రామ పురవీధుల్లో ఊరేగించి అంగరంగ వైభవంగా అమ్మవారి నిమర్జనం కార్యక్రమం చేశారు. మరియు దేవి సెంటర్, తూర్పు పేట, పలు గ్రామాల్లో అమ్మవారి నిమర్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ, శ్రీ శారదా దేవి ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, భవానీలు, సత్సంగ సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## మాస్టర్ కొప్పిశెట్టి లక్ష్మీనారాయణ, అరుణ దంపతులను చిరు సత్కారం



నిజం చెప్తాం న్యూస్ అనపర్తి:

శ్రీ దే వి న వ రా త్రు ల మహోత్సవం సందర్భంగా అనపర్తి మండలం కుతుకులూరు గ్రామం అన్నమ్మపేటలో వేంచేసియున్న శ్రీవిఘ్నేశ్వర, దేవిఆలయంలో మాస్టర్ కొప్పిశెట్టిలక్ష్మీనారాయణ, అరుణ దంపతులను ఆలయ కమిటీ సభ్యులు దుశ్శాలవాతో సత్కరించారు. గతమూడు సంవత్సరాలుగా కమిటీ వారికి మాస్టర్ దంపతులు శ్రీదేవిఅమ్మవారి సేవా కార్యక్రమం నిమిత్తం వారు చేసినటువంటి సేవ కార్యక్రమాలు సందర్భంగా మాస్టర్ దంపతులను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించి సత్కరించటం జరిగింది. ఈ సందర్భంగా మాస్టర్ దంపతులు శ్రీ విఘ్నేశ్వర, దేవిఆలయకమిటీకి తమ సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు.

## 100 కుటుంబాలు వైసిపి నుండి బిజెపి లో చేరిక



ఆదోని అక్టోబర్ 15 (నిజంచెబుతాం) పట్టణంలోని 22వ వార్డు లేబర్ కాలనీ మరియు గడ్డమీద వీధికి చెందిన 100కుటుంబాలు 35వ వార్డు అమరావతినగర్ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ ఆధ్వర్యంలో ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్ధసారథి సమక్షములో వైఎస్సార్ పార్టీని వీడి బారతీయ జనతా పార్టీ లో చేరడం జరిగింది.ఈ సందర్భంగా కౌన్సిలర్ లలితమ్మ మాట్లాడుతూ ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్ధన్న ఆదోని పట్టణ అభివృద్ధి కోసం రోజుకు 15గంటలు పనిచేస్తూ నిరంతరం ప్రజాసమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారని అందువల్ల ఆయన చేసే అభివృద్ధికి ఆకర్షితులై స్వచ్ఛందంగ భారతీయ జనతా పార్టీలోకి చేరుతున్నారని, నియోజకవర్గ అభివృద్ధి కోసం కలిసి వచ్చే ప్రతి ఒక్కరిని కలుపుకుని వెళు తూ బిజెపి పార్టీ అభివృద్ధికి నిరంతరం చేరికలు కొనసాగిస్తామని లలితమ్మ తెలిపారు.ఈ కార్యక్రమంలో యంకప్ప, నాగరాజు,నరసప్ప ,అయ్యప్ప,ఉరుకుందప్ప, నాగరాజు, ఉస్మాన్,ఉశేన్ బి, భారతి మొదలైన వారందరూ పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## పొన్నూరులో అభ్యసన వైకల్యం పై అవగాహన ర్యాలీ..



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి) 15- అక్టోబర్

గుంటూరు జిల్లా,పొన్నూరు పట్టణం లోని భవిత కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం అభ్యసన వైకల్యం పై అవగాహన ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో మండల విద్యాశాఖ అధికారులు ఎవీహెచ్ ప్రసాద్, శ్రీనివాసరెడ్డి పాల్గొని చిన్నారులు చదువులు వెనుకబాటుతనం,అభ్యసన వైకల్యం పై అవగాహన కల్పించారు. అభ్యసన వైకల్యం ని అధికమిద్దాం, చదవంటే భయపడవద్దు అని విద్యార్థులు నినాదాలు చేశారు. ఉపాధ్యాయులు బి విజయ కుమారి, ఫిజియోథెరపీ డాక్టర్ ప్రియదర్శిని పాల్గొన్నారు.

## మార్కెట్ జండా చెట్టు వద్ద గ్యార్మీపండుగ



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి) 15- అక్టోబర్

గుంటూరు జిల్లా,పొన్నూరు పట్టణంలో మార్కెట్ పక్కన వెలసిన పిరానే పీర్ గౌసే ఆజం దస్తగీర్ జండా చెట్టు (నిషాన్) గార్మి పండుగ సందర్భంగా 11 రోజులు పీరాన్ పీర్ గౌసే ఆజం దస్తగీర్ జీవిత చరిత్ర గురించి వివరించారు. గార్మి పండుగ రోజు జండా చెట్టు వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం 1500 మందికి అన్న ప్రసాదం అందించారు. జండా చెట్టు భక్తుడు సయ్యద్ జైనులద్దీన్ మాట్లాడుతూ కార్యక్రమానికి సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలుపుతూ బాబా దీవెనలు వారి కుటుంబాలకు తప్పక అందుతాయని ఆశించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రార్థనలు గావించారు.

## మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి అధ్యక్షతన ఈనెల 23న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు సత్కార సభ

నిజం న్యూస్ (అనపర్తి నియోజకవర్గం )అక్టోబర్ 16

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం అనపర్తి లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఇంద్ర వందిత్ (రాజా), తూర్పుగోదావరి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా నియమితులైన మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులుగా పునర్ నియమితులైన మాజీ మంత్రి కురసాల కన్నబాబు, కి అభినందనలు తెలియజేస్తూ అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సత్కార కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అనపర్తి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమాయత్త సమావేశంలో వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని ఈ నెల 23వ తేదీ బుధవారం ఉదయం 9 గంటలకు బలబద్రపురం ఎమ్మెస్సార్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ సమావేశానికి హాజరైన అనపర్తి బిక్కవోలు పెదపూడి రంగంపేట మండలాల పార్టీ కన్వీనర్లు, ఎంపీపీలు, జడ్పిటిసిలు, పార్టీ ముఖ్య నాయకులతో కార్యక్రమ నిర్వహణపై మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సూర్యనారాయణరెడ్డి చర్చించి సలహాలు సూచనలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడంలో పార్టీ శ్రేణులు అంతా భాగస్వాములు కావాలని డాక్టర్ సూర్యనారాయణరెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అధిక సంఖ్యలో నాలుగు మండలాల నాయకులు పాల్గొన్నారు.

## రీసర్వే పక్కాగా చేపట్టాలి



ఆకస్మిక తనిఖీలో జేసీ ఎస్.ఎస్.శోభిక

పార్వతీపురం, అక్టోబరు 15(నిజం చెపుతాం ప్రతినిధి) : జిల్లాలో రీసర్వే పక్కాగా చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక రెవిన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం సీతానగరం మండలం వి.బచ్చెంపేట గ్రామంలో రీ సర్వే కొరకు నిర్వహించిన గ్రామసభను ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. రెవిన్యూ అధికారులకు ఈ సందర్భంగా పలు సూచనలు, మార్గదర్శకాలు చేశారు. అనంతరం మాట్లాడుతూ రెవిన్యూ రికార్డుల ప్రకారం భూహక్కుదారి పేర్లు సరిపోయినది లేనిదీ సరిచూసుకోవాలని అన్నారు. భూయజమానులకు చెందిన సర్వే నెంబరులోని విస్తీర్ణం వివరాలు భూహక్కుదారులతో పాటు పక్క రైతులను అడిగి తెలుసుకోవాలని అన్నారు. రెవిన్యూ రికార్డులలో గాని, రైతుల పాసు పుస్తకాల్లో తప్పులు ఉన్నట్లయితే వాటిని సరిచేయాలని సూచించారు. అన్ని సక్రమంగా ఉన్నట్లు నిర్ధారణ అయిన పిదప వాటిని నిర్ధారించాలని జేసీ పేర్కొన్నారు. ఈ క్రమంలో పలువురు రైతులు అందజేసిన దరఖాస్తులను ఆమె స్వీకరించారు. ఈ పర్యటనలో మండల అధికారులు, రెవిన్యూ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలో సాధారణ పరిపాలన 1994,యాక్ట్ పై శిక్షణ తరగతులు

ఎంపీడీవో ఉమామహేశ్వర ఆధ్వర్యంలో

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా (అక్టోబర్ 15)( జీకే విధి

మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ వార్డు మెంబర్లకు పంచాయతీ రాజ్ 1994 యాక్టు ప్రకారం శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది ప్రతి గ్రామపంచాయతీ నుంచి ఇద్దరు వార్డు మెంబర్లకి ఒక ఉప సర్పంచ్ కు గ్రామపంచాయతీలో సాధారణ పరిపాలన 1994 పంచాయతీరాజ్ యాక్ట్ మీద అన్ని అంశాల మీద శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఈవోపీఆర్డి పాపారావు, రీంతాడా డి డి ఓ అరుణ్ కుమారు , ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

## 23న వైసీపీ నేతలకు సత్కార సభ-అనపర్తి మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి.



తూర్పుగోదావరి జిల్లా (అనపర్తి )అక్టోబర్ 15..నిజం చెపుతాం న్యూస్..

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఇంద్ర వందిత్ (రాజా) కి తూర్పుగోదావరి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా నియమితులైన మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ కి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులుగా పునర్ నియమితులైన మాజీ మంత్రి కురసాల కన్నబాబుకి వైసీపీ నేత అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డ్ అభినందనలు తెలియజేసారు. వీరికి అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున సత్కార కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ.. ఈ కార్యక్రమాన్ని ఈ నెల 23వ తేదీ బుధవారం ఉదయం 9 గంటలకు బలబద్రపురం ఎమ్మెస్సార్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ విషయంపై అనపర్తి, బిక్కవోలు, పెదపూడి రంగంపేట మండలాల పార్టీ కన్వీనర్లు, ఎంపీపీలు, జడ్పిటిసిలు, పార్టీ ముఖ్య నాయకులతో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సూర్యనారాయణరెడ్డి చర్చించారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం: ఎమ్మెల్యే ధూళిపాళ్ల.



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి) 15- అక్టోబర్

గుంటూరు జిల్లా, చేబ్రోలు మండలంలోని శుద్ధపల్లి,వేజెండ్ల, శలపాడు పలు గ్రామాలలో మంగళవారం పల్లె పండుగ కార్యక్రమంలో ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తో పాటు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, సబ్ కలెక్టర్ సంజనాసింహ పాల్గొన్నారు. ఆయా గ్రామాలలో రూ 44 లక్షల తో సిసి రోడ్ల నిర్మాణానికి వారు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పల్లె పండుగ ప్రాధాన్యతను కలెక్టర్ నాగలక్ష్మి వివరించారు. కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త వడ్రాణం మార్కండేయ బాబు, డ్వామా పిడి శంకర్ ,చేబ్రోలు మండలం పార్టీ అధ్యక్షుడు మైలా వెంకటరామరాజు, మండల జనసేన అధ్యక్షుడు చందు శ్రీరాములు కూటమి శ్రేణులు, అధికారులు పాల్గొన్నారు.

## కలాంకి ఘనంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే నల్లమిల్లి



తూర్పుగోదావరి జిల్లా (అనపర్తి)అక్టోబర్ 15..నిజం చెపుతాం న్యూస్..

మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలా జయంతి సందర్భంగా, ఆయన చిత్రపటానికి అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..దేశానికి కలాం చేసిన సేవలు చిరస్మరణీయం అని కొనియాడారు. కూటమి నాయకులు పాల్గొన్నారు

## రైతులకు అపరాలు పంపిణీ చేయాలని ఆదివాసీ జేఏసీ నాయకులు వినతిపత్రం



నిజం న్యూస్ బ్యూరో (కాకినాడ జిల్లా)అక్టోబర్ 15: రైతులకు అపరాల విత్తనాలు పంపిణీ చేయాలని వినతి పత్రాన్ని ఆదివాసి జెఏసి నాయకులు మంగళవారం వ్యవసాయ శాఖ అధికారికి అందచేశారు. దాళ్వా పంటకు అపరాలైన మినుములు, పెసర్లు మంజూరు చేయాలని దేవీ పట్నం మండల వ్యవసాయ శాఖ అధికారిణి ప్రశాంతికి రైతుల సమక్షంలో వినతిపత్రం ఇచ్చామని ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం దేవీపట్నం మండలం శరభవరంలో రైతుమిత్ర కార్యాలయంలో మండల వ్యవసాయ శాఖ అధికారిణి ప్రశాంతికి దాళ్వా పంటకు అపరాలైన మినుములు, పెసర్లు సుమారు రెండు వేల ఐదు వందల ఎకరాలకు నూతనంగా మంజూరు చేయాలని వారు వినతి పత్రం ఇచ్చారు. ఈ విషయం పై మండల వ్యవసాయ శాఖ అధికారిణి ప్రశాంతి ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకు వెళతానని హామీ ఇచ్చారన్నారు. పొలం పిలుస్తుతుంది కార్యక్రమం ద్వారా వ్యవసాయ శాఖ అధికారిణి ప్రశాంతి రైతులకు వరిపంట దిగుబడి అధికంగా రావాలంటే సేంద్రియ ఎరువులు వాడలని తెలిపారన్నారు. వరిలో పచ్చ పురుగు, సుడి దోమ నివారణకు సేంద్రియ మందులు వాడాలన్నారు.. తొంబై శాతం సబ్సిడీ ద్వారా ఆదివాసీ గిరిజన రైతులకు వి.బి.ఎన్.8 రకం మినుములు పంపిణీ చేశామన్నారు. గతంలో వరిపంట నిమిత్తం ఈ క్రాప్ చేయించుకున్న రైతులకు మినుములు ఇవ్వటం లేదన్నారు. ఎవరైతే రైతులు ఈ క్రాప్ చేయిచుకోకుండ మెరక వ్యవసాయంలో మినుములు, పెసర్లు జల్లాలి అనుకుంటున్నారో ఆ రైతు నుండి భూమి 1బి, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ ఫోన్ నెంబర్ తీసుకొని ఒక నాలుగు కేజీల ప్యాకెట్ కు 56 రూపాయలు చెల్లించాలన్నారు.

## కార్యదర్శుల బదిలీల్లో చక్రం తిప్పుతున్నారు

### -జిల్లా పంచాయతీ కార్యాలయం సిబ్బందిపై ఆరోపణలు




ఏలూరు అక్టోబర్ 15 ( నిజం పత్రిక ప్రతినిధి): ప్రభుత్వాలు మారుతుంటాయి.. జిల్లా అధికారులు వస్తుంటారు..పోతుంటారు... అయినా వారు మాత్రం జిల్లా పంచాయితీ కార్యాలయంలోనే కొనసాగుతుంటారు. వారి చిరునామా మాత్రం జిల్లా పంచాయతీ కార్యాలయమే. జిల్లా పంచాయతీ కార్యాలయంలో తిష్ట వేసిన ఇద్దరు సిబ్బంది జిల్లాలోని పంచాయతీ కార్యదర్శుల బదిలీలలో చక్రం తిప్పుతున్నారనే ఆరోపణలు వెలువడ్డాయి. ఇక కార్యదర్శుల బదిలీ అంటారా, పేరుకే. మండలాల్లోని మూడేళ్లు దాటి పనిచేసిన కార్యదర్శులను ఆ ఇద్దరు సిబ్బంది పక్క పంచాయితీకి బదిలీ చేయించి,ఆ పంచాయతీలో కొద్దికాలం పని చేసిన తరువాత, ఆ కార్యదర్శి కోరుకున్న పంచాయతీకే బదిలీ చేయించడంలో వారు సఫలీకృతం అవుతున్నారు. ఏళ్లుగా జిల్లా పంచాయతీ కార్యాలయంలో తిష్ట వేసి,క్షేత్రస్థాయిలో పావులు కదుపుతున్నారు. ఆ ఇద్దరు ఉద్యోగులు ఇటీవల జరిగిన బదిలీల్లో వారి చక్రం తిప్పుతూ నచ్చినవారికి పోస్టింగులు ఇప్పించుకున్నారు. అందుకు బాగానే గిట్టుబాటు అయిందని ఉద్యోగుల్లో చర్చ నడుస్తోంది. ఏలూరు జిల్లాలోని ఏలూరు మండలం మాదేపల్లి, జాలిపూడి,పెదపాడు, ద్వారకాతిరుమల, లింగపాలెం,చింతలపూడి,కైకలూరు,ఆకివీడు మండలాల్లోని పలు గ్రామపంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్న కార్యదర్శుల బదిలీలు, ఇన్చార్జి బాధ్యతలు అప్పగించిన తీరు ఇందుకు అర్థం పడుతోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గత ప్రభుత్వ హయాంలో వైసీపీ నేతలతో అంట కాగిన పంచాయతీ కార్యదర్శులపై వచ్చిన ఆరోపణలు ఎదుర్కొంటున్న కార్యదర్శులపై దర్యాప్తు నివేదికలు అందకుండానే వారిని బదిలీ జరిగిన చోటుకు రిలీవ్ చేయడానికి కొందరు శాసనసభ్యులు విముఖంగా ఉన్నట్లు సమాచారం. దీంతో ఆరోపణలు ఎదుర్కొంటున్న కార్యదర్శుల పరిస్థితి, ముందు నుయ్యి,వెనుక గొయ్యి అనే చందంగా కనిపిస్తోంది.

ఏలూరు జిల్లాలోని ఓ పంచాయతీ కార్యదర్శి త్వరలో ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఆయన బదిలీ కోసం దరఖాస్తు చేసుకోలేదు. మరో వ్యక్తి ఆ స్థానంలోకి వెళ్లాలని దరఖాస్తు చేసుకోవడంతో అతనికి స్థానచలనం చేస్తూ ఉత్తర్వులు ఇప్పించారు. జిల్లా పంచాయతీ కార్యాలయంలో ఆ ఇద్దరు ఉద్యోగులు ఏళ్లుగా ఇక్కడే విధులు నిర్వహిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శుల పదోన్నతుల వ్యవహారంతో పాటు, కీలక పంచాయతీల్లో ఇద్దరు ఉద్యోగులు జిల్లా కేంద్రం నుంచి చక్రం తిప్పుతూ వారు అనుకున్న పనులు చక్కబెట్టుకుంటున్నారు.

## సంపర హైస్కూల్ లో ఆకట్టుకున్న "కలాం జీ సలాం "కార్యక్రమం




ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (పెదపూడి)అక్టోబర్ 15..నిజం చెపుతాం న్యూస్..

పెదపూడి మండలం సంపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో" కలాం జీ సలాం" పేరుతో మిస్సైల్ మేన్ ఆఫ్ ఇండియా,మాజీ రాష్ట్రపతి, అబ్దుల్ కలాం జయంతి ఉత్సవాలు స్ఫూర్తిదాయకంగా జరిగాయి. మాథ్స్ టీచర్ వడ్డి వెంకటేశ్వర్లు సూచన మేరకు విద్యార్థులు అబ్దుల్ కలాం జీవిత చరిత్ర అధ్యయనం చేసి, వారిని కలాం జీవితంలో ఆకట్టుకున్న అంశాలపై ప్రత్యేకంగా పుస్తక రచన చేయడం విశేషం. ఆయా అంశాలపై ఉపన్యాసాలు కూడా ఇవ్వడం కోసమెరుపు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయిని శ్రీమతి విజయలక్ష్మి మాట్లాడుతూ.. అబ్దుల్ కలాం జీవితం విద్యార్థులకు ఆదర్శప్రాయం అని పేర్కొన్నారు. కార్యక్రమ రూపకర్త,గణిత ఉపాధ్యాయుడు వడ్డి వేంకటేశ్వర్లు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకత ఇటువంటి ప్రాజెక్టుల ద్వారా వెలికి తీయవచ్చు అని పేర్కొన్నారు. ఉపాధ్యాయులందరూ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. విజేతలకు బహుమతులు అందజేస్తామని ప్రకటించారు.

## అక్టోబర్ 20వ తేదీ వరకు పల్లెపండగ వారోత్సవాలు-మంత్రి దుర్గేష్

తూర్పుగోదావరి జిల్లా (నిడదవోలు)అక్టోబర్ 15..నిజం చెపుతాం న్యూస్..

పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాల కార్యక్రమం భాగంగా రెండో రోజు మంగళవారం నిడదవోలు రూరల్ మండలంలో పలు రోడ్లకు శంకుస్థాపన చేసినట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఇందులో భాగంగా మంగళవారం నిడదవోలు రూరల్ మండలం విజ్జేస్వరం గ్రామంలో రు. 15.15 లక్షలతో 4 పనులకు సంబంధించి 326 మీటర్ల రహదారుల అభివృద్ధి చేయడం జరుగిందని మంత్రి అన్నారు. గోపవరం గ్రామంలో 25 లక్షల 24 వేల రూపాయల తో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అదనపు తరగతి గదులను మంత్రి కందుల దుర్గే ష్ ప్రారంభించారు. అనంతరం కలవచర్ల గ్రామంలో రు.17.10 లక్షలతో 3 పనులకు సంబం ధించి283 మీటర్ల రహదారుల అభివృద్ధి, జీడిగుంట గ్రామం లో రు. 13.50 లక్షలతో 3 పనులకు సంబంధించి283 మీటర్ల రహదారుల అభివృ ద్ధి,కోరుపల్లి గ్రామంలో రు. 13.62 లక్షలతో 3 పనులకు సంబంధించి128 మీటర్ల రహ దారుల అభివృద్ధి, పెండ్యాల గ్రామంలో రు. 16.44 లక్షల తో 2 పనులకు సంబంధించి 274 మీటర్ల రహదారుల అభివృద్ధి,మునిపల్లి గ్రామంలో రు. 18.44 లక్షలతో 3 పనులకు సంబంధించి272 మీటర్ల రహదారుల అభివృద్ధి, వెలివేన్ను గ్రామంలో రు. 39 లక్షలతో 5 పనులకు సంబంధించి 769 మీటర్ల రహదారుల అభివృద్ధి, సెట్టిపేట గ్రామంలో రు. 15.05 లక్షలతో 4 పనులకు సంబంధించి275 మీటర్ల రహదారుల అభివృద్ధి,తాళ్లపాలేం గ్రామంలో రు. 15 లక్షలతో 3 పనులకు సంబంధించి263 మీటర్ల రహదారుల అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి కందుల దుర్గేష్ శంకుస్థాపన చేశారు.

# ఘనంగా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి



గూడూరు ప్రతినిధి అక్టోబర్ 15 నిజం చెబుతాం గూడూరు మండల కేంద్రంలో ఆరోగ్యమే మహాభాగ్యం అని నినాదంతో స్థాపితమైనటువంటి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు మహమ్మద్ ఖాసిం అధ్యక్షులు భూక్య బాలునాయక్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం ఆశయ సాధన కోసం మన వంతు మనం ఎంతో కొంత పాత్ర పోషించవలసి ఉంటుందని అబ్దుల్ కలాం అడుగుజాడల్లో నడుచుకుంటూ మన ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ మండల కేంద్రంలో ఉన్న ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడానికి మన వంతు మన పాత్ర పోషించాలని అన్నారు. ఉపాధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్ ప్రధాన కార్యదర్శి పెనుక ప్రభాకర్ ట్రెజరర్ బత్తుల శ్రీనివాస్ సీనియర్ పాత్రికేయులు సత్యనారాయణ సీనియర్ వాకర్స్ స్వామి మరియు ప్రచార కార్యదర్శి వాంకుడోత్ గోపీనాథ్ మాట్లాడుతూ పేపర్ బాయ్ నుండి ప్రపంచానికి భారత దేశ పేరును వ్యాపింపచేసిన మిస్సైల్ మ్యాన్ మాజీ రాష్ట్రపతి టీచర్ భారత్ రత్న అవార్డు గ్రహీత పేరు మన వాకర్స్ అసోసియేషన్ పేరు పెట్టుకోవడం ఎంతో గర్వంగా ఉందని ప్రతిరోజు ఇంత గొప్ప వ్యక్తిని మనం తలుచుకుంటూ మన ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నామని ఇతని ఆదర్శంగా తీసుకొని మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని అంటూ జయంతిని ఘనంగా నిర్వహించారు..వాకర్స్ అందరూ కలిసి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేసి అబ్దుల్ కలాం గారిని స్మరించుకున్నారుఈ కార్యక్రమంలో ముయ్యబోయిన వెంకన్న నూనావత్ వీరన్న వాంకుడోత్ కొమ్మాలు , బాబు రవి మహేష్ భూపతి శ్రీను ,బట్టు సారయ్య, లక్ష్మయ్య మల్లేష్ వెంకన్న అందరూ వాకర్స్ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఔత్సాహిక నిరుద్యోగ యువకులకు సువర్ణావకాశం

**- సీసీటీవీ ఇన్స్టాలైజేషన్ , సాఫ్ట్ స్కిల్స్, బేసిక్ కంప్యూటర్ పై మూడు నెలల ఉచిత శిక్షణతో పాటుగా ఉపాధి అవకాశాలు**

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



సిరిసిల్ల, అక్టోబర్ 15(నిజం చెపుతాం)జిల్లాలో ఔత్సాహిక నిరుద్యోగ యువకులకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత భోజనం, వసతితో మూడు నెలల పాటుగా సీసీటీవీ ఇన్స్టాలైజేషన్ , సాఫ్ట్ స్కిల్స్, బేసిక్ కంప్యూటర్ పై ఉచిత శిక్షణ ఇచ్చి నైపుణ్యాలు పెంపొందించి హైదరాబాద్, కరీంనగర్, వరంగల్ వంటి నగరాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ గారు మంగళవారం రోజున ఒక ప్రకటన జారీ చేశారు.ఔత్సాహిక నిరుద్యోగ యువకులకు పదవ తరగతి సర్టిఫికేట్ తో సంబంధిత పోలీస్ స్టేషన్లో అక్టోబర్ 15 నుండి 18వ తేదీ వరకు పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు.నిరుద్యోగ యువత ఈట్టి సువర్ణావకాశన్నీ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# బాధిత కుటుంబాన్ని పరమర్శించి బియ్యం వితరణ



ఎల్లారెడ్డిపేట, అక్టోబర్,15, (నిజం చెపుతాం) ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామంలో గత మూడు రోజుల క్రితం అనారోగ్యం మరణించిన పెరుమాండ్ల మల్లేశం. భార్య లక్ష్మి కుటుంబాన్ని పరామర్శించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులుఈ సందర్భంగా మల్లేశం భార్య లక్ష్మీ ఇద్దరు పిల్లలకు ఒక క్వింటల్ బియ్యం, రెండు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. కుటుంబాన్ని అన్ని విధాలుగా ప్రభుత్వం తరఫున ఆదుకుంటాము అని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నరసయ్య, మాజీ జెడ్పిటిసి ఏలూరు రాజయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ గౌస్, బుప్పాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు అన్నవేణి రవి, బండారి బండారి, బాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పొన్నం బాలకిషన్, కదిరే శ్రీనివాసు, మండల సేవాదళ్ అధ్యక్షుడు చెట్కూరి బాలయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు అందే సతీష్ డైరెక్టర్లు మండే శ్రీనివాస్ బాలయ్య, గణపతి నాయక్, ధర్మారం సతీష్, ధర్మారం రవి, బదిపడేగే మాధవరెడ్డి, ఉల్లి ఎల్లం, పెరుమాండ్ల సతీష్, మొగుళ్ల మధు, పాత పల్లి మనోజ్, ఉల్లి అంజయ్య, నిమ్మల భూమయ్య, చెట్కూరి రాజు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ





తంగళ్లపల్లి, అక్టోబర్ 15, (నిజం చెపుతాం) తంగళ్లపల్లి మండలం చిన్నలింగాపూర్ లో గ్రామ శాఖ అధ్యక్షుడు గుర్రం రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన రేగుల జ్యోతి రూ.27.000, చెప్యల లత 21000, ఎస్. రమ్య 5500, రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదరులకు అందజేసిన స్థానిక నాయకులు, నిరుపేదల కుటుంబాల వైద్యానికి ముఖ్య మంత్రి సహాయ నిధి ఎంత గానో అండగా ఉంటుందని పేర్కొన్న నాయకులు, తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కెకె మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జే టోనీ, మాజీ ఎంపీటీసీ బైరినేని రాముకి కృతజ్ఞతలు తెలిపిన రేగుల జ్యోతి, చేప్యాల లత, రమ్య, కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ డైరెక్టర్ నారాయణ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీరాముల వెంకటేష్, రేగుల ఎల్లయ్య, బోలవేణి అనిల్, మరిపల్లి మల్లికార్జున్, గుర్రం రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పనులకు, స్థానిక అవసరాలకు ఇసుకను అనుమతించాలని తాసిల్దార్ జయంత్ కు వినతి




తంగళ్లపల్లి, అక్టోబర్ 15, (నిజం చెపుతాం) తంగళ్ళపల్లి మండలంలో ప్రభుత్వ పనులకు, స్థానిక అవసరాలకు ఇసుక కొరత ఉండడం వల్ల పనులన్నీ ఆగిపోయి ఇబ్బందికరంగా ఉందని ఇసుకను అనుమతించాలని మండల తాసిల్దార్ జయంత్ కు వినతి పత్రం అందజేసి కోరిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ టొని, మండల కాంగ్రెస్ నేతలు. వినతి పత్రం అందించిన వారిలో మాజీ ఎంపీటీసీ బైరినేని రాము, పెద్దూరి తిరుపతి, ఏఎంసి డైరెక్టర్ పొన్నం పర్శరములు, ఆసని లక్ష్మిరెడ్డి లు ఉన్నారు.

# బాధిత కుటుంబానికి భరోసా

**- ఎమ్మెల్యే మేఘా రెడ్డి**



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో 15 (నిజం చెపుతాం)ఈనెల 11వ తేదీ శుక్రవారం రోజు సాయంత్రం బండరావిపాకుల గ్రామానికి చెందిన బక్కయ్య, నాగమ్మ దంపతులు కరెంట్ షాక్ గురై మృతి చెందిన విషయం విధితమే,కాగా మంగళవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రమాదా వివరాలను అడిగి తెలుసుకున్నారు.కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉండే దంపతులిద్దరూ మృతి చెందడంతో కుటుంబం ఆదేరువు కోల్పోయిందని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.అందుకు స్పందించిన ఎమ్మెల్యే కుటుంబానికి ప్రభుత్వ పరమైన సహాయ,సహకారాలతో పాటు తాను ఎల్లవేళలా అండగా ఉంటానని ప్రభుత్వ పథకాల లబ్ధిలో కుటుంబానికి మొదటి ప్రాధాన్యత ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం అదే గ్రామానికి చెందిన పోశయ్య అనారోగ్యంతో మృతి తెలుసుకున్న ఎమ్మెల్యే వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని,తెలియజేశారు.కార్యక్రమంలో ఉమ్మడి మండలాల ఇంచార్జ్ సత్యశిల రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పర్వతాలు రెవల్లి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు బాదేపల్లి సురేష్ గౌడ్ బాల్ రెడ్డి బాలస్వామి మాజి సర్పంచ్ సుబ్బా రెడ్డి మిద్దె రాములు తిరుపతయ్య జూపల్లి శేఖర్ వేణు శ్రీశైలం జూపల్లి భాస్కర్ ఆవుల పవన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 15 (నిజం చెపుతాం) వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ1992 నుండి 1999 వరకు కలాం భారతదేశ రక్షణ మంత్రికి శాస్త్రీయ సలహాదారుగా ఉన్నారు మరియు తరువాత అతను క్యాబినెట్ మంత్రి హొదాతో ప్రభుత్వానికి ప్రధాన శాస్త్రీయ సలహాదారుగా (1999-2001) పనిచేశాడు.ఈ కాలంలో అతను భారతదేశానికి అణు సామర్థ్యాలను అందించడం ద్వారా క్షిపణి వ్యవస్థల యొక్క ప్రభుత్వ ఆయుధీకరణలో కీలక పాత్ర పోషించాడు. 1998లో రాజస్థాన్ రాష్ట్రంలోని పోఖ్రాన్ పట్టణంలోని టెస్ట్ రేంజ్‌లో ఐదు బాంబులు పేల్చిన పోఖ్రాన్-%××% సిరీస్ అణు పరీక్షల ముఖ్య సమన్వయకర్తలలో ఒకరు . దేశం యొక్క అణ్వాయుధ పరీక్షలలో అతని ప్రముఖ పాత్ర భారతదేశాన్ని అణుశక్తిగా పటిష్టం చేసింది మరియు కలాంను జాతీయ హీరోగా నిలబెట్టింది, అయినప్పటికీ పరీక్షలు అంతర్జాతీయ సమాజంలో చాలా ఆందోళన కలిగించాయి . 1998లో కలాం దేశవ్యాప్త ప్రణాళికను ప్రవేశపెట్టారుటెక్నాలజీ విజన్ 2020, భారతదేశాన్ని తక్కువ-అభివృద్ధి చెందిన సమాజం నుండి 20 సంవత్సరాలలో అభివృద్ధి చెందిన సమాజంగా మార్చడానికి ఒక రోడ్ మ్యాప్ అని ఆయన అభివర్ణించారు. ఇతర చర్యలతో పాటు, వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం, ఆర్థిక వృద్ధికి వాహనంగా సాంకేతికతను నొక్కి చెప్పడం మరియు ఆరోగ్య సంరక్షణ మరియు విద్యను విస్తృతం చేయడం కోసం ప్రణాళిక పిలుపునిచ్చింది ఆ మహనీయునికి ఇవే మా ఘన నివాళులుఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ తైలం శంకర్ ప్రసాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ మరియు వైస్ చైర్మన్ పాకనటి కృష్ణయ్య వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ గారు వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్తల కాకుల సతీష్ గారు మున్సిపల్ కౌన్సిలర్స్ బి వెంకటేశ్వర్లు చీర్ల సత్యం సాగర్ లక్ష్మీ రవి యాదవ్ సుమిత్ర యాదగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్పేట్ ఇంచార్జ్ సత్య శీలా రెడ్డి మాజీ ఎస్ఎస్ఎల్ జిల్లా అధ్యక్షుడు గంధం రాజశేఖర్ రామ్ రెడ్డి వనపర్తి మండల అధ్యక్షులు రవి ఉమ్మల్ల రాములు టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ తిరుపతయ్య యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ అమ్మటి రమేష్ చుక్క రాజు ఏఆర్ గౌడ్ ఇర్ఫాన్ చీర్ల అంజి అస్లాం జాంగిర్ భాష ఆరిఫ్ విశ్వం బాబు గంధం భాను ఈరపోగు అంజి ఉదయ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీలో చేరిన తాడిపర్తి బీఆర్ఎస్ యువ నాయకులు





ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 15 (నిజం చెపుతాం) గోపాల్ పేట్ మండలం తాడిపర్తి గ్రామానికి చెందిన 35 మంది యువకులు వంశీకృష్ణ ఆధ్వర్యంలో లోకారెడ్డి,చంద్రయ్య గార్ల సమక్షంలో మంగళవారం బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు.వీరికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కాంగ్రెస్ పార్టీ ఖండాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో యువతకు ఎక్కడ న్యాయం జరగలేదని యువకులు హమాలీ పని చేసుకుని జీవించాల్సిన కర్మ పట్టిందని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యువకులకు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనలో ఉద్యోగాల కల్పనకు పెద్దపీట వేస్తుందని దాంతో పార్టీ పథకాలకు ఆకర్షితులమై నేడు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్క యువకుడు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పూర్తిస్థాయిలో పనిచేయాలని ప్రతి ఒక్కరిని తాను గుండెల్లో పెట్టి చూసుకుంటానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్య శీలా రెడ్డి, కడమంచి సాయికుమార్, రాజేందర్ చారి, హసన్, రామచంద్రయ్య, నవీన్, వెంకటేష్, శివ, దేవరాజ్, కురుమూర్తి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి సభ్యత్వ నమోదు చేయిస్తున్న నరేందర్ రావు



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 15 (నిజం చెపుతాం) ఈరోజు ఘనపూర్ మండల కేంద్రంలో బిజెపి సభ్యత్వ నమోదు చేయిస్తున్న వనపర్తి జిల్లా సభ్యత్వ ఇంచార్జ్ నరేందర్ రావు మరియు బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ ఈ సందర్భంగా వా గోరు మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో బిజెపి సభ్యత్వానికి అపూర్వ స్పందన ఉందని వారు అన్నారు అదేవిధంగా గ్రామీణ ప్రాంతంలో రైతులు మహిళలు యువకులు స్వచ్ఛందంగా నరేంద్ర మోడీ అభివృద్ధి చూసి మేము బిజెపిలో సభ్యత్వం తీసుకుంటున్నామని ఈ దేశానికి నరేంద్ర మోడీ ఎంతో అవసరమని అవినీతి లేని పరిపాలన కొనసాగుతుందని ప్రపంచ దేశాల్లోనే భారతదేశాన్ని మూడో ఆర్థిక అతి పెద్ద దేశంగా నిలుపుతాడని రైతులకు 2000 రూపాయలు కిసాన్ సమ్మన్ యోజన కింద ఇవ్వడం జరిగింది కేంద్ర ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయని తెలియజేశారు జిల్లాలో పెద్ద ఎత్తున సభ్యత్వం జరుగుతుందని తెలియజేశారు భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానం గెలవడం ఖాయమని ప్రజలు కాంగ్రెస్ పార్టీ నమ్మే పరిస్థితిలో లేరని ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని కులాల మధ్య చిచ్చులు పెడుతున్నారని ప్రజలు అన్ని గ్రహిస్తున్నారని కాబట్టి తప్పకుండా రాబోయే రోజులు బిజెపికి అధికారం ఇస్తారని ఆశాభవాన్ని వ్యక్తం చేశారు ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షుడు రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి,రాకాసి అరవింద్ రెడ్డి,గోపాల్పేట మాజీ మండల అధ్యక్షులు ఘనపూర్ మండల ప్రధాన కార్యదర్శి సత్యం గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# జిల్లా లీగల్ సెల్ ఆధ్వర్యంలో ఏజీపీకి సన్మానం



వేములవాడ,అక్టోబర్ 15,(నిజం చెపుతాం) వేములవాడ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఎజిపిగా నియమితులైన పుప్పాల భానుకృష్ణను మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా లీగల్ సెల్ ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ హాల్లో న్యాయవాదులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు ఇరుకుల్ల అశ్విన్, కో కన్వీనర్ జెట్టి శేఖర్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్, న్యాయవాదులు విద్యాసాగర్ రావు, పిట్టల మనోహర్, పొత్తూరి అనిల్ కుమార్, పురుషోత్తం, కమటం అంజయ్య, గుండా రవి, రాజూరి రమేష్, రేగుల రాజ్ కుమార్, బొజ్జ నరేష్, కనికరపు శ్రీనివాస్, గుడిపెల్లి మహేష్ మహిళ న్యాయవాది పావని ఉన్నారు.

# బాధిత మహిళలకు భరోసాగా నిలిచిన ప్రభుత్వ విప్ ఆది

**- తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీ గ్రామంలోని 8 మహిళా సంఘాలకు చెందిన 22 మంది బాధిత మహిళలులి**



తంగళ్లపల్లి, అక్టోబర్ 15, (నిజం చెపుతాంరాజన్న సిరిసిల్ల జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ గడ్డం మధుకర్ చోటు ఆధ్వర్యంలో వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాసును, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ను కలిసిన బాధిత మహిళలు మహిళా గ్రూప్ సిఎ కళ్యాణి మొత్తం 22 మందిని నమ్మించి గ్రూప్ లోనూ డబ్బులు 15 లక్షల 77వేల 500 రూపాయలతో పరారయిందని పేర్కొన్న మహిళలు, సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని తెలిపిన మహిళలు, బ్యాంకు అధికారులు, లోను ఎలాగైనా మీరే కట్టాలని, వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆది కి వివరించిన బాధిత మహిళలులి వారికి జరిగిన అన్యాయాన్ని ఆదికి వివరించి ఆదుకోవాలని వేడుకున్న మహిళలు, మహిళల బాధను చూసిన వెంటనే స్పందించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్. సంబంధిత బ్యాంకు అధికారులకు ఫోన్ చేసి పరారీలో ఉన్న మహిళా దొరికే వరకు బాధిత మహిళను ఇబ్బందులకు గురు చేయవద్దని తెలిపిన ఆది శ్రీనివాస్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి జిల్లా కలెక్టర్ తో పాటు వారికి సహకరించిన రాజన్న సిరిసిల్ల జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ గడ్డం మధుకర్ (చోటు)కు కృతజ్ఞతలు తెలిపిన బాధిత మహిళలు.

# మంత్రి కొండ సురేఖను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ధర్మకర్త దురిశేటి అరుణ్ తేజ చారి



వేములవాడ,అక్టోబర్ 15,(నిజం చెపుతాం) ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని, తన మనువడి పుట్టు వెంట్రుకల మహోత్సవానికి దర్శించుకోవడానికి వచ్చినటువంటి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖను, శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్త దురిశేటి అరుణ్ తేజ చారి శాలువా కప్పి మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. వీరి వెంట ఆలయ అధికారులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగుల రాము గౌడ్,అంబటి చందు, నేరెళ్ల శ్రీధర్ గౌడ్, ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

# దాతల సహకారంతో 1269 రోజులుగా భక్తులకు, పేదలకు అన్నదానం




**- మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**

వేములవాడ,అక్టోబర్ 15,(నిజం చెపుతాం)దాతల సహకారంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో 1269 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజున రాజన్న ఆలయం వద్ద 150 మంది భక్తులకు అన్నార్తులకు పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా బుడెంగారి రాములు మనుమలు మనుమరాళ్లు, కరీంనగర్ వాస్తవ్యులు శ్యామల హోమియో క్లినిక్ రావికంటి శ్యామల, డాక్టర్. రావికంటి మురళి శాంత కుమారి దంపతులు, డాక్టర్ రావికంటి చంద్రలేఖ, రావికంటి చంద్రహాస శాశ్వతఅన్నదాతలుగా జువ్వాడి స్నేహాలత వెంకటేశ్వరరావు దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కుమారులు కోడళ్లు రామడుగు ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, రామడుగు శిరీష సాయిచంద్ర దంపతులు, రామడుగు శర్వాణి రవిచంద్ర దంపతులు ఉన్నారని, అన్నదానానికి శాశ్వత సభ్యత్వం పొందాలి అనుకునే దాతలు ట్రస్టు సభ్యులను గాని, ట్రస్టు ఫోన్ నం.92469 39388 నంబరు ద్వారా సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మహేష్ కోరారు.అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, మధు రఘునందన్, చల్లా సత్తయ్య, పొలాస రాజేందర్, పసుల శ్రీనివాస్, నక్క వేణు, మధు కవిత, పిట్టల రాజు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలకు గుర్రై,మానసిక ఆవేదనతో...ఉరి వేసుకున్న మహిళ



రామగుండం అక్టోబర్ 15 ( నిజం చెపుతాం) గోదావరిఖని విట్టల్ నగర్ కు చెందిన తిప్పని రాజేశ్వరి,వైఫ్ ఆఫ్ మల్లయ్య,55 సంవత్సరాలు గృహిణి గౌడ్,ఆర్/ఓ,విట్టల్ నగర్ గోదావరిఖని.ఆమెకు ఇద్దరు కుమారులు మరియు ఇద్దరు కూతుర్ల సంతానం కలదు. మృతురాలి తో పెద్ద కొడుకు,కుమార్ మరియు కూతురు బిడ్డ కలిసి ఉంటారు.మృతురాలి పెద్ద కొడుకు కుమార్ కు గత 4 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. భార్యాభర్తల గొడవలు జరిగి,గత ఆరు నెలల క్రితం,ఇంటి నుండి కోడలు వెళ్లిపోయినది. అప్పటినుండి పెద్ద కొడుకు, కుమార్ ఎలాంటి పని చేయకుండా..అతిగా మద్యం తాగుతూ,ఇంట్లోనే ఉంటున్నాడు.మృతురాలు ఎన్నిసార్లు పనికి వెళ్ళమని చెప్పిన,పనికి వెళ్లకుండా తాగుతూ..ఇంట్లోనే ఉంటున్నాడు.తేది 14.10.2024 రోజున ఉదయం 9 గంటలకు పనికి వెళ్ళమని చెప్పగా పనికి వెళ్లకుండా తాగి వచ్చి ఇంట్లోనే పడుకున్నాడు. మృతురాలు కొడుకు కు ఎన్నిసార్లు చెప్పినా..పనికి వెళ్తలేడు అని,మరియు కోడలు ఇంట్లో నుండి వెళ్లిపోయిందని, కొడుకు బాగా మధ్యాన్ని కి అలవాటు పడి తాగుతున్నాడని, ఎన్నిసార్లు చెప్పినా వింటలేదని మనస్థాపం చెంది,తేది.14.10.2024 రోజున ఉదయం 10.00 గంటలకు వంట గదిలోని రేకుల పైపు గల సీలింగ్ ఫ్యాన్ కు చీరతో ఉరి వేసుకుని వేలాడుతూ.. ఉండగా,మనవరాలు చూసి కేకలు వేయగా పెద్ద కుమారుడు కుమార్, చూడగా మరియు ఇంటి చుట్టుపక్కల వారు వచ్చి చూడగా ఉరి నుండి కిందికి దింపినారు.వారు చూసేసరికి చనిపోయి ఉన్నది.మృతురాలి పెద్ద కొడుకు అయినా కుమార్ ఫోన్ ద్వారా చిన్న కొడుకుకు శ్రీనివాస్ కు జరిగిన విషయం చెప్పగా అతని వచ్చి చూడగా చనిపోయి ఉన్నది. మృతురాలి పెద్ద కొడుకు అయినా కుమార్ ఎలాంటి పని కి పోకుండా అతిగా మద్యానికి బానిసై ఇంట్లోనే ఉంటుండని మనస్థాపం చెంది ఉరి వేసుకుని చనిపోయినది.అని మృతురాలి చిన్న కొడుకు అయినా తిప్పనిఏబుఁర శ్రీనివాస్,సన్నాఫ్ మల్లయ్య,34 సంవత్సరాలు,సింగరేణి ఎంప్లాయ్ ఆర్/ఓ మందమరి,మంచిర్యాల అను అతని ఫిర్యాదు మేరకు గోదావరిఖని వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు ప్రారంభించడం జరిగింది.

# తాగుడుకు అలవాటు పడి,బలైన యువకుడు



రామగుండం అక్టోబర్ 15 (నిజం చెపుతాం) గోదావరిఖని %ాదీ% నగర్ కు చెందిన మామిడి శ్రీనివాస్. తండ్రి పేరు, రాయమల్లు, 49 సంవత్సరాలు.కూలీ పనిచేస్తూ.. జీవిస్తాడు. మృతుడికి ముగ్గురు పిల్లలు సంతానం కలదు. మృతుడు గత రెండు నెలల నుండి తాగుడు కు అలవాటు పడి,ఎలాంటి పని చేయడం లేదు. మృతుడు కూతురు వికలాంగురాలు, అయినందున మృతుడు ప్రతిరోజు కూతుర్ని, తలుచుకుంటూ బాధపడుతూ ఉండేవాడు.తేది. 13.10.2024 రోజున తాగి ఇంటికి వచ్చినాడు. దాదాపు రాత్రి 10 గంటలకు అందరూ భోజనం చేసి పడుకున్నారు.మృతుడి తండ్రి మరియు మృతుడు వరండాలో పడుకున్నారు.తేది. 14.10.2024 రోజున ఉదయం 5 గంటలకు మృతుడి తండ్రి రాయమల్లు లేచి చూసే సరికి,ఇంటి రేకులకున్న పైపుకు లుంగీతో ఉరి వేసుకుని కనిపించినాడు. మృతుడి తండ్రి అరిచేసరికి,ఇంట్లో వారు మరియు చుట్టుపక్కల వారు వచ్చి ఉరి వేసుకున్న అతనిని, కిందికి దించి 108 కు ఫోన్ చేయగా వారు వచ్చి చూడగా చనిపోయాడని నిర్ధారించినారు. మృతుడు ప్రతిరోజు తాగుతూ,మృతుడి కూతురు వికరాంగురాలు అయినందున మానసిక వేదనతో బాధపడుతూ..ఉరి వేసుకొని చనిపోయాడు.అని మృతుడి భార్య రాజేశ్వరి,వైఫ్ ఆఫ్ శ్రీనివాస్,ఎల్ బి నగర్ అను ఆమె ఫిర్యాదు మేరకు, గోదావరిఖని వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించడం జరిగింది.

# దసరా పండగ రోజు గొడవ చేసిన, విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చిన పోలీసులు



రామగుండం అక్టోబర్ 15 (నిజం చెపుతాం) దసరా ఉత్సవాల సందర్భంగా గోదావరిఖనిలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో..జరిగిన దసరా ఉత్సవాల్లో సుమారు 35 వేల మందికి పైగా ప్రజలు పాల్గొని,రావణ దహనం కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.ఇట్టి కార్యక్రమంలో కొంతమంది యువకులు చేతులు ఒకరికొకరికి తాగినాయని గొడవపడి,చేతులతో కొట్టుకొని కాళ్లతో తన్నుకొని న్యూసెన్స్ క్రియేట్ చేసినారు.అక్కడ కార్యక్రమానికి వచ్చిన ప్రజలను భయభ్రాంతులకు గురి చేసినారు.ఇట్టి సంఘటన మొత్తము కొంతమంది వీడియో తీసి,సోషల్ మీడియా పెట్టడంతో పెట్టడంతో అది వైరల్ గా మారినది.దీనిపైన పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి,కేసు నమోదు చేసి ఇరువర్గాలను పట్టుకోవడం జరిగింది.అట్టి వారి పైన క్రిమినల్ కేసులు నమోదు చేసి,వారి తల్లిదండ్రులను పిలిపించి,ఏసిపి గోదావరిఖని మడత రమేష్ ఆధ్వర్యంలో...కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది.ఇట్టి కౌన్సిలింగ్లో వారందరూ కూడా చదువుకున్న పిల్లలు, చదువుకుంటున్న వారు ప్రైవేటు జాబులు చేస్తున్నవారు ఉన్నారు.భవిష్యత్తులో ఎప్పుడు కూడా మరొకసారి ఇలాంటి సంఘటన జరగకుండా వారిని మొదటిసారిగా.. మందలించడం జరిగింది.ముఖ్యంగా యువకుల తల్లిదండ్రులకు తెలియజేయునది ఏమనగా..మీయొక్క పిల్లల యొక్క నడవడిక పైన,వారి ప్రవర్తన పైన వారు చేస్తున్న పనుల పైన కచ్చితంగా నిగా ఉంచాలని,పిల్లలు ఏమైనా తప్పుడు పనులు చేస్తే, వారిని మందలించాలని అవసరమైతే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని,వారిని సరైన మార్గంలో పెట్టే విధంగా అన్ని ప్రయత్నాలు చేయాలని ఈ సందర్భంగా తెలియజేస్తూ... భవిష్యత్తులో ఇట్లాంటి సంఘటనలు జరగకుండా, పోలీసులు కట్టుదిట్లమైన చర్యలు తీసుకుంటారని తెలియజేస్తున్నాము. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి,పిల్లలు సరైన సన్మార్గంలో నడుచుకోవాలని ఏసీపీ రమేష్,వారిని హెచ్చరించారు.

# 32వ వార్షికోత్సవ ఆటల పోటీలు



గార్ల, అక్టోబర్15, నిజం న్యూస్:- జాంకీ రాజు మెమోరియల్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ అండ్ గేమ్స్ 32వ వార్షికోత్సవం సందర్భంగా అక్టోబర్ 15 మంగళవారం నాడు కరపత్రాలు అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బంజారా యువజన సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, భూక్య,కస్నా నాయక్, టి.టి.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బానోతు వీరు నాయక్, అద్వకేట్ హరినాయక్, కల్చరల్ సెక్రటరీ మల్లిబాబు, బంజారా యువజన సేవా సంఘం అధ్యక్షులు భూక్య. రాంసింగ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మాళోత్. శాంతికుమార్,కార్యదర్శి బాదావత్.చిన్న నాయక్,అశోక్,చిరంజీవి, రమేష్, చిన్ని, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఉజ్వల భవిష్యత్-ఉద్యోగుల పాత్ర కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రామగుండం శాసనసభ్యులు

రామగుండం అక్టోబర్ 15 ( నిజం చెపుతా%శీ%) కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే సింగరేణి సంస్థ పురోగతి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క నాయకత్వంలో కోల్ బెల్ట్ ప్రాంత ప్రజాప్రతినిధిగా రామగుండం ఎమ్మెల్యేగా నిరంతరం కృషి చేయడం జరుగుతుంది,అని సింగరేణి కార్మికులు ప్రమాదవశాత్తు గనిలో మరణించినట్లయితే కోటి రూపాయల ప్రమాద బీమా ని ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం.సింగరేణి సంస్థ ప్రైవేటీకరణ చేయొద్దు అని అధికారంలో లేకముందు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రైవేటీకరణ అడ్డుకొని సింగరేణి సంస్థను కాపాడింది కాంగ్రెస్ ప్రభుత్వం.గత బీఆర్ఎస్ ప్రభుత్వం మనకు రావలసిన ఒడిస్సా రాష్ట్రంలోని నైని బొగ్గు బ్లాక్ విషయంలో జాప్యం చేస్తే,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క సింగరేణి సంస్థ సీ %ഡ% ఎమ్ డీ బలరాం అక్కడి వెళ్లి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి తో మాట్లాడి,నైని బొగ్గు బ్లాక్ ద్వారా ఉత్పత్తికి కృషి చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. సింగరేణిలో తాడిచెర్ల బొగ్గు బ్లాక్-1 నీ అప్పుడున్న టిఆర్ఎస్ ప్రభుత్వం కెసిఆర్ దగ్గర వ్యక్తులకి అమ్మడం జరిగింది, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ తో మాట్లాడి తడిచెర్ల బొగ్గు బ్లాక్-2 కు అనుమతులు తీసుకురావడం జరిగింది. సింగరేణి సంస్థ పురోగతిలో భాగంగా ఒక బొగ్గు రంగంలోనే కాకుండా విద్యుత్,సోలార్,జల విద్యుత్ రంగములో వెళ్లాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికను రచించడం జరిగింది.అందులో భాగంగా సింగరేణి సంస్థ రామగుండం లో సింగరేణి,జెన్కో సంయుక్తంగా 1ఐ800 మెగావాట్ల విద్యుత్ కేంద్రాన్ని నెలకొల్పబోతుంది, రామగుండం మేడిపల్లి ఓసిపిలో జలవిద్యుత్ ద్వారా 500 మెగావాట్లు,జైపూర్ పవర్ ప్లాంట్ ద్వారా మరో 800 మెగావాట్ల విద్యుత్ కేంద్రానికి శ్రీకారం చుట్టబోతుంది.సింగరేణి కార్మికులు ఎంతో కష్టపడి అత్యధిక లాభాలను సాధించడం జరిగింది వారి కష్టాన్ని గుర్తిస్తూ..కాంగ్రెస్ ప్రభుత్వం 33% లాభాలవాటును ప్రకటించడము జరిగింది.తద్వారా సింగరేణి కార్మికునికి లక్ష 90 వేల రూపాయలు రావడం జరిగింది.చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ 5,000 రూపాయలని ఇవ్వడం జరిగింది. సింగరేణి సంస్థ బి ఎఫ్ ఆర్ సి లో వెళ్లినప్పుడు సంస్థని కాపాడింది కాంగ్రెస్ ప్రభుత్వం.పదేళ్లు పాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి సంస్థని దివాలా తీయించింది. 25 వేల కోట్ల బకాయిలు సింగరేణి సంస్థకు రావలసిందిగా కెసిఆర్ ప్రభుత్వం ఆ డబ్బులను ఇవ్వకుండా వాడుకుంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సి ఎస్ ఆర్,డి ఎం ఎఫ్ టి నిధులని కెసిఆర్ వారి సొంత జిల్లాలకు తరలించకపోవడం జరిగింది.దీనివలన సింగరేణి సంస్థ ప్రభావిత ప్రాంతాలకు తీవ్ర అన్యాయం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం సి ఎస్ ఆర్,డి ఎం ఎఫ్ టి నిధులని పక్కదారి మళ్లించకుండా,సింగరేణి ప్రాంతంలోనే ఖర్చు పెడుతూ...ఈ ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుంది.గత పది ఏళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి చేసిన విధ్వంసాన్ని పూడ్చివేస్తూ సంస్థ పురోగతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ..కార్మిక వర్గ సంక్షేమం కోసం కృషిచేస్తుంది.సింగరేణి కార్మికులు అంటేనే నిజమైన సైనికులని మీ అందరితో సహకారంతో రామగుండం ఎమ్మెల్యేగా ఈ ప్రాంతంలో సింగరేణి ఉజ్వల భవిష్యత్తు కోసం కృషి చేస్తానని చెప్పడం జరిగింది.సింగరేణి సంస్థ ఉంటేనే కార్మికులుగా మనం ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని కార్మిక వర్గం సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం వృత్తిలో మీ వంతు ప్రయత్నం చేయాలని కోరడం జరిగింది. సింగరేణి కార్మికులు ఎన్నుకోబడిన




రామగుండం ఎమ్మెల్యేగా కార్మిక వర్గానికి ఏ కష్టం వచ్చినా అండగా నేనుంటానని మీరు ధైర్యంగా ఉండాలని చెప్పడం జరిగింది. సింగరేణి సంస్థ ద్వారా కార్మిక వర్గానికి త్వరలోనే సొంతింటి పథకం అమలు జరిగేలా అంతేకాకుండా కాంటాక్ట్ కార్మికులకి హైపవర్ వేతనాలు వచ్చేలా కృషి చేస్తానని చెప్పడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి సంస్థ ఉజ్వల భవిష్యత్తుకి భరోసా అని కార్మిక వర్గానికి రక్షగా ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రామగుండం ఏరియా వన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్,ఏసీపీ రమేష్,సింగరేణి అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# బీసీ కుల గణనలో ముదిరాజ్‌లు విధిగా తమ పేర్లను నమోదు చేయించుకోవాలి

- దశాబ్దాల కాలంగా ముదిరాజ్ కు అన్యాయం
- కుల గణనలో ముదిరాజు మత్స్య వృతిని ప్రత్యేకంగా నమోదు చేయించుకోవాలి
- ముదిరాజ్ లలో చైతన్యం తీసుకొచ్చి పేర్లు నమోదు చేసుకునేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలి
- సంఖ్య పరంగా ముదిరాజ్ లకు ప్రభుత్వ పదవులు ఇవ్వాలి
- ముదిరాజ్ లను బీసీ డి నుండి బీసీ ఏలో మార్చాలి
- మత్స్య వృత్తి చేపట్టిన ముదిరాజ్ లకు ప్రభుత్వం సబ్సిడీలు అందించాలి
- తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ 15 నిజం న్యూస్ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కుల గణన మొదలుపెట్టినందున రాష్ట్రంలోని ముదిరాజ్ అందరూ తమ పేర్లను విధిగా నమోదు చేయించుకోవాలని, పేరు చివరన ముదిరాజ్ అని పదం చేర్చి ముందుకు పోవల్సిన అవసరం ఉందని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. మంగళవారం మరిపెడ మండల కేంద్రంలోని అర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీ గణన చేయడం సాహసోపేతం, శుభపరిణామమని దీనిని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. జనాభాకు అనుగుణంగా పదవులు లేక అట్టడుగు వర్గాలు రోజురోజుకు అట్టడుగుకు పోకుంటూ, సంపద వర్గాలు మరింత సంపద పెంచుకుంటూ పోతున్నారే తప్పా ఆర్థిక విధానాలతోని ఆర్థిక వనరులను ఉపయోగించుకుని అట్టడుగు స్థాయిలో ఉన్న వెనకబడిన వర్గాలను ముందుకు తీసుకుపోవడానికి బీసీ కుల గణన ఉపయోగపడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన వర్గాలలో అత్యధిక శాతం ఉన్న ముదిరాజ్ లకు దశాబ్దాల కాలంగా అన్యాయం జరుగుతుందన్నారు. జనాభా అనుగుణంగా పదవులు రాకా పార్టీ పరమైన, ప్రజా ప్రాతినిధ్యం వహించే పదవులు పొందక ముదిరాజ్ లు రోజురోజుకు ఇబ్బందుల పాలవుతున్నారని అన్నారు. జనాభా సేకరణలో అన్ని జిల్లాల అధ్యక్షులు, మండలాల అధ్యక్షులు గ్రామ స్థాయి వరకు కుల గణనలో పాల్గొని ముదిరాజ్ లలో చైతన్యం తీసుకువచ్చి తమ పేర్లను నమోదు చేసుకునే విధంగా తీవ్రంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఉన్న ముదిరాజ్ ల సంఖ్య బయటికొచ్చే విధంగా గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర వరకు తెలంగాణ ముదిరాజ్ మహాసభ నాయకులు, రాష్ట్ర, జిల్లా, మండలాల కార్యవర్గం పని చేయాలని పిలుపునిచ్చారు. కులగణనలో ముదిరాజ్ లు చేపట్టే వృత్తికి సంబంధించింది స్పష్టంగా మత్స్యకారులుగా నమోదు చేయించుకొని రాష్టంలో ముదిరాజ్ ల మత్స్యకార్మిక సంఖ్య చూపించే విధంగా ముదిరాజ్ కృతనిశ్చయంతో ముందుకు సాగాలన్నారు.కుల గణనలో మత్స్య వృత్తిని ముదిరాజ్ లు ప్రత్యేకంగా రాయించుకోవల్సిన అవసరం ఏర్పడిందన్నారు. రాష్టంలో 5 వేల పైచిలుకు ఉన్న మత్స్యపారిశ్రామిక సంఘాలలో 4500 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు అధ్యక్షులు ఉన్నారని, మత్స్య కార్మికులలో 90 శాతం



ముదిరాజులే ఉన్నందున బీసీ గణన ముందు,గణన తర్వాతనైనా సంఖ్యకు అనుగుణంగా ముదిరాజ్ లకు రాష్ట్ర ప్రభుత్వ పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం మత్స్య వృట్టి చేపట్టిన వారికి అనేక సబ్సిడీలు అందించిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా సబ్సిడీలు అందించాలని కోరారు. ముదిరాజ్ లు బిసి డిలో ఉండటం వలన ఉద్యోగ,విద్య పరంగా దూరంగా ఉండి విద్య, ఉద్యోగాలకు నోచుకోక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే బీసీ కమిషన్ ముదిరాజ్ లను బిసి డి నుండి బిసి ఏలోకి మార్చే ప్రక్రియను చేపట్టవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాస్, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకారసంఘం చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్ ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు మారబోయిన రాంభద్రం ముదిరాజ్, పెద్ది సైదులు ముదిరాజ్, మరిపెడ మండల అధ్యక్షులు బయ్య ఉపేందర్ ముదిరాజ్, దంతాలపల్లి కార్యదర్శి సాడు రాములు ముదిరాజ్, జిల్లా ప్రమోటర్ చెన్నబోయిన ఆంజనేయులు ముదిరాజ్, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు గంగరబోయిన రమేష్ ముదిరాజ్, మారబోయిన కేశవ్ ముదిరాజ్, గొడుగు'వెంకన్న ముదిరాజ్, ప్రసాద్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.'

# కార్మికుల మధ్య ఐక్యత కోసమే బడా ఖానా కార్యక్రమం

రామగుండం అక్టోబర్ 15 (నిజం చెపుతాం) గోదావరిఖని:ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ చొరవతో ప్రతి గని పై బడా ఖానా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని, కాంగ్రెస్ పార్టీ నాయకులు నగర మేయర్ డాక్టర్ అనిల్ కుమార్,టి పి సి సి సెక్రటరీ పెద్దెల్లి ప్రకాష్ పేర్కొన్నారు. ఈ మేరకు రామగుండం సింగరేణి సంస్థ ఓసిపి -5,లో జరిగిన బడా ఖానా కార్యక్రమం అనంతరం నాయకులు మాట్లాడుతూ....ఈ ప్రాంత అభివృద్ధి కోసం స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ సుమారు 400 కోట్ల నిధులు తెప్పించారని అన్నారు.గత ప్రభుత్వం సిరిసిల్ల, గజ్వేల్,సిద్దిపేటకు నిధులను ఇచ్చేవారని పేర్కొన్నారు.బీఆర్ఎస్ నాయకులు ఈ ప్రాంత అభివృద్ధిని మరిచారని అన్నారు.ప్రస్తుతం ఎమ్మెల్యే చొరవతో సింగరేణి కార్మికుల నివాసాలకు మంచినీరు అందించడంతోపాటు,20 కోట్లతో ఫిల్టర్ బెడ్ నిర్మిస్తున్నామన్నారు. అదేవిధంగా సింగరేణి సంస్థ సీఎండీ బలరాం తో మాట్లాడి,కార్మికుల నివాసాల మధ్య రోడ్లను వేసే కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. రామగుండానికి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని అన్నారు.సింగరేణిని కాపాడుకుంటే భవిష్యత్తులో ఇక్కడున్న యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయని అన్నారు.ఇదే క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు వాళ్ళ బాబును ఒప్పించి సింగరేణి కార్మికులకు లాభాలలో వాటా ఇప్పించారన్నారు. అదేవిధంగా మిగులు లాభాల తో ఈ ప్రాంతంలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉందన్నారు. ప్రధానంగా ఇక్కడున్న పరిశ్రమల్లో స్థానికులకే ఉపాధి కల్పించే విధంగా ఎమ్మెల్యే కృషి చేస్తున్నారన్నారు.ఇదే క్రమంలో ఇటీవల పీసీ పటేల్ కంపెనీలో స్థానికేతరులను పంపించివేసి స్థానికులకు అవకాశం కల్పించామన్నారు. అదేవిధంగా ఎరువుల కర్మాగారం,ఎన్టీపీసీ వంటి పరిశ్రమలలో కూడా స్థానికులకు ఉపాధి కల్పించే విధంగా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం కార్మికులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.ఈ కార్యక్రమంలో,జి.ఎం. డీ.లలిత్ కుమార్,పీ వో చంద్రశేఖర్,అనిల్ గాబాలె, వీరారెడ్డి,కుంట సదానందం,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.




# మద్ది కాయల ఓంకార్ 16వ వర్ధంతి సభలను విజయవంతం చేయాలి

- ఈనెల 17న మచ్చాపురం ఓంకార్ స్థూపం వద్ద ప్రారంభ వర్ధంతి సభ
- మాదన్నపేటలో కరపత్రాలను ఆవిష్కరించిన ఎం సిపిఐ (యు) నాయకులు.



నర్సంపేట టౌన్ రిపోర్టర్ అక్టోబర్ 15(నిజం న్యూస్ )ఎం సిపిఐ (యు ) వ్యవస్థాపకులు , అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ గారి 16వ వర్ధంతి సభలను విజయవంతం చేయాలని కోరుతూ నర్సంపేట మండలం , మాదన్నపేట గ్రామంలో నాయకులు కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది అనంతరం ఎం సిపిఐ ( యూ ) నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి మాట్లాడుతూ నైజాం పరిపాలనలో ఖాసిం , రజ్వీ సేనలు కొనసాగిస్తున్న దోపిడీ ,వెట్టి చాకిరి బానిసత్వానికి వ్యతిరేకంగా , మహిళలపై సాగిస్తున్న దారుణ ఆకృత్యాలకు వ్యతిరేకంగా కామ్రేడ్ ఓంకార్ వీరోచితంగా పోరాడారన్నారు .ఆ మహనీయుడు స్ఫూర్తితో నేటితరం ఉద్యమాలకు సిద్ధం కావాలని , 16వ వర్ధంతి సందర్భంగా ప్రస్తుత రాజకీయాలు మార్క్సిజం , అంబేద్కర్ ఆలోచన విధానం అనే అంశంపై ఈ నెల 17 నుంచి 31 వరకు సభలు సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు .తొలుత ఈ నెల 17న మచ్చాపురం వద్ద నిర్మించిన ఓంకార్ గారి భారీ స్తూపం వద్ద , పెద్ద ఎత్తున వర్ధంతి సభ ప్రారంభమవుతుందని ఈ సభకు కార్యకర్తలు , ప్రజాసంఘాల నాయకులు , సానుభూతిపరులు , ప్రజలు విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో ఎం సి పి ఐ ( యు ) జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం ,మాజీ సర్పంచ్ కర్నే సాంబయ్య , గ్రామ పార్టీ నాయకులు ఆకుల రాజేందర్ , కేశెట్టి అన్న సూర్య , గుర్రం రవి , గ్రామస్తులు అనుమాల వీరస్వామి , పెసరు సుదర్శన్ తది తరులు పాల్గొన్నారు.

# మృత్యురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఎర్వ సాయి ప్రసాద్ యాదవ్



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 15 (నిజం చెపుతాం చీమనగుంటపల్లి గ్రామం సోలార్ తాండ కి చెందిన నేనావత్ మన్నెమ్మా అనారోగ్యంతో మృతి చెందారు.. ఇట్టి విషయాన్నీ తాండ యువకులు మహేష్ నాయక్ వనపర్తి జిల్లా యువనాయకుడు ఏర్వ సాయి ప్రసాద్ యాదవ్ కి తెలియపర్చగా వెంటనే స్పందించిన సాయి యాదవ్ మన్నేమ్మ కుటుంబానికి 5,000/-రూపాయలు ఆర్థిక సహాయం అందించారు..

# సోషల్ మీడియా లో అసత్య ప్రచారాలు చేసిన వారిపై చర్యలు తీసుకోండి

## - ప్రభుత్వ అధికాలను మరియు గౌరవ ఎమ్మెల్యే మేగా రెడ్డి




(నిజం చెబుతాం) పెబ్బేర్ మండలం అక్టోబర్ 15పెబ్బేరు సంత స్థలం విషయంలో వ్రాజా ర ం ల క ం , ౹వ భ ు ం త్వ అధికారులు మరియు గౌరవ ఎమ్మెల్యే గారిపై హై కోర్ట్ విలువరించిన కాపీని ఆధారం చేసుకొని, అందులో వున్న విషయాన్ని వక్రీకరించి ఇట్టి సంత స్థలం పూజారులకే దక్కే విదంగా వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి గారు మరియు అధికారులు లిఖిత పూర్వకంగా హై కోర్టు కు రాసి ఇచ్చారాని ఎలాంటి ఆధారాలు లేకుండా సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేయడం తగదని, తప్పుడు పనులు చేసి తప్పుడు ప్రచారాలు చేయడం తగదని, ఇట్టి వారిపై తగు చర్యలు తీసుకోవాలని పెబ్బేరు మండలం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెబ్బేరు పోలీస్ స్టేషన్ లో %ూ×% గారికి పిర్యాదు చేసారు.

# బాధిత కుటుంబానికి రూ5 లక్షల చెక్కును అందజేసిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 15 (నిజం చెపుతాం) వనపర్తి పట్టణం10 వ వార్డు నాగవరం చెందిన మంగలి కృష్ణయ్య గతంలో విద్యుత్ షాక్ తో మృతి చెందడం జరిగింది.ఇందుకు సంబంధించి విద్యుత్ శాఖ నుంచి రావలసిన 5 లక్షల పరిహారాన్ని మంజూరు చేయించడంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని కుటుంబానికి రూ.5 లక్షల పరిహారిని మంజూరు చేయించారు.ఈ క్రమంలో మంగళవారం రూ.5 లక్షల విలువగల చెక్కును స్థానిక కౌన్సిలర్ జయసుధ మధు గౌడ్ సమక్షంలో బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మహేష్, వార్డ్ కౌన్సిలర్ జయసుధ మధుసూదన్ గౌడ్ సింగల్ విండో డైరెక్టర్ నాగేశ్వర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉమేష్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డికి వినతి పత్రం అందజేసిన వాల్మీకి సంఘం సభ్యులు



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 15 (నిజం .చెపుతాం) వనపర్తి పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వాల్మీకి సంఘం నాయకులు వాల్మీకి విగ్రహ స్థలం కొరకు ఎమ్మెల్యే కి వినతిపత్రం అందజేయడం జరిగింది ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం సభ్యులు డి నారాయణ, బోయ మురళి, ఉమ్మల రాములు, దేవన్న నాయుడు, సింగోటం నాయుడు, ఎర్ర రవి, ఎం వెంకటేష్, ఎం రాఘవేంద్ర, రవి, విష్ణు, తదితరులు పాల్గొన్నారు

# వనపర్తి పట్టణంలో హొటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 15 (నిజం చెపుతాం) వనపర్తి పట్టణంలో పాలిటెక్నిక్ రోడ్డు కోట మైసమ్మ ఎదురు గల్లీలో నూతనంగా ఏర్పాటుచేసిన స్కై సెవెన్ హొటల్ను వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తోడి మేఘారెడ్డి గారు మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఉద్యోగ కల్పనతో పాటు స్వయం ఉపాధి పైన కూడా దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.వనపర్తి పట్టణంలో బట్టల వ్యాపార సముదాయాలు ఇలాంటి నూతన హొటల్ ప్రారంభించడం పట్టణాభివృద్ధి లో భాగమేనని ఆయన అన్నారు.కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్,మున్సిపల్ చైర్మన్,మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పట్టణ మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు

# వార్షిక తనిఖీల్లో భాగంగా కొత్తకోట పోలీస్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్





ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 15 (నిజం చెపుతాం) విధుల పట్ల పోలీసు అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలి.వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం రోజు వనపర్తి జిల్లా పరిధిలోని కొత్తకోట పోలీస్టేషన్ వార్షిక తనిఖీలలో భాగంగా వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ సందర్శించి స్టేషన్లో రికార్డ్స్ ను,పరిసరాలను తనిఖీ చేసి పోలీస్టేషన్ రిసెప్షన్,లాకప్,మెన్ బ్యారెక్, టెక్నికల్ రూం, పరిసరాలను పరిశీలించారు. పోలీస్టేషన్ పరిధిలో ఎక్కువగా ఎలాంటి నేరాలు జరుగుతున్నాయి,ఏ ఏ ప్రాంతాలలో నేరాలు,రోడ్ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి, ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు వివరాలు, నేరస్థుల ప్రస్తుత పరిస్థితులు ఏవిధంగా ఉన్నవి తదితర వివరాలను పెండింగ్ లో ఉన్న కేసులు, దర్యాప్తు వివరాలను కొత్తకోట ఎస్సై మంజునాథ్ రెడ్డి ని అడిగి తెలుసుకున్నారు. పోలీస్టేషన్ ఆవరణంలో ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. విధుల పట్ల అంకితభావం ఉండాలని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. న్యాయబద్ధంగా చట్టాన్ని అమలు చేయడం పోలీసుల బాధ్యతని ముందుగా చట్టాలను స్వయంగా పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలన్నారు.కొత్తకోట పట్టణంలో అనుమానిత వ్యక్తులు ఎప్పుడు కనిపించినా వెంటనే తనిఖీ చేయాలని సూచించారు. అక్రమ మార్గంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు పాల్పడకుండా పటిష్టంగా పెట్రోలింగ్ నిర్వహించాలని పేర్కొన్నారు.డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి ప్రమాదాల నివారించడానికి కృషి చేయాలని తెలిపారు. ఆర్థిక నేరాలకు కట్టడి చేయడానికి సీసీ టీవీ కెమెరాలు అమర్చే విధంగా ప్రజలకు చైతన్య పరచాలని పేర్కొన్నారుడయల్ 100 కాల్ రాగానే వెంటనే ఆయా పోలీస్ స్టేషన్ ల సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సమస్యను పరిష్కరించేలా చూడాలని, అలాగే బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించేటట్లు ఆయా సిబ్బంది ద్వారా చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు లాడ్జిలు మరియు పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు సైబర్ నేరాల నియంత్రణ గురించి గ్రామాలలో పట్టణాలలో మరియు ప్రజలకు ప్రజాప్రతినిధులకు యువకులకు గ్రామాల విపిఓలు, పోలీస్ అధికారులు, సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.అనంతరం పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉన్నాయ అని అడిగి తెలుసుకొని సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. విధినిర్వహణలో పోలీస్ అధికారులు సిబ్బంది పోటీపడి విధులు నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, కొత్తకోట ఇన్చార్జ్ ఇన్స్పెక్టర్,శివ కుమార్, కొత్తకోట ఎస్సై మంజునాథ్ రెడ్డి,పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# 2018-19 లో ఎస్సి,ఎస్టి, మైనారిటీ శాఖల ద్వారా మంజూరు అయిన సబ్సిడీ రుణాలు వారం రోజుల్లో గ్రౌండింగ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 15 (నిజం చెపుతాం)మంగళవారం ఉదయం కలక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సంక్షేమ శాఖల అధికారులు, లీడ్ బ్యాంక్ మేనేజర్ తో ఇప్పటి వరకు గ్రౌండింగ్ కాకపోవడానికి గల కారణాల పై సమీక్ష నిర్వహించారు.ఒక్కో శాఖ ద్వారా సంవత్సరం వారీగా స్వయం ఉపాధికి మంజూరు అయిన రుణాలు, గ్రౌండింగ్ అయిన వివరాలు, ఇంకా మిగిలిపోయిన వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు.పేద ప్రజలకు స్వయం ఉపాధి కల్పించడానికి ఎస్సి, ఎస్టీ, మైనారిటీ శాఖల ద్వారా 80 శాతం సబ్సిడీతో రుణాలు మంజూరు చేసి సబ్సిడీ రూపాయలు అడ్వాన్సుగా బ్యాంకులో జమ చేసినప్పటికీ కేవలం 20 శాతం రుణం ఇవ్వడానికి ఇంత ఆలస్యం ఎందుకని లీడ్ బ్యాంక్ మేనేజర్ ను ప్రశ్నించారు.2018-19 సంవత్సరం వారీగా, లబ్ధిదారుని వారీగా రుణం గ్రౌండింగ్ కాకపోవడానికి గల కారణాలు లిఖిత పూర్వకంగా ఇవ్వాలని సంక్షేమ శాఖల అధికారులను, లీడ్ బ్యాంక్ మేనేజర్ ను ఆదేశించారు. లబ్ధిదారుల జాబితా తీసుకొని గ్రామం వారీగా మండల అభివృద్ధి అధికారులు బాధ్యత తీసుకొని వారం పది రోజుల్లో అన్ని రకాల రుణాలు గ్రౌండింగ్ అయ్యే విధంగా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.డ్యూయల్ అకౌంట్ తెరవని లబ్ధిదారునికి వెంట ఉండి అకౌంట్ ఓపెన్ చేయించే విధంగా గ్రామీణాభివృద్ధి శాఖ సి.సి.లకు బాధ్యతలు అప్పగించాలని సూచించారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, గ్రామీణాభివృద్ధి శాఖ పి.డి. ఉమాదేవి,జడ్పి సీఈఓ యాదయ్య,ఆర్డీఓ పద్మావతి, ఈ.డి. ఎస్సి కార్పొరేషన్ మల్లికార్జున్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి నుషిత, బి.సి. సంక్షేమ శాఖ అధికారి సుబ్బారెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన కలిగిస్తున్న డిఫెన్స్ లీగల్ ఎడ్ కౌన్సిల్ జి.ఉత్తరయ్య




ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో 15 (నిజం చెపుతాం) అనగా 15వ తేదీ అక్టోబర్ 2024 నాడు పెద్దమందడి మండలం, జగత్తుపల్లి గ్రామం లో వనపర్తి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి.ఉత్తరయ్య మాట్లాడుతూ కుటుంబ అవసరాలకు అప్పుగా తీసుకునేటప్పుడు ఇచ్చేటప్పుడు తగిన నిబంధనలు పాటించాలని ప్రామిసరీ నోటు లేదా చెక్కు లాంటివి తీసుకోవాలని వాటిపైన తేదీ సంతకాలు లేని పక్షంలో చట్టపరమైన ఇబ్బందులు ఎదురవుతాయని తెలియజేశారు. వీటి కాలపరిమితి మూడు సంవత్సరాలు ఉంటుందని తెలియజేశారు. మరియు మోటార్ వెహికల్స్ చట్టాలపై అవగాహన కల్పించడం జరిగింది.తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్స్, వాహనానికి సంబంధించిన కాగితాలు లేనిపక్షంలో వారి పై క్రిమినల్ కేసులు అవుతాయి. భవిష్యత్తులో ఎలాంటి ప్రభుత్వ ఉద్యోగాలు రావని తెలియజేశారు. అసిస్టెంట్ లీగలేడు డిఫెన్స్ కౌన్సిల్ ఎం శ్రీదేవి మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు ఆడపిల్లలకు బాల్యవివాహాలు చేయకూడదని ఎవరైనా ఇటువంటి బాల్య వివాహాలను ప్రోత్సహించినచో ఇరువురి తల్లిదండ్రులతో పాటు పెళ్లి చేసిన పూజారి, ఫోటోగ్రాఫర్, పెండ్లికి హాజరైన పెద్దమనుషుల పై చట్ట పరంగా చర్యలు తీసుకోబడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మదిలేటి గ్రామ పెద్దలు లోకదాలత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

## - ఎమ్మెల్యే పాయం ను కలిసిన వర్కింగ్ జర్నలిస్టులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ అక్టోబర్ 15 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో టియుడబ్ల్యూజే డివిజన్ అధ్యక్షుడు మాచర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వర్కింగ్ జర్నలిస్టులు మంగళవారం ప్రజా భవన్ లో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ను మర్యాదపూర్వకంగా కలిశారు. వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కృష్ణమోహన్, షబ్బీర్ పాషా, సత్యనారాయణ,అక్కినపల్లి సత్యనారాయణ, స్టాలిన్ ,మారాసు సుధీర్ ,కనుకు రమేష్, పులిపాటి పాపారావు తదితరులు పాల్గొన్నారు

# టియుసిలో ఐఎఫ్టియు విలీన సభ పోస్టఆవిష్కరణ...



తల్లాడ అక్టోబర్ 15 (నిజం చెప్తాం న్యూస్):- ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గంపై దాడి తీవ్రతం అవుతుంది ఆయా దేశాల ఆర్థిక సంక్షోబాల పార్యవసానాలో శ్రమ శక్తులపైనే తమ ప్రతాపని చూపిస్తున్నాయని ఐఎఫ్టియు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు డి శ్రీనివాసరావు అన్నారు. తల్లాడ పట్టణంలో టి యు సి ఐ లో ఐ ఎఫ్ టి యు విలీన సభ అక్టోబర్ 20న జరుగు సభను జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ అభివృద్ధి చెందిందన్న దేశాల సైతం పాలకవర్గాలు ప్రజలపై కార్మికులపై దోపిడిని అణచివేత ను పెంచుతున్నాయని గ్లోబలికరణ ప్రపంచీకరణను ప్రైవేటీకణాల తర్వాత యాజమానులు కంపెనీ ఇష్టారాజ్యంగా వ్యవరిస్తున్నాయి. కార్మికులు ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వానికి కాకుండా కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ పద్ధతిలో నియమించుకుంటున్నారు అభివృద్ధి అని ఎంత గొంతు చించుకుంటున్న పెట్టుబడిదారులు పెట్టుబడి కేంద్రీకరణ తప్ప మరొకటి లేదు కార్మిక అభద్రత భావంతో కూటికోసం కోటి తిప్పలుగా మారిపోయింది ఇలాంటి పరిస్థితి ఉన్నది ఈ స్థితిలో కార్మికులు ఐక్య ఆందోళన నిర్వహించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది ఈ దృష్ట్యా గత 40 సంవత్సరాల్లో ఐఎఫ్టియు కింద అనేక కార్మిక పోరాటాలు నిర్వహించి కార్మిక హక్కులను కాపాడుకున్నటువంటి స్థితి ఉన్నది దేశవ్యాప్తంగా కార్మికుల్ని ఐక్యం చేసి కార్మిక హక్కుల కోసం పోరాడవలసిన బాధ్యత ఉన్నది కాబట్టి 14 రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న టియుసిలో ఐఎఫ్టియు విలీనం జరుగుతుంది అక్టోబర్ 20న సుందరయ్య విజ్ఞాన్ కేంద్ర హైదరాబాద్ లో జరుగు ఈ వీలిన సభలో కార్మిక సోదరులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగింది. దేశంలో కార్మికవర్గంపై ప్రభుత్వాల యాజమాన్యం దోపిడీ జరుగుతున్నది కార్మిక వ్యతిరేక విధానాలు తీవ్రంగా ముందుకు వస్తున్నాయి ఆర్థిక దోపిడీ కాకుండా మతం ఉన్మాదం దృక్పథం తో ఫాసిస్టు విధానాలతోమోడీ ప్రభుత్వం ముందుకు వస్తున్నది కార్మికుల ఐక్యతను ఇచ్చిన చేస్తుంది కార్మిక ఐక్యతకు సమిష్టి ఉద్యమానికి ఈ విలీన సభ ఎంతో ఉపయోగా పడుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్మియా, తల్లాడ బ్రాంచ్ కమిటీ నాయకులు రాఘవ, రామకృష్ణ, కృష్ణ, నరసరావు, పుల్లారావు, సైదా, వెంకటేశ్వర్లు, బాలాజీ, జగన్, పిచ్చయ్య, యాకూబ్, నాగులు, శ్రీను, అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

# జూలూరుపాడు మండల కేంద్రమునకు చేరుకున్న సీఎం కప్ టార్చ్ రిలే ర్యాలీ




అక్టోబర్ 15 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధి తెలంగాణ రాష్ట్రంలో అక్టోబర్ 2024 మూడవ తారీకు నుండి విజయవంతంగా కొనసాగుతున్న సీఎం కప్ టార్చ్ రిలే ర్యాలీ మంగళవారం ఉదయం 11గంటలకు జూలూరుపాడు మండల కేంద్రమునకు చేరుకుంది ఈ కార్యక్రమంలో విద్యార్థులు యువకులు క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఇన్చార్జ్ ఎంపీడీవో తాళ్లూరి రవి మాట్లాడుతూతెలంగాణలో క్రీడలు మరియు క్రీడా కార్యకలాపాలను ప్రోత్సహించడానికి ఈ ర్యాలీని స్ఫూర్తిగా తీసుకొని జూలూరుపాడు మండలంలోని యువకులు అందరూ రాబోయే సీఎం కప్ 2024 నందు ఉత్సాహంగా పాల్గొనాలని కోరి ఉన్నారుజూలూరుపాడు సిఐ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ క్రీడల వలన యువత శారీరకదృఢత్వం పాటు మంచి ఆరోగ్యం సిద్ధించి,మానసిక ఉల్లాసం కలిగి చెడు వ్యసనాలకు బానిస కాకుండా చేస్తాయని తెలిపారుఇట్టి కార్యక్రమంలో జులూరుపాడు జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నరసయ్య మరియు జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఉండి సీఎం కప్ నోడల్ అధికారి మరియు యువకులు క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది.

# తల్లాడలో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట...



తల్లాడ అక్టోబర్ 15 (నిజం చెప్తాం న్యూస్):- తల్లాడ లో ప్రతిష్టించిన ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ నాయకులు ఖమ్మం పార్లమెంటరీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు గారు పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు గారు మరియు హిందు తెలంగాణ ధర్మసేన కన్వీనర్ సుదర్శన్ ప్రసాద్ తివారి గారు మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇక్కడ ఈ తల్లాడలో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నటువంటి కమిటీ సభ్యులకు హిందూ సోదరులకు భక్తులకు ప్రత్యేకమైనటువంటి అభినందనలు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు దేవాలయాలే ఈ సమాజానికి దిక్సూచి అన్నారు ఆలయాలే ద్వారానే మన సంస్కృతి సాంప్రదాయాలను నేటి యువతకి అందించబడుతున్నవని అన్నారు ఈ సమాజ ఐక్యతకు ఆలయాలే చిహ్నాలు అని అన్నారు. ఇక్కడికి వచ్చిన హిందూ బంధువులు అందరూ కూడా ఈ ఆంజనేయస్వామి విగ్రహాన్ని ప్రతిష్టించుకొని పూజా కార్యక్రమాలు చేసుకోవడం గొప్పగా భావిస్తున్నామని అన్నారు తల్లాడ లో ఇక్కడ ఈ ఆంజనేయస్వామి విగ్రహాన్ని ప్రతిష్టించుకోవడం ఇక్కడ వారు మమ్మల్ని ఆహ్వానించడం చాలా అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన హిందూ బంధువులందరికీ కూడా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు ఇంకా ఈ కార్యక్రమంలో ఆపతి వెంకట రామారావు చల్లా నాగులు పెరిక కిరణ్ రాయల రమేష్ గాద కృష్ణారావు తమ్మిశెట్టి కృష్ణ చౌడా నాగేశ్వరరావు ఆలయ కమిటీ వారు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి సహాయకుల శిక్షణ ప్రారంభం



తల్లాడ అక్టోబర్ 15 (నిజం చెప్తాం న్యూస్):- : మంచినీటి సహాయకుల శిక్షణ కార్యక్రమాన్ని మల్లారం రైతు వేదికలో మంగళవారం సత్తుపల్లి ఆర్ డబ్ల్యూఎస్ జయలక్ష్మి, ఏఈ సింధు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన శిక్షణ కార్యక్రమంలో కరెంటు మోటర్లు, విద్యుత్ బోర్డులపై తగు సూచనలు చేశారు. ఈ శిక్షణ కార్యక్రమం ఈ నెల 18 వరకు జరుగుతుందని అనంతరం మంచినీటి గ్రామ కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు మిషన్ భగీరథ డి ఈ జయలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ మండల ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ లు, మంచినీటి సహాయకుల, మిషన్ భగీరథ హెల్పర్స్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాను ఉక్కు పాదంతో అణిచివేస్తాం

## - బోనకల్ ఎస్ఐ కడగండ్ల మధుబాబు




బొనకల్,అక్టోబర్ 15. నిజం చెపుతా%శీ%:ఎవరైనా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తూ పట్టుబడితే కట్టిన చర్యలు తీసుకుంటామని బోనకల్ ఎస్ఐ కడగండ్ల మధుబాబు స్పష్టం చేశారు.అనుమతులు లేకుండా నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవు అన్నారు.ఇసుక రవాణాను పూర్తిగా నిషేధించిన్నట్లు ఆయన తెలిపారు.ఎవరైనా ఇసుకతో పట్టుబడితే కేసు నమోదు చేసి,వాహనాన్ని సీజ్ చేస్తామని హెచ్చరించారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మైనర్ బాలురు మృతి.. ఒకరికి స్వల్ప గాయాలు..



చర్ల అక్టోబర్ 15 (నిజం న్యూస్ ) మండలంలోని సుబ్బంపేట వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రాహుల్ విజ్ఞాన్ లో పదవ తరగతి చదువుతున్న మైనర్ బాలురు. ఎంబరి మురళీకృష్ణ. జిపి పల్లి. చింతలపూడి రేవంత్ రాజ్ విజయ కాలనీ. బాలురు అక్కడి కక్కడే మృతి చెందారు. లింగాపురం పాడుకు చెందిన యాకూబ్ కు స్వల్ప గాయాలు అయ్యాయి. వివరాల ప్రకారం చర్ల నుండి వెంకటాపురం వెళుతున్న టీఎస్ 07యుఎన్ 2269 గల ఇసుక లారీ ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. స్వల్ప గాయాలు అయిన యాకూ బ్ ను. చికిత్స కోసం చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సిఐ రాజు వర్మ ఎస్ఐ నర్సిరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని . విచారణ చేసి కేసు నమోదు చేశారు మృతదేహాలను చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పంజనామా నిర్వహించి మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు


# స్ట్రీట్ లైట్లు ప్రారంభించాలని చైర్ పర్సన్ కు వినతి



మహేశ్వరం ,అక్టోబర్ 15 నిజం, న్యూస్ ప్రతినిధి: తుక్కుగూడ పట్టణం నుండి సర్దార్ నగర్ వరకు స్ట్రీట్ లైట్లు ప్రారంభించాలని కోరుతూ తుక్కుగూడ బిజెపి పట్టణ అధ్యక్షుడు రచ్చ లక్ష్మణ్ ఆధ్వర్యంలో తుక్కుగూడ చైర్ పర్సన్ బరిగల హేమలత రాజు గౌడ్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తుక్కుగూడ నుండి సర్దార్ నగర్ వరకు స్ట్రీట్ లైట్లు పనులు పూర్తి చేసి నేటి వరకు ఒక సంవత్సరం గడుస్తున్న ఇంతవరకు ఆ లైట్లను ప్రారంభించకపోవడం శోచనీయమని ఆయన అన్నారు. ఇప్పుడు ఉన్న మున్సిపాలిటీ పాలకవర్గం ప్రత్యేక చొరవ తీసుకొని అట్టి స్ట్రీట్ లైట్లు ప్రారంభించాలని చైర్ పర్సన్ ను ఆయన కోరారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ స్పందిస్తూ అతి త్వరలోనే స్ట్రీట్ లైట్లు ప్రారంభించే విధంగా తగు చర్యలు తీసుకుంటామని అన్నారని ఆయన పేర్కొన్నారు.

# సభ్యత్వ నమోదును వేగం చేయండి

## - రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నియోజకవర్గం ఇన్చార్జి అందాల శ్రీరాములు యాదవ్.



మహేశ్వరం, అక్టోబర్ 15 నిజం, న్యూస్ ప్రతినిధి: సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగం చేయాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. మంగళవారం మహేశ్వరం మండలంలోని గట్టుపల్లి గ్రామంలో మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా లిరాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొన్నారు. ఆయన ఇంటింటికి తిరుగుతూ సభ్యత్వ నమోదును చేయించారు. ఈ సందర్భంగా శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ .. బిజెపి సభ్యత్వానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని అన్నారు. కార్యకర్తలు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి బిజెపి సభ్యత్వం చేయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు పోతర్ల సుదర్శన్, బిజెపి సీనియర్ నాయకులు శ్రీశైలం, మాజీ వార్డ్ సభ్యులు పడకంటి నరసింహ, మన్సాన్ పల్లి బిజెపి నాయకులు శివ యాదవ్, బూత్ అధ్యక్షులు మేకల సత్యనారాయణ, అంజయ్య, శ్రీశైలం, నరేష్, నవీన్, మల్లేష్, రమేష్, బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# పశువులకు ముందస్తుగా టీకాలు వేయించాలి

## - పశు వైద్య అధికారులు డాక్టర్ శ్రీకర్ రెడ్డి,శంకర్ యాదవ్..

మాడ్గుల అక్టోబర్ 15 (నిజం చెపుతాం): పశువులలో వచ్చే గాలికుంటు వ్యాధి నివారణ కొరకు ముందస్తుగా టీకాలు వేయించుకోవాలని మండల పశువైద్య అధికారి డాక్టర్ శ్రీకర్ రెడ్డి,శంకర్ యాదవ్ మండలంలోని పశువులు ఉన్న ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.మాడ్గుల,ఇర్విన్ పశు వైద్య శాలలోని వైద్య సిబ్బంది రెండు బృందాలుగా ఏర్పడి మండలంలోని ఆ గ్రామాలలోకి వచ్చి పశువులకు గాలికుంటు నివారణ వ్యాధి టీకాలు వేయనినట్లు వారు తెలిపారు.వారు తెలిపిన షెడ్యూల్డ్ మేరకు ఈ నెల15,16 న మాడ్గుల,అవురుపల్లి, ఈ నెల17న పెద్ద మాడ్గుల,నల్లవారి పల్లి ఈ నెల 18న నర్సాయపల్లి,నల్లవారి పల్లి ఈ నెల 19న చంద్రాయనపల్లి,శుద్ధపల్లి ఈ నెల 21న ఆర్కపల్లి,కలకొండ ఈ నెల 22న ఆశిరెడ్డి పల్లి,కలకొండ ఈనెల 23న అన్నేబోయనపల్లి,రెడ్డిపురం(క లకొండ) ఈనెల 24న పాత బ్రాహ్మణపల్లి,గిరి కొత్తపల్లి ఈనెల 25న కొత్త బ్రాహ్మణపల్లి,నర్సంపల్లి ఈనెల 26న అప్పారెడ్డిపల్లి, అందుగుల ఈ నెల 28న అప్పారెడ్డిపల్లి,అంతంపేట ఈనెల 29న గుడి తండా, కుభ్యతండా ఈ నెల30న కొల్కులపల్లి,పల్లె తాండ,ఈ నెల 31న కుల్కులపల్లి, జర్పులతాండ,నవంబర్ 2న రాజీవ్ నగర్ తండా,పలుగు తాండ నవంబర్ 4న నాగిళ్ళ,దిల్ వార్ ఖాన్ పల్లి నవంబర్ 5న నాగిళ్ళ, రామదుగ్యాల నవంబర్ 6న ఫిరోజ్ నగర్,సంద్రల గడ్డ తాండ నవంబర్ 7న కాట్రామ్ తాండ,మర్రిబండ తాండ నవంబర్ 8న కోర్రతాండ, రెడ్డిపురం(ఇర్విన్) నవంబర్ 9న దొడ్లపహాడ్,ఇర్విన్ నవంబర్11న పకీర తాండ,ఇర్విన్ నవంబర్12న జయరామ్ తాండ, తుర్కలకుంట నవంబర్ 13న బాలు తాండ,నల్లచెరువు నవంబర్ 14న దుబ్బతాండ, మిగిలిన గ్రామాలలో గాలికుంటు నివారణ వ్యాధి టీకాలు వేణునట్లు పశువైద్య అధికారి డాక్టర్ శ్రీకర్ రెడ్డి, శంకర్ యాదవ్ తెలిపారు. షెడ్యూలు ప్రకారం ఆయా గ్రామాలలోకి వచ్చే పశువైద్య సిబ్బందికి పశువులు ఉన్న రైతులు సహకరించి గాలికుంటు నివారణ టీకాలు వేయించుకోవాలని సూచించారు.

# నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసు నమోదు

## - మాడ్గుల సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఐ జగదీష్..



మాడ్గుల అక్టోబర్ 15 (నిజం చెపుతాం): ప్రభుత్వ ఉత్తర్వులు ఉల్లంఘించి, రాచకొండ సిపి ఇచ్చిన ప్రోసిడింగ్ ధిక్కరించి మండలంలోని దుర్గామాత నిమజ్జనం సందర్భంగా డీజే లు ఏర్పాటు చేసిన దుర్గామాత నిర్వాహకులపై,డీజే యజమానులపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్టు సర్కిల్ ఇన్ స్పెక్టర్ జగదీష్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల దుర్గ మాత విగ్రహ నిర్వాహకులకు పలుమార్లు సమావేశం ఏర్పాటు చేసి డిజె నిషేధించబడినవని పలుమార్లు చెప్పిన వినిపించుకోకుండా డిజె సౌండ్స్ తో దుర్గామాత నిమర్జనం నాడు శోభాయాత్ర నిర్వహించిన మాడ్గుల,ఇర్విన్,అర్కపల్లి గ్రామాల దుర్గామాత విగ్రహ నిర్వాహకులపై, డీజే యజమాని, ఆపరేటర్ల పై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్టు ఆయన పేర్కొన్నారు.


# కలాం స్ఫూర్తితో ముందుకు సాగాలి

## - మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి.



మహేశ్వరం ,అక్టోబర్ 15 నిజం, చెబుతాం న్యూస్ ప్రతినిధి:మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు సాగాలని మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆయనకు ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.రాష్ట్ర వ్యాప్తంగా కేఎల్ఆర్ ట్రస్టు ద్వారా బీసీ, ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థులకు లీడ్ ఇండియా ప్రోగ్రాం ద్వారా కలాం స్ఫూర్తిని నింపుతున్నామని ఆయన అన్నారు.. కలలు కనండి - వాటిని సహకారం చేసుకోండి. గొప్ప వాళ్లుగా తయారై కుటుంబానికి, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని కలాం చెప్పిన మాటలను కేఎల్ఆర్ గుర్తు చేశారు.పేపర్ బాయ్ నుంచి అత్యున్నత రాష్ట్రపతి వరకు గొప్ప వ్యక్తిగా ఎదిగి ఎందరో విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారని ఆయన అన్నారు.గొప్ప ఆలోచనలను ఆచరించడానికి పేదరికం అడ్డు కాదని అబ్దుల్ కలాం నిరూపించారని ఆయన చెప్పారు. ప్రతికూల ఆలోచనలకు తావు లేకుండా మంచి ఆలోచనలతో ముందడుగు వేయాలని మహబూబ్ నగర్, మేడ్చల్ జిల్లాలో జరిగిన లీడ్ ఇండియా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం గారితో కలిసి పని చేయటం అదృష్టంగా భావిస్తున్నట్లు ఆయన తెలిపారు.. సొంత నిధులతో విద్యార్థుల ఉన్నతికి కృషి చేస్తున్నారని ఉపాధ్యాయులు కెఎల్ఆర్ ను ప్రశంసించారు.

# సేవరేజ్ మరియు వాటర్ సమస్యల గురించి తెలుసుకున్న కార్పొరేటర్ సీఎన్ రెడ్డి



అక్టోబర్ 15 (నిజం చెపుతాం) జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్ లోని పలు బస్తి కాలనీ లో సేవరేజ్ మరియు వాటర్ సమస్యలను త్వరగ పరిష్కరించాలని అధికారులకు అదేశించారు హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు డైరెక్టర్ ఆపరేషన్-%×% విజయ్ రావ్ జనరల్ మేనేజర్ హరిశంకర్ వాటర్ వర్క్స్ మేనేజర్ సూర్యప్రకాష్ గతో కలిసి కార్పొరేటర్ సీఎన్ రెడ్డి బస్తిలో పర్యటి%జూ%చరు సేవరేజ్ మరియు వాటర్ సమస్య గురించి బస్తిలో తిరిగి సమస్యలను తెలుసుకున్నారు బస్తిలో ఉన్న వాటర్ మరియు సేవరేజ్ సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని అధికారులు తెలిపరు.

# సోమవారం ప్రభుత్వ సెలవు కాదు

## - ఉదయం కొద్దిసేపు ఓ పంచాయతీ కార్మికురాలు ఉన్నారు
## - కొద్దిసేపటి తర్వాత గ్రామపంచాయతీ కార్యాలయానికి తాళం



కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం అక్టోబర్ 15 (నిజం చెపుతాం న్యూస్) రుద్రూర్ మండల కేంద్రంలో దసరా పండుగ ముగిసింది, సోమవారం ప్రభుత్వ సెలవు దినం కాదు, అయినా నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయానికి తాళం ఉంది, ఉదయం కొద్దిసేపు ఓ గ్రామ పంచాయతీ కార్మికురాలు వచ్చి తలుపులు తీసింది, ఒక్క సిబ్బంది కూడా గ్రామపంచాయతీ కార్యదర్శి కూడా హాజరు కాలేదు, ఒక కంప్యూటర్ ఆపరేటర్ తప్ప పంచాయతీ కార్మికు రాలు తప్ప ఎవరూ లేరు. కొద్దిసేపటి తర్వాత గ్రామపంచాయతీ కార్యాలయనికి తాళం వేశారు. సెలవు దినం కానప్పటికీ గ్రామపంచాయతీ కార్యాలయానికి తాళం వేయడం పట్ల పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అనేకమంది పనుల కోసం వచ్చిన వారు తాళం ఉండడంతో వెన్ను తిరిగి వెళ్ళిపోయారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శికి చరవాణి ద్వారా వివరణ కోరగా అందరూ సెలవుల ఉన్నామని, సెలవు పెట్టామని సమాధానం ఇచ్చారు.

# జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన మంత్రి పొంగులేటి



## - బూర్గంపాడు అంగన్ వాడి నూతన భవనం ప్రారంభించిన
## - మణుగూరు ఆశ్రమ పాఠశాల అదనపు గదులకు శంకుస్థాపన
## - తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 15 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం తాళ్లగుమ్మూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్ వాడి భవనాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. తదుపరి మణుగూరు పర్యటనలో భాగంగా అంబేద్కర్ సెంటర్లోని ఆశ్రమ పాఠశాల అదనపు గదులకు శంకుస్థాపన తదుపరి పివి కాలనీలోని సింగరేణి కమ్యూనిటీ హాల్ నందు జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు.తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్యేలు,ఈ యొక్క కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణా రెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,మహిళ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమానికె ఇందిరమ్మ కమిటీలు

## - మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి.



మహేశ్వరం ,అక్టోబర్ 15 నిజం, చెబుతాం న్యూస్ ప్రతినిధి:పేదల సంక్షేమానికె ఇందిరమ్మ కమిటీలను ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలుపరిచేందుకే ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఇందిరమ్మ కమిటీలను త్వరగా పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఈ కమిటీలో ముగ్గురు సభ్యులు ఎస్సీ, ఎస్టీ, బీసీ లు ఇద్దరు డ్వాక్రా సంఘాల మహిళలతో పాటు మొత్తం ఐదు మందితో ఎంపీడీవోల ఆధ్వర్యంలో కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. ఆయా గ్రామాల ఇందిరమ్మ కమిటీల పేర్లను తుక్కుగూడలోని కేఎల్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేయాలని ఆయన కార్యకర్తలకు సూచించారు.

# ప్రొఫెసర్ సాయిబాబా మరణం మానవ హక్కులకు తీరని లోటు

## - గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి జి.వి సూర్య కిరణ్

మహేశ్వరం, అక్టోబర్ 15 నిజం, న్యూస్ ప్రతినిధి: ప్రొఫెసర్ సాయిబాబా మృతి మానవ హక్కులకు తీరని లోటని గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి జి.వి సూర్యకిరణ్ అన్నారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన నిజం న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ.. పేదల హక్కుల కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పేద ప్రజల కోసం పోరాటాలు చేసిన వ్యక్తులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జైల్లో పెట్టడం ఎంతవరకు సమంజసమని ఆయన తెలిపారు. ఒక ప్రొఫెసర్ గా ఆయన ఎలాంటి తప్పులను చేయకుండా ఆయనను సంవత్సరాల పాటు అక్రమంగా నిర్బంధించి జైల్లో పెట్టారని ఆయన అన్నారు. మావోయిస్టులతో ప్రొఫెసర్ సాయిబాబా కు సంబంధాలు ఉన్నాయని అంటగట్టి జైల్లో పెట్టారని ఆయన గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆయన ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా అనేక చిత్రహింసలకు గురి చేశారని ఆయన తెలిపారు. ఆయన ఆరోగ్యం క్షీణించిన పట్టించుకోలేదని అన్నారు. సకాలంలో సరైన చికిత్స అందించి ఉంటే అతని ప్రాణాలకు ముప్పు ఏర్పడేది కాదని ఆయన పేర్కొన్నారు. ప్రొఫెసర్ సాయిబాబా ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గద్దర్ అభిమాన సంఘం అధ్యక్షుడు సీఎల్ యాదగిరి నాయకులు బేతి రంగారెడ్డి ,బంటు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగం చేసుకోవాలి



## - కౌన్సిలర్ బాదావత్ రవి నాయక్.

మహేశ్వరం, అక్టోబర్ 15 నిజం, చెబుతాం న్యూస్ ప్రతినిధి:సీఎం సహాయ నిధి చెక్కులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్ బాధావత్ రవి నాయక్ అన్నారు. తుక్కుగూడ మున్సిపాలిటీకి చెందిన సురేష్ నాయక్ అనారోగ్యానికి గురి కావడంతో కౌన్సిలర్ బాధావత్ రవి నాయక్ యొక్క సహకారంతో, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక చొరవతో సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోగా ఆయనకు 25వేల రూపాయల చెక్కును మంజూరు చేశారు. అట్టి చెక్కును మంగళవారం కౌన్సిలర్ బాదావత్ రవి నాయక్ చేతుల మీదుగా ఆయనకు అందజేశారు. పేదల ఆరోగ్యానికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో దోహదపడుతుందని ఆయన తెలిపారు.

## 9వ వార్డులోదసరా పండుగ బహుమతుల ప్రధానం



నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15 ( నిజం న్యూస్) నారాయణపేట జిల్లా కేంద్రంలో 9వ వార్డు కౌన్సిలర్ యు.మహేష్ ఆధ్వర్యంలో దసరా పండుగను పురస్కరించుకొని ఆటలు, పాటలు,డ్యాన్స్ కార్యక్రమాలను నిర్వహించారు.ఆదివారం రాత్రి పట్టణంలోని తొమ్మిదవ వార్డులోని యు.మహేష్ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ లో జూనియర్,సీనియర్ వాళ్లకు పోటీలు నిర్వహించారు. ఇట్టి క్రికెట్ పోటీలో గెలుపొందిన జట్టుకు మొదటి బహుమతి 12,222 రూపాయలు,రెండవ బహుమతి 6,666 రూపాయలు నగదును అందజేశారు.కర్రెమ్మ గుడి,మైసమ్మ గుడి దగ్గర నిర్వహించిన బతుకమ్మ ను ఆడిన బతుకమ్మను రంగురంగుల పువ్వులతో ప్రతిభ తో కనబర్చిన మహిళలకు బహుమతులు ప్రధానం చేశారు. మహిళలకు డ్యాన్స్ ప్రోగ్రామ్ నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యు.మహేష్ మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని ఆయన తెలిపారు.దసరా పండుగ సందర్భంగా అందరూ కూడా సుఖశాంతులతో ఉండాలని ఆయన తెలిపారు.యూత్ చెడుదారులకు వెళ్లకుండా సమన్వయంతో ఉండాలన్నారు.క్రీడలు ఎంతో ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని ఇస్తాయన్నారు.దసరా పండుగ సందర్భంగా అందరికి శు భాకాంక్షలు తెలిపారు.ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి,మహిళలను యువతను ఉత్తేజపరిచిన కౌన్సిలర్ యు.మహేష్ ను యూత్,పెద్దలు, మహిళలు అభినందించారు.ఈ కార్యక్రమంలో మహేష్ యూత్ సభ్యులు యువకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఎపచ్చని పైరు పై "దుమ్ము" మ్మెత్తి పోశారు

**- కె. ఎస్. ఆర్ మైనింగ్ పై రైతు ఆగ్రహం**
**- నిబంధనలను గాలికోదిలేసిన యాజమాన్యం**
**- విచారణ జరిపి నిర్ధారించిన ఆర్ఐ**

పటాన్ చెరు అక్టోబర్ 15 (నిజం చెబుతాం)ప్రభుత్వం అక్రమ మైనింగ్, నిబంధనలు పాటించని క్రషర్లపై కఠినంగా వ్యవహరిస్తూ స్పెషల్ టాస్క్ ఫోర్స్ కమిటీ ద్వారా ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ నిబంధనలు పాటించని క్రషర్లపై కొరడా రూలీపిస్తున్నా కొందరు మైనింగ్ వ్యాపారులు యధావిధిగా నిబంధనలను తుంగలో తొక్కి పబ్బం గడుపుతున్నారు. పటాన్చెరు మండలం లక్డారం గ్రామంలో ఏర్పాటు చేసిన కే. ఎస్. ఆర్ మైనింగ్ యాజమాన్యం రైతుల వద్ద భూములు లీజుకు తీసుకొని క్రషర్ ఏర్పాటు చేసుకొని నడుపుతున్నారు. అయితే వారు లీజుకు తీసుకున్న ప్రాంతానికి కంచె ఏర్పాటు చేసుకున్నారు. ఇంతవరకు బాగున్నా కంచకు ఆనుకుని ఉన్న రైతు చినంగారి మధుసూదన్ రెడ్డి కి చెందిన వ్యవసాయ భూమికి ఆనుకొని ఆయన మరో రెండున్నర ఎకరాలు కౌలుకు తీసుకొని మొత్తం ఐదు ఎకరాల్లో వరి పంట సాగు చేశారు. కాగా పంట చేతికి వచ్చే సమయంలో కే. ఎస్. ఆర్ మైనింగ్ నిబంధనలకు విరుద్ధంగా, కనీస నిబంధనలు పాటించకుండా క్రషర్ నడపడం వల్ల వచ్చే దుమ్ము, ధూళి తన పంట పై పేరుకుపోవడంతో తన భూమిలో సాగుచేసిన వరి పైరు ఎదుగుదల నిలిచిపోయి తనకు నష్టం వాటిల్లుతుందని, అక్కడ వాయు కాలుష్యం తో పంట పూర్తిగా నాశనం అయిపోయిందని ఆ రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఇకనైనా కనీస నిబంధనలు పాటిస్తూ డస్ట్ పై నీటిని చల్లుతూ దుమ్ము, దూళి లేవకుండా చూసుకోవాలని ఎంత వేడుకున్నా పెడచెవిన పెట్టి నా పంటను మొత్తం నాశనం చేశారని ఆ రైతు ఆందోళన వ్యక్తం చేశాడు. దీంతో గత నెల 29 న జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణిలో సదరు మైనింగ్ యాజమాన్యంపై ఫిర్యాదు చేసినట్లు ఆయన పేర్కొన్నాడు. ఇందులో బాగా పటాన్చెరు తాసిల్దార్ ఆదేశాల మేరకు విచారణకు వచ్చిన రెవెన్యూ అధికారి సైతం "అయ్యో పంట మొత్తం నాశనం అయ్యింది కదా" అంటూ పంట నాశనం అయినట్లు నిర్ధారించినట్లు ఆయన తెలిపాడు. దీంతోపాటు కే. ఎస్. ఆర్ మైనింగ్ క్రషర్ యాజమాన్యాన్ని నిబంధనలు పాటించాలని, పంట నష్ట పోవడానికి కారణమైతే తగు చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఆ అధికారి సూచించినా సదరు యాజమాన్యం పెడచెవిన పెట్టడం శోచనీయం. దుమ్ము నుండి నా పంటను కాపాడండి. రైతు మధుసూదన్ రెడ్డి. వ్యవసాయం ఆధారంగా జీవనం సాగిస్తున్న మా కుటుంబం పంటకు నష్టం వాటిల్లితే తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని రైతు మధుసూదన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తన పంటను కాపాడాలని మంగళవారం సంగారెడ్డి లోని కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయంలో అధికారికి కె. ఎస్. ఆర్ మైనింగ్, క్రషర్ యాజమాన్యం పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్డారం గ్రామంలో కె. ఎస్. ఆర్ మైన్స్ కనీస నిబంధనలను పాటించడం లేదని ఆయన ఆరోపించారు. మా పంట నాశనం అవుతుందని నెత్తినోరు బాదుకున్నా కనీస స్పందన లేకుండా వ్యవహరిస్తున్న ఆయన తీరు ఆశ్చర్యం కలిగిస్తుంది అన్నారు. ఈ ప్రాంతంలో రెండు గంటలు ఉంటే మైనింగ్ సంస్థ తీరు బహిర్గతమౌతుందని అన్నారు. తన పంటను కాపాడుకునే విషయంలో అధికారులు స్పందించకుంటే జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

**కాలుష్యం బారిన పంట.**



**రైతుకు నష్టం జరిగింది నిజమే.**
**పటాన్చెరు రెవిన్యూ అధికారి ఖాజా.**

ప్రజావాణిలో ఫిర్యాదు ఆధారంగా పటాన్చెరు తాసిల్దార్ ఆదేశాల మేరకు మండల పరిధి లోని లక్డారం గ్రామానికి చెందిన చిన్నంగారి మధుసూదన్ రెడ్డి వ్యవసాయ పొలాన్ని పరిశీలించి పంట నష్టం జరిగిన విషయం నిర్ధారించడమైనది. తాను సాగుచేసిన వరి పైరు దుమ్ము, ధూళి పంటపై చేరడంతో పంట నష్టం జరిగిన విషయం వాస్తవమే. ఈ విషయాన్ని తహసిల్దార్ కు నివేదిక సమర్పించడం జరిగింది. ప్రజావాణి నిబంధనలు ప్రకారం సంబంధిత అధికారులకు పంచనామా నివేదికలను అందజేస్తాం.

## 1.27 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే విజయరమణ రావు



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15 (నిజం చెపుతాం ):- పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని 26,27,28 వార్డులల్లో %ఖఖీ×ణజ% నిధుల, ప్యాకేజి నెం - 2 ద్వారా 75.00 లక్షల రూపాయలతో శ్రీనిఖ హాస్పిటల్ నుండి సాయి టిఫిన్ సెంటర్ వరకు బి.టి. రోడ్డు %ఽ% సి.సి.డ్రైనేజీ నిర్మాణం మరియు 29,31 వార్డుల్లో 52.00 లక్షల రూపాయల నిధులతో జెండా చౌరస్తా నుండి చాకలి ఐలమ్మ విగ్రహం వరకు వయా పెద్దపల్లి మున్సిపల్ ఆఫీస్ బి.టి. రోడ్డు నిర్మాణాలకు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపనలు చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావుఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ మరియు మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పలు వార్డుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ సంఘటితం తోనే దేశ రక్షణ...

**- పేట లో వైభవంగా ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తల కవాతు.**
**- హారతులు పట్టి పూలు చల్లి స్వాగతించిన మహిళలు.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15 ( నిజం న్యూస్)హిందువుల సంఘటితం తోనే భారత దేశానికి రక్షణ అని ఆర్ ఎస్ ఎస్ తెలంగాణ ప్రాంత ప్రచారక్ లింగం శ్రీధర్ జీ అన్నారు.నారాయణపేట జిల్లా కేంద్రంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శత వసంతాలు విజయదశమి సంబరాలు సోమవారం వైభవంగా జరిగాయి.సాయంత్రం పళ్ల హనుమాన్ మందిరం నుంచి వందలాది మంది ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తలు పూర్తి గణవేశ్ తో కవాతు ప్రారంభించి శివాజీ నగర్,సరాఫ్ బజార్,సెంటర్ చౌక్,మెయిన్ రోడ్,వీరసావర్కర్ చౌరస్తా సత్యనారాయణ చౌరస్తా గుండా శ్రీ ఫంక్షన్ హాల్ కు చేరుకుంది.కవాతు దారి పొడుగునా మహిళలు అడుగడుగునా హారతులు పట్టి పూల వర్షం కురిపించి అర్ ఎస్ ఎస్ కార్యకర్తలకు ఘన స్వాగతం భారత్ మాతకు,శ్రీ రామునికి జయజయ ధ్వానాలు పలికారు.అనంతరం శ్రీ ఫంక్షన్ హాల్ లో డాక్టర్ మల్లికార్జున్ అధ్యక్షతన జరిగిన సభలో ప్రాంత ప్రచారాక్ లింగం శ్రీధర్ జీ మాట్లాడుతు భారత దేశం నాటి నుంచి నేటివరకు ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటున్నదని అన్నారు. దేశ రక్షణ దేశ ప్రజల చేతిలోనే ఉందని అన్నారు.ఇరుగు పొరుగు దేశాల్లో హిందువులు రక్షణ లేక అల్లాడుతున్నారని అన్నారు.అందుకు తాజాగా బంగ్లాదేశ్ లో జరిగిన




హిందువులపై ఆలయాలపై జరిగిన దాడులే నిదర్శనం అన్నారు.కానీ భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న తరుణంలో కొన్ని దేశాలకు ముఖ్యంగా దేశంలోని కొన్ని శక్తులకు కంటగింపుగా ఉందన్నారు.దాంతో అంతర్గత శత్రువులు బాహ్య శత్రువులకన్నా అపాయకారులని అన్నారు. ఆశక్తులు నాటి నుంచి నేటి వరకు అదే పోకడ పోతున్నాయని అన్నారు.ఆనాడే గురూజీ,డాక్టర్ బాలసాహెబ్ దేవరస్ హెగ్డేకర్ గుర్తించి హిందువుల్లో సంఘటితం తీసుకు రావడానికి,దేశభక్తి పెంపొందించడానికి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ను స్థాపించారని తెలిపారు.ఆశాఖలు నేడు గ్రామగ్రామాన దేశ



విదేశాలకు వ్యాప్తి చెందాయని అన్నారు.అయినప్పటికీ భారతదేశ వినాశనానికి అంతర్గత,బాహ్య శక్తులు కుట్రలు చేస్తూనే ఉన్నాయని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ కూడా స్వయం సేవక్ సంఘ్ కు చెందిన వ్యక్తి అని అన్నారు. దేశ రక్షణ కోసం ఆకుట్రలను పటాపంచలు చేసేందుకు హిందువులు ఐక్యం సంఘటితం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘ్ పెద్దలు,వివిధ పార్టీల నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## జిల్లాలో డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలామ్ జయంతి



నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15 ( నిజం న్యూస్) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో 15 -10 -2024 రోజు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలవేసి జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి భారతి మరియు జిల్లా సైన్స్ అధికారి హెచ్ భాను ప్రకాష్ మాట్లాడుతూ భారత రాష్ట్రపతి పదవికి ముందు, రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ, భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రోలో ఏరోస్పేస్ ఇంజనీర్ గా పనిచేశాడు. భారతదేశపు మిస్సైల్ మ్యాన్ గా పేరుగాంచాడు. కలామ్ ముఖ్యంగా బాలిస్టిక్ క్షిపణి, ప్రయోగ వాహన సాంకేతికత అభివృద్ధికి కృషిచేశాడు. 1998లో భారతదేశ పోఖ్రాన్-%××% అణు పరీక్షలలో కీలకమైన, సంస్థాగత, సాంకేతిక, రాజకీయ పాత్ర పోషించాడు. 2002 రాష్ట్రపతి ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అతన్ని అభ్యర్థిగా ప్రతిపాదించగా, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ మద్ధతు తెలిపింది. ఆ ఎన్నికలలో వామపక్షాలు బలపరిచిన లక్ష్మీ సెహగల్ పై గెలిచాడు. కలామ్ తన పుస్తకం ఇండియా 2020 లో 2020 నాటికి భారతదేశాన్ని ఒక అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి అభివృద్ధి ప్రణాళికలు సూచించాడు. భారతదేశపు అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్నతో సహా అనేక ప్రతిష్ఠాత్మక అవార్డులను అందుకున్నాడు.ఈ కార్యక్రమంలో విజయ మధుసూదన్ రావు హెచ్ భాను ప్రకాష్ మంగళ లక్ష్మణ్ ప్రతాప్ నరసింహ నిర్మల శశికళ శిరీష శ్రీదేవి వెంకటేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేప పిల్లల పంపిణీ

**- చెరువులు కుంటలు అన్యాకాంతం కాకుండా ప్రత్యేక చర్యలు...**
**- చెరువులు కుంటలు ఆక్రమణకు పాల్పడితే వదిలేది లేదు..**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15 (నిజం చెపు తాం):- మత్స్యకారుల అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారాధ్యంలో 100% సబ్సిడీపై చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న చేప పిల్లలను సుల్తానాబాద్ లోని పెద్ద చెరువులో మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో వదిలారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..కుల వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకారులు అభివృద్ధి చెందాలని గొప్ప సంకల్పంతో 100 % సబ్సిడీపై రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని చెరువులలో చేప పిల్లల పెంపకాన్ని చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. చెరువులు కుంటలు అన్యాక్రాంతం కాకుండా కాపాడేందుకే దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రాను తీసుకువచ్చి ఆక్రమణకు గురైన చెరువులు కుంటలను పరిరక్షిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు కావాలని రాద్ధాంతం చేస్తున్నారని గతంలో ఉన్న ఆ ప్రభుత్వమే అన్యాక్రాంతం చెరువు కుంటలను కాపాడాలని జీవో జారీ చేశారని ప్రస్తుతం మొసలి కన్నీరు కారుస్తున్నారని ప్రజలు అన్నీ గమనిస్తున్నారని పేర్కొన్నారు. చెరువులు కుంటల ద్వారా గొలుసు కట్టుతో పంటలు సమృద్ధిగా పండే విధంగా చెరువు కుంటల నీరు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. మూసి నది ప్రక్షాళన చేపడుతుంటే రాజకీయం చేస్తున్నారని మూసి ప్రక్కన నివసిస్తున్న ప్రజలకు అంటూ వ్యాధులు ప్రబలకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డబుల్ బెడ్ రూమ్ లను అందించి అధికారులచే వారిని సురక్షితంగా డబుల్ బెడ్ రూమ్ కు 25వేల రూపాయలు ఇచ్చి మరి తరలిస్తున్నారని పేర్కొన్నారు. కొందరు గొలుసు కట్టు కాలువలను ఆక్రమించుకున్నారని వారిని ఎట్టి పరిస్థితిలో వదిలేది లేదని ఎంతటి వారైనా ఉపేక్షించబోమన్నారు. హైదరాబాద్ లో 25 వందల ఇండ్లకు ఒకటో రెండో ఇండ్లు కోల్పోయిన వారు ఉన్నారని వారిని సైతం త్వరలోనే ఆదుకుంటామని అన్నారు. 10 సంవత్సరాల కాలంలో ఏ ఒక్క రైతుకు రైతుబంధు ఇచ్చిన దాఖలాలు లేవని ముఖ్యమంత్రి అధికారం చేపట్టిన సంవత్సరంలోపే రెండు లక్షల రుణమాఫీ చేసి తిరిగి రుణం అందించారని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఐదున్నర లక్షల మంది రైతులకు రుణమాఫీ వివిధ కారణాల చేత కాలేదని అధికారులు సమగ్ర విచారణ చేపడుతున్నారని ఇప్పటికే నాలుగు లక్షల మంది రైతులను గుర్తించారని త్వరలోనే వారికి రుణమాఫీ చేసి ఆదుకుంటామని అన్నారు.. ఈ సందర్భంగా మచ్చ పారిశ్రామిక సహకార సంఘ భవనానికి స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే తహసిల్దార్ కు 5 గుంటల స్థలం కేటాయించాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఎమ్మెల్యేను



మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, మత్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షులు కొలిపాక నరసయ్య, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సుల్తానాబాద్ అధ్యక్షులు కల్వల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మినుపల ప్రకాష్ రావు,అంతటి అన్నయ్య గౌడ్, సాయిరి మహేందర్,అబ్బాయి గౌడ్,చిలుక సతీష్, కిషోర్ మరియు మున్సిపల్ కౌన్సిలర్లు, మచ్చ సహకార సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు



కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం అక్టోబర్ 15 (నిజం చెపుతాం న్యూస్) రహదారుల మరమ్మత్తుల కొరకు 498 కోట్లు రూపాయల నిధులు కేటాయించినందుకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి ధన్యవాదములు - బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి చందూరి హన్మాండ్లు కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి శుభవార్త చెప్పింది 498 కోట్ల రూపాయల నిధులను విడుదల చేసింది రహదారుల అభివృద్ధికి నిధులు కేటాయిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రహదారులు దెబ్బ తినడంతో వాటిని నిర్మించడానికి ఉపయోగించే అవకాశం ఉంది కేంద్ర ప్రభుత్వం రహదారులు అభివృద్ధికి మరియు నిర్మాణానికి విధులు కేటాయించి నందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నాము తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉందని విషయం స్పష్టమవుతుంది భారత ప్రధానమంత్రి కి నరేంద్ర మోడీ గారికి ధన్యవాదములు

# ఎంబీబీఎస్ విద్యార్థిని చదువుకి బాసటగా ఉప్పల్ ఎమ్మెల్యే




**- స్వయంగా ఎంబీబీఎస్ విద్యార్థి ఇంటికి వెళ్లి చెక్కును అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 15( నిజం న్యూస్ )మల్లాపూర్ డివిజన్ సూర్య నగర్ కాలనీకి చెందిన బొజ్జ సురేష్ కూతురు బొజ్జ తులసి భవాని ఉస్మానియా ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించింది.ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఉప్పల్ శాసనసభ్యుడు బండారు లక్ష్మారెడ్డి తన స్వంత నిధులతో బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంబీబీఎస్ కి అయ్యే ఫీజు 29,000/- రూపాయల చెక్కు వారి ఇంటికి వెళ్లి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఎవరైనా ఎంబీబీఎస్ సీటు సాధిస్తే ఫీజు మొత్తం తానే చెల్లిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు వాసు , కుంటి కృష్ణ , అల్లాడి కృష్ణ యాదవ్ ,వీర స్వామి ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 15( నిజం చెబుదాం )**

రామంతపూర్ డివిజన్ ఎండోమెంట్ కాలనీకి చెందిన ప్రసన్న కుమార్- రేఖ శ్రీ కుమార్తె యోగిత ఆర్ వి ఎం ములుగు ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించింది.ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఉప్పల్ శాసనసభ్యుడు బండారు లక్ష్మారెడ్డి తన స్వంత నిధులతో బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంబీబీఎస్ కి అయ్యే ఫీజు 60,000/-రూపాయల చెక్కు వారి ఇంటికి వెళ్లి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఎవరైనా ఎంబీబీఎస్ సీటు సాధిస్తే ఫీజు మొత్తం తానే చెల్లిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో రామంత పూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ గంధం జోష్ణ నాగేశ్వర్ రావు , పసుల ప్రభాకర్ రెడ్డి , సర్వ బాబు యాదవ్ ,పవన్ శంకర్ , చాంద్ పాషా, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా టిఆర్ఎస్ నాయకులు సత్యరాజ్ గౌడ్ జన్మదిన వేడుకలు

### - శాలువాతో సంబంధించిన ఓబుల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 15( నిజం చెబుదాం)చిలకనగర్ డివిజన్ మాజీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మలిదశ తెలంగాణ ఉద్యమకారులు గజ్జెల సత్యరాజ్ గౌడ్ జన్మదిన సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యరాజ్ గౌడ్ కి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి , సాయి జన్ శేఖర్ , గంధం నాగేశ్వరరావు , అశు , మల్లం నరేష్ గౌడ్, నాగు సత్యనారాయణ, బాలు ,రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుంట్ల తారక రామారావు ( కేటీఆర్) కు దసరా శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ బన్నాల



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 15,( నిజం చెబుతాం ) దసరా పండుగను పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు( కేటీఆర్ )ను మర్యాదపూర్వకంగా నంది నగర్ వారి నివాసంలో కలిసి వారికి శాలువాతో సత్కరించి దసరా శుభాకాంక్షలు తెలిపిన చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ వారితో పాటు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి ,కోకుండా జగన్, బంటి మొదలగువారు కేటీఆర్ కి దసరా శుభాకాంక్షలు తెలిపారు

## ఘట్కేసర్ మండల ప్రజా పరిషత్ మాజీ అటెండర్ షరీఫ్ తో ప్రత్యేక అనుబంధం, మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 15( నిజం చెబుతాం ) ఘట్కేసర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 44 సంవత్సరాలకు పైగా అటెండర్ గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి పదవీ విరమణ చేసిన ఎండీ షరీఫ్ ను సన్మాణించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఘట్కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి,తాను ఘట్కేసర్ ఎంపీపీగా పదవీ బాధ్యతలు నిర్వహించిన ఐదేళ్ల కాలంలో నిత్యం తరగని ఉత్సాహంతో పనిచేస్తూ కార్యాలయానికి సమస్యలతో వచ్చే ప్రజానీకానికి తనకు అధికారులకు మధ్యన వారధిగా ఉండి ఆయన బాధ్యతలు నిర్వహించే వారు అని,తన పట్ల కూడా ప్రత్యేక ఆదరాభిమానాలు చూపించిన షరీఫ్ లాంటి వ్యక్తుల వల్ల ఆయా కార్యాలయాలను వన్నె వస్తాయి అని,ఉద్యోగ విరమణ అనేది వయసుకు తప్పించి పనికి కాదు అని ఆయన తన శేష జీవితాన్ని పూర్తి ఆరోగ్యాలతో గడిపేలా దేవుడు దీవించాలని కోరుకుంటున్నట్టు చెప్పారు.

## భారత క్షిపణి విపణిని ప్రపంచానికి చాటిన మిస్సైల్ మాన్ ఆఫ్ ఇండియా ఎపిజె అబ్దుల్ కలాం



### - ఘట్కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,అక్టోబర్15( నిజం చెబుతాం )ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో గగనతలంలో పరిశుధనల ద్వారా ముందుకు దూసుకెళ్తున్న తరుణంలో భారత వైజ్ఞానిక సంస్థ ఇస్రో లో అనేక క్షిపణుల రూపకల్పన వాటి విజయవంతమైన ప్రయోగల ద్వారా దేశాన్ని సమున్నతంగా నిలిపిన గొప్ప మేధావి అబ్దుల్ కలాం అని కోనియాడిన ఏనుగు సుదర్శన్ రెడ్డి, అవుషాపూర్ గ్రామం లో మంగళవారం భారత 11వ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు తమిళనాడులోని రామేశ్వరం వంటి మారుమూల ప్రాంతంలో అతి పేద కుటుంబంలో జన్మించిన వ్యక్తి తన అసమాన ప్రతిభ ద్వారా అటు విజ్ఞానిక రంగంలో దేశ ప్రథమ పౌరుడుగా అత్యున్నత స్థానాలకు చేరుకున్న ఆయన ప్రస్థానం నేటి యువతకు ఆదర్శం అని అన్నారు,

## దుర్గమ్మ అమ్మమాత ఉత్సవాల సందర్భంగా ఏర్పాటులను పరిశీలించిన జనగామ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి



జనగామ జిల్లా అక్టోబర్ 15 (నిజం చెప్తాం): దుర్గమ్మ అమ్మ మాత ఉత్సవాల సందర్భంగా జనగామ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు,జనగామ నియోజక వర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అక్టోబరు 16,17 న జరిగే దుర్గమ్మ పండుగ సందర్భంగా ఉదయం 9 గంటలకు బతుకమ్మ కుంటలోని దుర్గామాత దేవాలయాన్ని సందర్శించి, పండగ ఏర్పాట్లను పరిశీలించనరు. ఈ సందర్భంగా దుర్గా మాత ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మేడ శ్రీనివాస్, పీసీసీ సభ్యులు చెంచరపు శ్రీనివాస్ రెడ్డి,జనగామ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ బనుక శివరాజ్ యాదవ్, పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, డాక్టర్ రాజమౌళి, మున్సిపల్ ఫ్లోర్ వంగాళా కళ్యాణి, పాక్స్ డైరెక్టర్ వంగల మల్లారెడ్డి, కౌన్సిలర్ లు గాదెపాక రామచంద్రం, జక్కుల అనిత వేణుమాధవ్, బోట్ల శ్రీను, జనగామ మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు గంగ%శీ% నర్సింహ రెడ్డి,నర్మెట మండల అధ్యక్షులు రాజబోయిన లక్ష్మీనారాయణ,బోట్ల నర్సింగరావు, శివరాత్రి కుమార స్వామి, గొలుసుల దుర్గేష్,మచ్చ ప్రవీణ్, జనార్ధన్ , సంజీవ రెడ్డి ,మల్లేష్ బ్రంగి భాస్కర్, కడారు ప్రవీణ్, మిద్దపాక స్టాలిన్, ఆజాం, దోర్నాల వెంకటేశ్వర్లు, శ్రీశైలం, బోరెల్లి సిద్దులు, ప్రసాద్, పర్వతాలు , ఉల్లెంగుల మధు,సతీష్, నోముల సోమయ్య, పాముకుంట్ల మధు, ఉల్లెంగుల శ్రీను, మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది.

## ఈ నెల 19న అల్లాదుర్గం జూనియర్ సివిల్ కోర్ట్ ప్రారంభం




అల్లాదుర్గం అక్టోబర్ 15 (నిజం చెపుతాం ) అల్లాదుర్గం. ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న అల్లాదుర్గం జూనియర్ సివిల్ కోర్టు ఈనెల 19 ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా జిల్లా సబ్ జడ్జి జితేందర్, మెదక్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుభాష్ చంద్ర గౌడ్ లు మంగళవారం వారు అల్లాదుర్గం కోర్టును పరిశీలించారు. అల్లాదుర్గం మండలానికి మంజూరైన సివిల్ కోర్ట్ ముస్తాబై నెలలు గడుస్తున్న ప్రారంభం కాకపోవడంతో సుదూర ప్రాంతాలకు వెళ్లాలంటే ఈ ప్రాంత ప్రజలు వ్యయ ప్రయాసలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కోర్టు ప్రారంభం కావడం వల్ల అల్లాదుర్గంతో పాటు రేగోడు, పెద్ద శంకరంపేట్, టేక్మాల్, ప్రాంత ప్రజలకు ఎంతో మేలు చేకూరింది. ఈ కార్యక్రమంలో అల్లాదుర్గం నియోజకవర్గ సాధన సమితి అధ్యక్షులు బ్రహ్మం, ఎస్సై ప్రవీణ్ రెడ్డి, ప్రజా

సంఘాల నాయకులు సూర్యకుమార్, అమృత్ కుమార్, హన్ననాయక్ తదితరులు పాల్గొన్నారు

## అల్ ఇండియా పబ్లిక్ సెక్టర్ కి సెలక్ట్ అయినా శ్రీరాంపూర్ క్రీడాకారుడు





మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ అక్టోబర్ 15 (నిజం చెబుతాం) శ్రీరాంపూర్ ఆర్కే సెవెన్ మైన్ నందు ఓవర్ మెన్ గా పనిచేస్తున్న కొమ్మిరి రమేష్ జావలిన్ త్రోలో అల్ ఇండియా పబ్లిక్ సెక్టార్ కి సెలెక్ట్ కావడం జరిగింది లాస్ట్ ఇయర్ జరిగిన కోల్ ఇండియా అథ్లెటిక్స్ క్రీడలలో జావలిన్ త్రో లో సింగరేణి తరఫున గోల్డ్ మెడల్ సాధించటం జరిగింది గోల్డ్ మెడల్ సాధించినందుకుగాను డెహ్రాడూన్ 16, 17,18 న జరిగే పబ్లిక్ సెక్టార్ కి సింగరేణి తరఫున శ్రీరాంపూర్ క్రీడాకారుడు సెలెక్ట్ అవ్వడం జరిగింది చిన్నప్పటి నుంచే క్రీడలపట్ల ఎంతో ఇష్టంతో క్రీడలలో పాల్గొనడం జరుగుతుంది అథ్లెటిక్స్ షార్ట్ ఫుట్ వాలీబాల్ హాకీ ఫుట్బాల్ లాంగ్ టెన్నిష్ గేమ్స్ లో కంపెనీ తరఫున పాల్గొనడం జరుగుతుంది వాలీబాల్ లొ ఇప్పటికీ పది సార్లు కోల్ ఇండియా స్థాయిలో పాల్గొనడం జరిగింది నాలుగు సార్లు అథ్లెటిక్స్ కోల్ ఇండియా స్థాయిలో పాల్గొని సింగరేణికి గోల్డ్ మెడల్ తీసుకురావడం జరిగింది పబ్లిక్ సెక్టార్ కి సెలెక్ట్ అయినందుకు గాను శ్రీరాంపూర్ ఏరియా జిఎం సంజీవరెడ్డి డీజీమ్ అరవిందరావు మరియు ఇతర అధికారులు వారితోపాటు స్పోర్ట్స్ సూపర్వైజర్ చాట్ల అశోక్ కోఆర్డినేటర్ నరసయ్య ప్రత్యేక శుభాకాంక్షలు తెలపడం జరిగింది

## ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయరమణ రావు



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15 (నిజం చెపుతాం): పెద్దపల్లి పట్టణంలోని ఎం.పి.డి.వో కార్యాలయ ఆవరణలోని నూతనంగా ప్రారంభించిన దూకణ సముదాయాలలో పెద్దపల్లి జిల్లా గ్రామీణ అభివృద్ధి గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ వారి సౌజన్యంతో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.వో అధికారులు, మహిళా స్వశక్తి సంఘాల వారు, మహిళలు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పశువుల్లో గాలికుంటు వ్యాధి నివారణ చర్యలు



పెన్ పహాడ్ అక్టోబర్ 15 నిజం చెపుతాం: పశువుల్లో గాలికుంటు వ్యాధి చాలా ప్రమాదకరం ఇది సూక్ష్మ క్రిములతో పాటు కలుషిత నీరు ఆహారం వాయు కాలుష్యం ద్వారా వ్యాపిస్తుందని పెనపహాడ్ మండల పశు వైద్యాధికారులు ఏ వెంకన్న, వై కిరణ్ కుమార్ అన్నారు వారు ఈ సందర్భంగా పాడి రైతులకు పలు సూచనలు చేసినారు పాడి రైతులకు చూడి, పాడి గేదలకు, 3 నెలల పై బడిన దూడలకు, ఎద్దులకు, ఆవులకు ఉచితంగా గాలి కుంటూ నివారణ టీకాలు మంగళవారం నుండి 15-10-2024 నుండి 15-11-2024 వరకు నెల రోజులు 3బృందాలు మండలం లొ అన్ని గ్రామాలలో ఈ టీకా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది కావున రైతులందరూ ఇట్టి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు తెలిపినారు. కార్యక్రమంలో భాగంగా పశు సంవర్ధక శాఖ పెనపహాడ్ డా. %ూ%. వెంకన్న ,. డా. వై. కిరణ్ కుమార్, దుబ్బ తండాలో పశు వులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినారు కార్యక్రమంలో గోపాలమిత్ర మాతంగి సైదులు సిబ్బంది పాల్గొన్నారు..

## బొప్పన చెరువు కట్ట మైసమ్మ ఆలయంలో మంగళవారం అమ్మవారి పండుగ చేసిన ఆలయ కమిటీ





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 15 ( నిజం చెబుతాం ) ఉప్పల్ భగయత్ హెచ్ఎఫ్ డీఏ లేఔట్ నందు స్వయంగా వెలసిన అతి పురాతనమైన బొప్పన చెరువు కట్ట మైసమ్మ ఆలయంలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల అనంతరం మంగళవారం ఆలయ కమిటీ ఉప్పల్ గ్రామ పుర ప్రముఖులతో ఆలయంలో ఆలయ అర్చకులు సుమన్ శర్మ ఉదయం అభిషేకం చేసిన , అనంతరము గ్రామ పుర ప్రముఖులకు అమ్మవారి భక్తులకు భోజనాలు ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో గ్రామ పుర ప్రముఖులు భక్తులతో పాటు ఆలయ కమిటీ కంచ మీద శివయ్య, కాంచమీది రవీందర్, కమ్మ లక్ష్మణ్, శామీర్పేట వినోద్ రెడ్డి, పొట్లూరి ఉపేందర్, రమాకాంత్ రెడ్డి,బొమ్మల సుధాకర్, శామీర్పేట రాకేష్ రెడ్డి, పూజల ప్రభాకర్ చింతల నరసింహారెడ్డి, రెడ్డి గారి సంజీవరెడ్డి బెల్లంకొండ మల్లేష్ , ఏలూరు నరసింహారెడ్డి తో పాటు అమ్మవారి భక్తులు పాల్గొన్నారు,

## రామంతపూర్ టిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఏర్పాటుచేసిన రాయల్ డ్రైవ్ ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 15 ( నిజం చెబుతాం )రామంతాపూర్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు, సీనియర్ నాయకులు ముస్తక్ రామాంతపూర్ రామ శంకర్ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన రాయల్ డ్రైవ్ నీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పెద్దపల్లి జిల్లాలో కొనసాగుతున్న ప్రైవేటు డిగ్రీ కళాశాలల నిరవధిక బంద్



### - రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు జిల్లా కో ఆర్డినేటర్ అల్లెంకి శ్రీనివాస్‌లి

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15 (నిజం చెపుతాం):- తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ %డ% పి జి కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ (%ూణూహీూ%)పిలుపు మేరకు సోమవారం నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ మరియు పి జి కళాశాలలను నిరవధిక బంద్ లో భాగంగా పెద్దపల్లి జిల్లాలో అన్ని డిగ్రీ కళాశాలలు బంద్ పటిస్తున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు జిల్లా కో ఆర్డినేటర్ అల్లెంకి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గత 3 సంవత్సరాలుగా కళాశాలల ఫీజు బకాయిలు (%=ఖీ%) లు చెల్లించకపోవడం వల్ల కళాశాల నిర్వహణ భారంగా మారిందనీ, కళాశాల కిరాయిలు,కరెంట్ బిల్లులు,ఇతర పన్నులు,మరియు సిబ్బందికి సకాలంలో వేతనాలు చెల్లించక పోవడం వలన వారి కుటుంబాలు కూడా తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఈ విధంగా రాష్ట్రం మొత్తంలో కొన్ని వేల కోట్ల రూపాయల రీ ఇంబర్స్మెంట్ బకాయిలు మంజూరు చేయని మూలంగా ఈ రోజు తెలంగాణ వ్యాప్తంగా కళాశాలలన్నీ ఆర్థిక సమస్యల కారణంగా మూసివేసుకునే పరిస్థితి వచ్చిందనీ, తద్వారా కొన్ని లక్షల మంది విద్యార్థుల జీవితాలు అగమ్యగోచరంగా మారే అవకాశం ఉందన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆయా కళాశాలల గత 3 సంవత్సరాల ఫీజు బకాయిలను తక్షణమే విడుదల చేసి కళాశాలల యాజమాన్యాలకు, సిబ్బంది జీవితాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.